

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 162 పేజీలు: 10+4 వెల: 6.50


ఎన్ఐటిలో సీటు సాధించిన దినసరి కూలీ 5లో

కళ్లు చెదిరే జగన్నాథుడి ఖజానా 14న లెక్కింపు

# పారిశ్రామికంగా ముందడుగు



బుధవారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన బిపిసిఎల్ బృందం

## రూ. 70వేల కోట్లతో పెట్రోలియం కారిడార్ ఏర్పాటు

## రూ. 60వేల కోట్లతో రిఫైనరీ కూడా..

## బిపిసిఎల్ చైర్మన్ కృష్ణకుమార్‌తో సిఎం చర్చలు

## ఇవి, బ్యాటరీ తయారీ ప్లాంట్ కూడా నెలకొల్పాలన్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ సురక్షిత మైన ,అత్యుత్తమ గమ్యస్థానమని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.రాష్ట్రంలో రూ.70వేల కోట్లుతో పెట్రోలియం కారిడార్ ఏర్పాటు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధులు భేటీ అయ్యారు. బిసిసిఎల్ ఛైర్మన్, ఎండీ కృష్ణకుమార్, సంస్థ ప్రతినిధులు ఆయన్ను కలిశారు. రాష్ట్రంలో పెట్రోల్ రిఫైనరీ పరిశ్రమ ఏర్పాటుపై సిఎంతో చర్చించారు. సుమారు రూ.60 వేల కోట్లతో రిఫైనరీ ఏర్పాటు అంశంపై ప్రభుత్వం బిపిసిఎల్ మధ్య సంప్రదింపులు జరిగినట్లు సమాచారం.ఇటీవల ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురితో సిఎం చంద్రబాబు భేటీ అయ్యారు. మచిలీపట్నంలో బిపిసిఎల్ రిఫైనరీ ఏర్పాటుచేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు.

ఈ నేపథ్యంలో బిపిసిఎల్ ప్రతినిధులు సిఎంను కలిశారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ విస్తారమైన కోస్టల్ తీరం తమ రాష్ట్రంలో ఉందన్నారు.రసాయనిక ఉత్పత్తులు,పెట్రోలియం ఉత్పత్తులకు అనుకూలత ఉందన్నారు.ఆయిల్ రిఫైనరీ, పెట్రోకెమికల్స్ ఏర్పాటుకు 4 నుంచి 5వేల ఎకరాల స్థలం అవసరం ఉంటుందని పిసిఎల్ ఛైర్మన్, ఎండీ కృష్ణకుమార్ సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వచ్చారు.90 రోజుల్లో ఇందుకు సంబంధించిన పూర్తి ప్రణాళికతో రావాలని సీఎం చంద్రబాబు వారికి సూచించారు.అక్టోబరు నాటికి ఫీజిబిలిటీ రిపోర్టుతో వస్తామని బిపిసిఎల్ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపారు.ఇవి,బ్యాటరీ తయారీ ప్లాంట్‌ను ఏపిలో నెలకొల్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని కోరారు.అందుకు అవసరమై మౌలిక వసతులు భూమి ఇతరంశాల విషయంలో ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు.పెట్టుబడులు పెట్టాలని,మీకు పారిశ్రామిక విస్తరణకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధులు సీఎం చంద్రబాబును ఈసమావేశంలో ఘనంగా సత్కరించారు.వారిని సీఎం చంద్రబాబు సముచిత రీతిన సత్కరించారు.

**ఆర్థికశాఖ శ్వేతపత్రం విడుదలపై సిఎం చంద్రబాబు సమీక్ష**

ఆర్థిక శాఖపై సిఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. త్వరలో శ్వేతపత్రం విడుదల చేయనున్న నేపథ్యంలో రాష్ట్రానికి ఉన్న అప్పులు, ఆదాయలపై అధికారులను ఆరాతీశారు. ఇప్పటికే అన్ని రకాల అప్పులు >>2



ఆస్ట్రియా ఛాన్సలర్ కార్ల్ నేహామ్మర్‌తో ప్రధాని మోడీ

## ఇది యుద్ధాల శకం కాదు..

### ఉక్రెయిన్‌కు పూర్తి సాయం అందిస్తాం:

### మీడియా మీట్‌లో ప్రధానిమోడీ, కార్ల్ నేహామ్మర్

**వియన్నా, జులై 10:** యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌కు సాధ్యమైనంతగా పూర్తి సాయం చేసేందుకు భారత్,ఆస్ట్రియాలు సిద్ధంగా ఉన్నాయని ప్రధాని నరేంద్రమోడీపేర్కొన్నారు. 41ఏళ్ల తర్వాత మొదటిసారిగా ఆదేశంలో పర్యటించిన మోడీ ఆస్ట్రియా ఛాన్సలర్ కార్ల్ నేహామ్మర్‌తో చర్చల >>2



బుధవారం పులివెందులలో సౌత్‌జోన్ హాకీ క్రీడాకారులతో మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి

## గ్రామీణస్థాయి నుండి క్రీడాకారులను వెలికితీస్తాం

- ప్రతి రూపాయికి జవాబుదారీతనం టిడిపి విధానం
- నకిలీ సర్టిఫికెట్ల విధానాన్ని అరికడతాం
- ఆడుదాం ఆంధ్రతో రూ.130కోట్లు నీళ్లపాలు
- సౌత్‌జోన్ హాకీ క్రీడాపోటీల ప్రారంభోత్సవంలో మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి

**పులివెందుల, జులై 10, ప్రభాతవార్త :** గ్రామీణ స్థాయి నుండి ప్రతిభ గల క్రీడాకారులను వెలికితీసి జాతీయస్థాయిలో రాష్ట్రానికి పేరు, ప్రఖ్యాతలు తెచ్చేలా క్రీడాకారులను తీర్చిదిద్దుతా మని రాష్ట్ర రవాణాశాఖ, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలోని ధ్యాన్‌చంద్ క్రీడా మైదానంలో రెండవ సౌత్‌జోన్ హాకీ క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి తయారు చేస్తామని తెలిపారు. పిల్లలకు చదువు మాత్రమే కాకుండా క్రీడలు ఆడించడం పట్ల కూడా తల్లిదండ్రులు ఆసక్తి చూపించాలని కోరారు. రాష్ట్రంలోని అన్నిశాఖల్లోను ఖర్చు పెట్టే ప్రతి రూపాయికి జవాబుదారితనం ఉంటుందని, ఇది టిడిపి ప్రభుత్వ లక్ష్యం, విధానమన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల క్రీడలపై చిన్న >>2

## టిటిడి మాజీ ఇఒ ధర్మారెడ్డి, విజయకుమార్ రెడ్డిపై విజిలెన్స్ విచారణ

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి మాజీ ఇఒ ధర్మారెడ్డి,సమాచార పౌరసంబంధాల శాఖ మాజీ కమీషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డిపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది.ఈ ఇరువురు అధికారులు తమ పదవీ కాలంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారనే ఫిర్యాదులు భారీగా అందడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ధర్మారెడ్డిపై తెలుగుదేశం నేతలు, విజయకుమార్‌రెడ్డిపైజర్నలిస్టు సంఘాలు ఫిర్యాదులు ఇచ్చాయి. ధర్మారెడ్డి ఇటీవల ఉద్యోగ విరమణ చేసారు.కేంద్ర సర్వీసుల్లో చేరేందుకు తుమ్మా విజయకుమార్‌రెడ్డి ఢిల్లీ వెళ్లారు.అయితే వెనక్కు వచ్చారు.దర్యాప్తులో భాగంగా వారి అవినీతికి సహకరించిన ఇతర ఉద్యోగులను విచారణ పరిధిలోకి తీసుకుని రావాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ధర్మారెడ్డి శ్రీవాణి టిక్కెట్లులో అక్రమాలకు పాల్పడ్డారని, అధికారపార్టీకి కొమ్ము కాసారనే అభియోగాలున్నాయి.సమాచార శాఖలో పలు రీతుల్లో అవినీతికి పాల్పడ్డారని తుమ్మాపై అభియోగం.వీరిపై అన్ని కోణాల్లో విజిలెన్స్ విచారణ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.

విజయవాడలో భారీ అగ్ని ప్రమాదం 2లో

## సీనియర్ ఐఎఎస్ ప్రవీణ్ ప్రకాశ్ స్వచ్ఛంద పదవీ విరమణకు ప్రభుత్వం ఆమోదం

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:**వివాదాస్పద సీనియర్ ఐఎఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ స్వచ్ఛంద పదవీ విరమణ కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ నోటిఫికేషన్ జారీ చేశారు. వీఆర్ఎస్ సెప్టెంబరు 30 నుంచి అమల్లోకి వస్తుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఇంకా ఏడేళ్ల సర్వీసు ఉన్న ప్రవీణ్ ప్రకాష్ గత నెల 25న వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వైఎస్సార్సీతో అంటకాగిన ఆయన్ను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాలని సూచించింది. వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేయడంలోనూ ప్రవీణ్ ప్రకాష్ వివాదం సృష్టించారు. వీఆర్ఎస్ దరఖాస్తులో సంతకం చేయకుండా డిజిటల్ సంతకం చేశారు. అది చెల్లదని ప్రభుత్వం చెప్పడంతో మరోసారి దరఖాస్తు సమర్పించారు. ఒక సభలో బహిరంగంగా మాజీ సీఎం జగన్ కాళ్ల వద్ద కూర్చొని మాట్లాడటంపై అప్పట్లో విమర్శలు వ్యక్తమయ్యాయి గత ప్రభుత్వంలో కీలకాధికారిగా వ్యవహరించిన ప్రవీణ్ ప్రకాశ్ రాష్ట్రంలో మరో ప్రభుత్వం అధికారంలోకి వస్తే పని చేయలేనంటూ ఎన్నికల ముందు నుంచి సహచరులతో వ్యాఖ్యానిస్తూ వచినట్లు కథనాలున్నాయి. >>2

## ఎత్తిపోతల పథకాలతో 13 లక్షల ఎకరాలకు సాగునీరు

### 40 లక్షల మందికి మంచినీరు

### జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

### మంత్రులు పార్థసారధి, కొల్లు రవీంద్రతో కలిసి డెల్టాకు సాగునీరు విడుదల చేసిన మంత్రి నిమ్మల



బుధవారం డెల్టాకు మంచి,సాగునీరు విడుదల చేస్తున్న మంత్రులు నిమ్మల,కొలుసు,కొల్లి

**విజయవాడ, జులై10.ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయం, రైతులను కాపాడుకోవడం తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. బుధవారం ఆయన ప్రకాశం బ్యారేజ్ నుంచి కృష్ణా పశ్చిమ డెల్టాకు సాగు, మంచినీటిని విడుదల చేశారు. గుంటూరు జిల్లా ఉండవల్లి వద్ద డెల్టా ప్రధాన రెగ్యులేటర్ వద్ద కృష్ణమ్మకు పూజలు చేశారు. అనంతరం రెగ్యులేటర్ గేట్లు తెరచి 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వహయాంలో ఇరిగేషన్ శాఖ 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. నిర్లక్ష్యానికి గురైన మంచినీరు,సాగునీటి రంగాలకు జీవం పోసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సమర్ధవంతమైన సాగునీటి విధానాల వలన సంపదను సృష్టించవచ్చునన్నారు. పట్టిసీమను వట్టిసీమన్న జగన్ రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో సాగునీటికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఒకే రోజు 4 ఎత్తిపోతల పథకాలు ప్రారంభించామన్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి తూర్పు, పశ్చిమ డెల్టాలకు నీటిని విడుదల చేసినట్లు వివరించారు.పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 13లక్షల ఎకరాలకు సాగునీరు,30 నుంచి 40లక్షల మందికి మంచినీరును అందించవచ్చునన్నారు. నిర్లక్ష్యానికి గురైన పట్టిసీమతో పాటు తాటిపూడి, పురుషోత్తమపట్టణం,పుష్కర పథకాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం విడుదల చేస్తున్న నీటిని మంచి నీటి అవసరాలకు ఉపయోగిస్తామన్నారు.తూర్పుడెల్టాలో ఎన్టీఆర్,కృష్ణా, ఏలూరు జిల్లాల్లో 7,38,00 ఎకరాలకు సాగునీటిని అందిస్తామన్నారు. చింతలపూడి ప్రాజెక్టును వైకాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్లక్ష్యం చేశారని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు.

ఐదేళ్ల పూడిక తీయకపోవడంతో రైతులకు అన్యాయం జరిగిందన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పులిచింతల ఎండిపోయిందని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 40 టీఎంసీలు ఉండాల్సిన చోట అర టిఎంసి కూడా నీటి నిల్వ లేదని చెప్పారు. చివరి ఎకరాకు నీళ్లిచ్చే వరకు తమ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వివరించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, ఎంఎల్‌ఏలు బొండా ఉమామహేశ్వరరావు,మండలి బుద్ధప్రసాద్,కాగిత కృష్ణప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు తదితరులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



బుధవారం జూపార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గవర్నింగ్ బాడీ 14వ సమావేశంలో డి.సిఎం పవన్

## అంతర్జాతీయ స్థాయిలో జూపార్కులు

### పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాలు

### అరుదైన జంతువుల దిగుమతి, ప్రదర్శనపై దృష్టి

### కొత్త జూపార్కుల ఏర్పాటుకు నివేదికలు

**అమరావతి, జులై 10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జంతు ప్రదర్శనశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం, తిరుపతిల్లో ఉన్న జూ పార్కులకు ఎక్కువ మంది పర్యటకులను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. రాష్ట్రంలో నూతన జంతు ప్రదర్శనశాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. బుధవారం తన నివాసంలో జూపార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గవర్నింగ్ బాడీ 14వ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రంలో ఉన్న జూపార్కుల నిర్వహణ, ఆదాయ వ్యయాల వివరాలను పవన్‌కు అధికారులు వివరించారు. జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గౌరవ ఛైర్మన్ హోదాలో రాష్ట్రంలో జూపార్కులు, పర్యావరణ హిత పర్యాటక రంగ అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈసందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ మాట్లాడారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో జూ పార్కులను అభివృద్ధి చేయాలని పర్యావరణ హిత కార్యక్రమాలతో పర్యాటకులను మరింత ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. జూపార్కుల అభివృద్ధికి పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యయ్య (పిపిపి) విధానంలో నిధులు సమకూర్చటం, అరుదైన ఆకర్షణీయంగా ఉండే జంతువులను దిగుమతి చేసుకోవటం వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు.

పర్యాటకులను ఆకర్షించేలా వన్యప్రాణుల సందర్శనతో చక్కటి అనుభూతులు (వైల్డ్ లైఫ్ ఎక్స్‌పీరియన్స్) కలిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. జూ పార్కుల అభివృద్ధిలో కార్పొరేట్లను భాగస్వాముల్ని చేయాలని, పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో జూపార్కులకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పారిశ్రామికవేత్తలు వ్యక్తిగతంగా జంతువులను దత్తత తీసుకోవటం, అభివృద్ధికి దాతల సహకారం తీసుకోవటం >>2

## కిడ్నీ రాకెట్ వ్యవహారంలో అయిదుగురిపై కేసు

**విజయవాడ, జులై10.ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో కిడ్నీ రాకెట్ వ్యవహారానికి సంబంధించిన కేసులో అయిదుగురు నిందితులపై పోలీసులు కేసు నమోదు చేసారు.విజయవాడ కేంద్రంగా కిడ్నీ రాకెట్ కార్యకలాపాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వచ్చిన సందర్భంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్వయంగా రంగంలోకి దిగారు.ఈ వ్యవహారంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గుంటూరుకు చెందిన గార్లపాటి మధుబాబు విజయవాడలో కొందరు తనను నమ్మించి తన కిడ్నీ తీసుకున్నట్లు ఆరోపిస్తూ జిల్లా ఎస్పీ తుషార్ దూడీకి ఫిర్యాదు చేసారు.నిందితులు తనకు రూ.30లక్షలు డబ్బులు ఇస్తానని,చివరికి ఏమీ ఇవ్వలేదని బాధితుడు అభియోగించారు.తీవ్ర సంచలన సృష్టించిన ఈ ఘటనపై డిజిపి ద్వారకా తిరుమలరావు స్పందించారు. ఆయన ఆదేశాలతో వ్యవహారంపై ఏస్పీ గుంటూరు పశ్చిమ డీఎస్పీ మహేష్‌తో ప్రత్యేక దర్యాప్తు జరిపించారు.ఇదే సందర్భంలో గుంటూరు నగరంపాలెం పోలీసు స్టేషన్‌లో ఈ వ్యవహారంపై కేసు నమోదైంది.ఈ క్రమంలో ఈ అంశంపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించి కేసు దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ క్రమంలో గుంటూరు పశ్చిమ డీఎస్పీ మహేష్ విజయవాడ నగరంలో పలువురు పోలీసు అధికారులతో కలిసి గతంలో స్థానిక ఓ ప్రైవేటు ఆస్పత్రిపై ఇటువంటి ఆరోపణలు రావడంతో ఆ దిశలో దర్యాప్తు చేసారు.ఈ క్రమంలో ఫిర్యాదు మధుబాబు కిడ్నీని తొలిగించిన డాక్టర్ శరత్‌బాబుతో పాటు కిడ్నీని స్వీకరించిర వెంకటస్వామిపైనా,మరో ముగ్గరిపైన కేసు నమోదు చేసారు.ఈ కేసులో బాధితుడు మధుబాబును గుంటూరు జీజీహెచ్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.విజయవాడ కేంద్రం కిడ్నీ మార్పిడి వ్యవహారాలు ఎక్కువగానే జరుగుతున్నట్లు సమాచారం.ఆర్థిక అవసరతలతో ఉన్న వారిని గుర్తించి,వారికి భారీ డబ్బు ఆశ చూపించి కిడ్నీలు కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం.

## భరణానికి ముస్లిం మహిళలూ అర్హులే

### సుప్రీంకోర్టు కీలక తీర్పు



**న్యూఢిల్లీ,జులై 10 :** భరణానికి సంబంధించిన హక్కును కల్పించే 125 సిఆర్‌పిసి సెక్షన్ కింద ముస్లిం మహిళలు పిటిషన్ దాఖలు చేయొచ్చని నేడు సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ముస్లిం మహిళలకు భరణం ఇచ్చే విషయంలో బుధవారం సుప్రీం కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. విడాకుల తర్వాత వారు కూడా భరణానికి అర్హులని స్పష్టం చేసింది. 125 సిఆర్‌పిసి ప్రకారం విడాకులు తీసుకున్న తన భార్యకు భరణం చెల్లించాలంటూ ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ ఓ ముస్లిం వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీనిని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆగస్టీన్, జార్జ్ >>2




బుధవారం రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో డ్యురాండ్ కప్, సిమ్లా ట్రోఫీని ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

# మరికొందరు ఐఎఎస్‌ల బదలీలు

**విజయవాడ, జులై 10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను బదలీలు కొనసాగుతున్నాయి. సిఎం చంద్రబాబు నేతృత్వంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఐఎఎస్ అధికారుల బదలీలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా మరికొందరు ఐఎఎస్ అధికారులకు స్థానచలనం కలిగింది. విశాఖ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ వర్మను ఏపీ టౌన్ షిప్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బదలీచేశారు. ఇప్పటివరకు ఈ పదవిలో ఉన్న సీహెచ్. శ్రీధర్‌ను విశాఖ మున్సిపల్ కమిషనర్ గా నియమించారు. ఇక, జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం (అర్బన్) స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న బి.సుబ్బారావును బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ గానూ, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గానూ నియమించారు. ఈ మేరకు రాష్ట్ర సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# జూపార్కులు

>> వంటి కార్యాచరణలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రమోట్ చేసేందుకు తిరుపతి, విశాఖ పర్యటనల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైతే పారిశ్రామికవత్తేలు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను జంతు ప్రదర్శన శాలల అభివృద్ధిలో పాల్పంచుకునేందుకు డిప్యూటీ సిఎంతో తేనీటి సేవనం (టీ విత్ డిప్యూటీ సిఎం) అనే కార్యక్రమాన్ని రూపొందించాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా నూతన జంతు ప్రదర్శన శాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, జోన్ల వారీగా జూపార్కుల ఏర్పాటు అంశంపై నివేదిక రూపొందించాలని అన్నారు. పర్యాటకం, పర్యావరణహిత పర్యాటక అభివృద్ధికి సంబంధించిన నమూనాలపై చర్చించారు. సమావేశంలో అటవీశాఖ పిసిసిఎఫ్ (హెచ్ఒఎఫ్ఎఫ్) చిరంజీవి చౌదరి, పర్యాటక శాఖ కమిషనర్ కె.కన్నబాబు, అటవీశాఖ ఉన్నతాధికారులు ఎకె నాయక్, డాక్టర్ శాంతిప్రియ పాండే, శరవణన్, డాక్టర్ ఎన్.నాగేశ్వరరావు, శ్రీకాంతనాధరెడ్డి, సి.సెల్వం, మంగమ్మ, ఎస్.నాగరాణి, ఎస్వీ యూనివర్సిటీ వెటర్నరీ డిపార్ట్‌మెంట్ డీన్ డాక్టర్ కె.వీరబ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆమోదం

>> తనకో మంచి ప్రైవేట్ కొలువు చూడాలంటూ అప్పట్లో ఓ ఐఎఎస్‌కు వాట్సప్‌లో సందేశం పంపడం చర్చనీయాంశమైంది. నంద్యాల జిల్లాలో బడిఈడు పిల్లలు బడి బయట కనిపిస్తే ఉద్యోగానికి రాజీనామా చేస్తానంటూ ఒకసారి ప్రకటించారు. ఒక దశలో ఉత్తరప్రదేశ్ నుంచి ఎంపీగా పోటీకి ప్రయత్నాలు చేస్తున్నారని, ఉద్యోగానికి రాజీనామా చేస్తారంటూ ప్రచారం సాగింది. చంద్రబాబు ప్రభుత్వం అధికారుల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రవీణ్ ప్రకాశ్‌ను సాధారణ పరిపాలనా విభాగానికి బదిలీ చేసారు. ఇప్పుడు ఆయన స్వచ్ఛంధ పదవి విరమణ చేస్తున్నారు.

# పారిశ్రామికంగా ముందడుగు

>> కలిపి మొత్తం రూ. 14 లక్షల కోట్ల వరకు ఉన్నాయని ఆర్థికశాఖ అధికారులు ప్రాథమికంగా అంచనావేశారు. పెండింగ్ బిల్లులు ఎంత ఉన్నాయనే అంశంపైనా సిఎం చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే దీనిపై శాఖల వారీగా వివరాలు కోరినట్లు అధికారులు తెలిపారు. పూర్తి స్థాయి బడ్జెట్ కాకుండా ఓటాన్ అకౌంట్ ఆర్డినెన్స్ పెట్టాలని ఆర్థిక శాఖ ఈ సందర్భంగా ప్రతిపాదించింది. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అయిదేళ్లగా ఆయా శాఖల్లో నిధుల వినియోగం, వాటితో నిర్వహించిన పనులు ఇతరంశాలపై సవివర నివేదికను ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ నెలలో రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ వివరాలను కోరుతున్నామన్నారు.. ఇప్పటి పరిస్థితుల్లో రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో పెలడింగ్ ఉన్న బిల్లులపై ఆర్థిక శాఖ అధికారులు సమాచారం సేకరించారు. పెండింగ్ బిల్లులపై వెంటనే పూర్తి సమాచారం ఇవ్వాలని అన్ని శాఖలకు ఆదేశాలపు జారీ చేసారుజ శ్వేత పత్రం కోసం చేస్తున్న కసరత్తులో పెండింగ్ బిల్లులపై మనకు సమగ్ర సమాచారం ఉండాలన్నారు. పెండింగ్ బిల్లులపై పూర్తి సమాచారం తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ బిల్లులపై పూర్తి సమాచారం కోరుతూ మరోసారి అన్ని శాఖలతో సమన్వయం కావాలన్నారు. ఇప్పటి ఆర్థిక పరిస్థితిని బట్టి మనం అడుగులు ముందుకు వెద్దామన్నారు. ఈ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టేదిశలో చర్యలుండాలన్నారు. మనం ఆర్థిక శాఖ పత్రంపై శ్వేత పత్రం విడుదల చేస్తున్న నేపథ్యంలో సమగ్ర సమాచారం ఉండాలన్నారు

**మద్యం పాలసీపై సిఎం చంద్రబాబు సమీక్ష**

రాష్ట్రంలో మద్యం పాలసీపై సిఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించారు. గత ప్రభుత్వం అనుసరించిన మద్యం విధానం వలన కలిగిన ఆర్థిక నష్టం, లిక్కరు బాండ్లు తాకట్టుపెట్టి రుణాలు స్వీకరించడం తదితరంశాలపై సీఎం చంద్రబాబు ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఇప్పటి పరిస్థితుల్లో అనుసరించాల్సిన విధానాలు, నూతన మద్యం పాలసీ ఏర్పాటు వివిధంశాలపై ఆయన అధికారులతో మాట్లాడారు. మద్యం పాలసీపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు వీలుగా సమగ్ర సమాచారాన్ని అందివ్వాలని అధికారులను ఆయన కోరారు. గతంలో తమ ప్రభుత్వం హయంలో ఉన్న విధానాలు అమలు చేయడమా!. నూతన పాలసీ తీసుకుని రావడమా? అనే దిశలో ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఎక్కడ చూసిన గత ప్రభుత్వం మార్కు విధ్వంసం కన్పిస్తోందని చంద్రబాబు ఈ సమావేశంలోను వ్యాఖ్యానించారంటున్నారు. ఎలా ఈ సమస్యలను అధిగమించాలనే దిశలో మనం అడుగులు వేసే ముందు ప్రస్తుత పరిస్థితులపై వాస్తవాలను వెల్లడించడానికే శ్వేత పత్రం విడుదల చేయాలనుకుంటున్నట్లు సమాచారం. దేశంలో ఎక్కడా లేని విధంగా మద్యం బాండ్లు తాకట్టును పెట్టడం ఏమిటనే దిశలోను. ఎక్సైజ్ విధానంపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు.

# ఇది యుద్ధాల శకం కాదు..

>> అనంతరం మీడియాతోమాట్లాడారు. ఇదియుద్ధాల శకం కానేకాదని, సమస్యలు యుద్ధభూమిలో పరిష్కారం కావని చెప్పిన మోడీ శాంతియుతంగా చర్చలద్వారానే ఉక్రెయిన్‌లో శాంతిస్థాపన జరుగుతుందని అన్నారు. భారత్; ఆస్ట్రియా దేశాలు రెండూ కూడా ఉక్రెయిన్‌లో శాంతి సుస్థిరత స్థాపనకోసం అవసరమైనంతగా సాయం అందించేందుకు సిద్ధమేనని వెల్లడించారు. ఐక్యరాజ్యసమితి నియమనిబంధనల మేరకే ఉక్రెయిన్‌లో శాంతిసుస్థిరత స్థాపనకోసం ఆస్ట్రియా భారత్‌లు నిరంతరం సహకరించేందుకు సిద్ధంగా ఉంటాయని ఇరుదేశాల అధినేతలు స్పష్టంచేసారు. తటస్థ దేశంగా ఉన్న ఆస్ట్రియా చర్చలకోసం వేదికను కూడా సిద్ధంచేస్తుందని, భవిష్యత్తు శాంతిసదస్సులకు మధ్యవర్తిత్వం వహించేందుకు సైతం తాము సిద్ధమేనని చెప్పారు. అలాగే తమ కేబినెట్‌కూడా నిరంతరం యూరోపియన్ యూనియన్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉందన్నారు. 19వ శతాబ్దంలోనే వియన్నా సదస్సులోనే సుస్థిర శాంతి స్థాపనకోసం పునాదులు వేసిన దేశంగా ఆస్ట్రియా నిలిచిందని ప్రశంసించారు. ఆస్ట్రియాతో దౌత్యసంబంధాలు 75 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంలో ప్రధానిమోడీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. 1983లో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ పర్యటనతర్వాత మళ్లీ ప్రధాని మోడీయే మొదటిసారి ఈచిన్న యూరోపియన్ దేశంలోపర్యటించారు.



బుధవారం ఉత్తరప్రదేశ్‌లోని వరదబాధిత ప్రాంతాలను విమానం నుంచి ఏరియల్ సర్వే చేస్తున్న ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

### ఏలేరు ప్రాజెక్టు నిర్వహణలో

# ఇంత నిర్లక్ష్యమా?

## నిలకడ లేని అధికార యంత్రాంగం

## సిబ్బంది కొరత పర్యవేక్షణా లోపం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏలేశ్వరం/గండేపల్లి, జూలై 10, ప్రభాతవార్త** :ఏలేరు ప్రాజెక్టు నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం అడుగడుగునా కనబడుతూనే ఉంది. ఏలేరు రిజర్వాయర్ నిర్వహణకు సుమారు 19 మంది మెయింటినెన్స్ స్టాఫ్ కావాలి, కానీ ప్రస్తుతం ముగ్గురే ఉన్నారు. మొత్తం మీద డ్యాం మెయింటినెన్స్‌కు 34 మంది పోస్టులు ఉండగా కేవలం 11 మంది మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం పేరుకు నలుగురు ఇంజనీర్లు, ఇద్దరు ఆఫీస్ సిబ్బంది, ఆఫీసులో సహాయకులు ఉన్నారు. కానీ 7మట్టిగట్లతో నిర్మించిన ప్రాజెక్టు పర్యవేక్షణకు అత్యవసరంగా 15 మంది అవసరం కాగా కేవలం నలుగురు సిబ్బంది మాత్రమే ఉండటం నిర్లక్ష్యమే మరి. ఇది చాలదు అన్నట్లు కొంతమంది సిబ్బంది దూర ప్రాంతాల నుంచి విధులకు హాజరవ్వడం వల్ల ఒకరోజు వస్తే నాలుగు రోజులు ఎగ్గొట్టే రీతిలోనే డ్యూటీలు చేస్తున్నారని అపవాదు ఉంది. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో వేసిన సిబ్బంది ఒక్కొక్కరు రిటైర్ అవ్వగా చివరకు ముగ్గురు మాత్రమే మిగిలారు. వారితోనే ప్రాజెక్టుకు అతి ముఖ్యమైన గేట్ల నిర్వహణ టెక్నికల్ సిబ్బందితో చేయించాలి కాని వారు రిటైర్డ్ అయ్యారు. సెక్యూరిటీ వాళ్లతో చేయించడానికి వీలుపడదు. అలాంటప్పుడు మిగతా రిజర్వాయర్ పర్యవేక్షణ బాధ్యతలు ఎవరివి అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. రిజర్వాయర్‌కు సంబంధించి 1,2,4,5,6 మట్టి గట్లు మధ్య భాగంలో పెద్ద పెద్దగా బీటలు వారాయి. ఇవి ప్రాజెక్టు పటిష్టతను ప్రశ్నిస్తున్నాయి. సరైన మెయింటినెన్స్ లేక ప్రాజెక్టు దారి తుప్పలతో మూతపడ్డాయి. పెద్దపెద్ద చెట్లు మట్టి గట్లపై పెరిగిపోవడం ప్రాజెక్టు ఉనికికే ప్రమాదమని ఇంజనీరింగ్ అధికారులకు తెలియదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలంలో వరదలు వస్తే గేట్లను తెరవాల్సిన అవసరం ఉంటుంది. కనీస మెయింటినెన్స్ లేని గ్రీజు పూయని ఐరన్ రోప్లు గేట్లు, ప్రమాద సమయంలో 10గేట్లు పనిచేస్తాయని అధికారులకు ఏమైనా అంచనాలు ఉన్నాయా వరద కాలంలో గేట్లును తెరిపించ లేకపోతే మిగతా మట్టి గట్లకు ప్రమాదం కాదా అని చుట్టు ప్రక్కల గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. రిజర్వాయర్‌పై లైటింగ్ కోసం వేసిన విద్యుత్ వైర్లు చోరికి గురవడంతో రాత్రి వేళల్లో ప్రాజెక్టు ప్రాంతమంతా అంధకారంలోకి నెట్టబడుతోంది. వరదల కాలంలో చీకటితో కూడుకున్న గట్లపై, తుప్పలతో మూసుకుపోయిన మట్టి గట్లపై సిబ్బంది పర్యవేక్షణ చేయగలరా, అసలు సిబ్బంది లేని రిజర్వాయర్కు పర్యవేక్షణ ఎలా ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. మరో ముఖ్య విషయం ఏమిటంటే ఏలేరు రిజర్వాయర్ విధులు నిర్వహిస్తున్న ఇంజనీర్లు అందరూ ఇంచార్జులుగా వచ్చిన వారే. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన ఏలేరు రిజర్వాయర్ పూర్తి స్థాయిలో నిర్వహించేందుకు ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయడం లేదా తాత్కాలిక పద్ధతిన గతంలో పని చేసిన అనుభవం ఉన్న సిబ్బందిని అవుట్ సోరి ్సంగ్ పద ్ధతిలో తీసుకుంటే ప్రాజెక్ట్ నిర్వహణ అత్యవసరంగా కొంతమేర చక్కదిద్ద గలరని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# విజయవాడలో భారీ అగ్ని ప్రమాదం

**విజయవాడ, జులై10, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పాతబస్తీ(వన్‌టౌన్)లోని కాళేశ్వర రావు మార్కెట్ వద్ద ఉన్న చిట్టూరి కాంప్లెక్స్‌లో బుధవారం రాత్రి పొద్దుపోయిన తరువాత భారీ అగ్ని ప్రమాదం జరిగింది.
ఈ వాణిజ్య సముదాయంలో నిర్వహిస్తున్న షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటల చెలరేగినట్లు గుర్తించారు. స్థానికులు మంటలు చూసి భయంతో పరుగులు తీసారు. అగ్ని మాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని రెండు ఫైరింజన్లతో మంటలార్పేం దుకు ప్రయత్నిస్తున్నారు. కాంప్లెక్ ఉన్న ప్రాంతంలో అన్ని ఇరుకు మార్గాలు కావడంతో సమీప ప్రజలు భయపడుతున్నారు.

# క్రీడాకారులను వెలికితీస్తాం

>> చూపు చూసిందన్నారు. లక్షల మంది క్రీడాకారుల జీవితాలతో, వారి భవిష్యత్తుతో ఆడుకుందన్నారు. ప్రభుత్వ సహాయం లేకుండా హాకీ సమాఖ్య ఆధ్వర్యంలో ఇటువంటి మెగా టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి అన్నిశాఖలను గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. నేను జరిపిన శాప్ సమావేశంలో ఆసక్తికర విషయం బయట పడిందన్నారు. అదేమిటంటే వైఎస్సార్సీ ప్రభుత్వం ఐదేళ్ల పాలన ముగుస్తుందనుకున్న సమయంలో కేవలం 44 రోజుల్లో ఆడుదాం ఆంధ్ర అనే పేరుతో రూ.130కోట్ల నిధులను నీళ్లపాటు చేసిందన్నారు. క్రీడా కిట్లను కొనడానికి రూ.44కోట్లు, టీషర్టులు, టోపీలు కొనేందుకు రూ.30కోట్లు, భోజనాలకు రూ.4కోట్లు ఇలా రూ.130కోట్లను 44 రోజుల్లోనే ఖర్చు చేశారంటే ఏ మేరకు క్రీడలపై అభిమానం ఉందో అర్థం అవుతోందన్నారు. ఆ రూ.130కోట్లను ఏదైనా క్రీడాకారులపై ఖర్చు పెట్టి ఉంటే బాగుండేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది బడ్జెట్‌లో క్రీడలకు రూ.25వేల నుండి రూ.30వేల కోట్ల వరకు ఖర్చు పెడుతోందని, రాష్ట్రానికి రావల్సిన నిధులను కేంద్రం నుండి విడుదల చేయించి మన రాష్ట్రంలో ప్రతి క్రీడలో నైపుణ్యమైన కోచ్‌లను పెట్టి క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చి జాతీయ క్రీడల్లో రాష్ట్ర ప్రతిష్ట పెంపొందేలా చేస్తామన్నారు. అందుకు నిదర్శనం గత ఏడు నెలలుగా కోచ్‌లకు కూడా వైఎస్సార్సీ ప్రభుత్వం ఏడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని, ఈరోజు ఏడు నెలల బకాయిలను 22మందికి జమ చేయడం జరిగిందని మంత్రి వివరించారు. ఇది మా ప్రభుత్వానికి క్రీడలపై ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు. అలాగే క్రీడారంగంలో నకిలీ సర్టిఫికెట్లపై ఉద్యోగాలు సంపాదించిన వారిని గుర్తించి, అలాగే నకిలీ సర్టిఫికెట్లు జారీ చేసే వ్యవస్థను కూడా అరికడతామని తెలిపారు. త్వరలో కమిటి వేసి నకిలీ విధానాన్ని రూపు మాపుతామన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను తయారు చేయడమే మా ప్రాధాన్యత అన్నారు. భవిష్యత్తులో ప్రతి ఈవెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చులతోనే చేయడం జరుగుతుందన్నారు. పులివెందుల స్టేడియానికి సంబంధించి మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

**క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలి :**

ప్రతి క్రీడాకారుడు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డి అన్నారు. సౌత్‌జోన్ జాతీయస్థాయి హాకీ క్రీడాపోటీల ప్రారంభానికి అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ పులివెందుల గ్రామీణ ప్రాంతంలో బేస్‌బాల్, పట్టణ ప్రాంతంలో హాకీ క్రీడలకు ప్రాధాన్యత ఉందన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉద్యోగాలుకూడా వస్తాయని అన్నారు. పులివెందుల ప్రాంతంలో ప్రతిభ కలిగిన ప్రతి క్రీడాకారుడికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

**హాకీతో పులివెందులకు విడదీయరాని బంధం : మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి**

పులివెందుల నుండి హాకీ క్రీడను వేరు చేయలేమని, విడదీయరాని అనుబంధం కలిగి ఉందని మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. సౌత్‌జోన్ హాకీ క్రీడల ప్రారంభానికి విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో క్రీడల అభివృద్ధిలో వెనుకబడి ఉన్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని క్రీడలకు సంబంధించిన క్రీడా మైదానాలను విరివిగా ఏర్పాటు చేసి మౌలిక వసతులను కల్పించి ప్రతిభ గల క్రీడాకారులను వెలికి తీయాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఇంజినీరింగ్, మెడిసిన్ లాంటి వాటికే ప్రాధాన్యత ఇవ్వకుండా క్రీడల పట్ల కూడా ప్రాధాన్యత చూపాలన్నారు. పులివెందుల క్రీడారంగ అభివృద్ధికి మంత్రి సహకరించాలని కోరారు. అనంతరం హాకీ సమాఖ్య నాయకులు, అతిథులు ప్రసంగించారు.

# ముస్లిం మహిళలూ అర్హులే

>> మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. విడాకుల తర్వాత తమ భర్తనుంచి వారు భరణం తీసుకోవచ్చని తీర్పునిచ్చింది. భరణానికి సంబంధించిన హక్కును కల్పించే ఆ సెక్షన్‌ను విడాకులు తీసుకున్న ముస్లిం మహిళలకు వర్తింపజేస్తున్నట్లు తెలిపింది.
'సెక్షన్ 125 వివాహితలకే కాకుండా మహిళలందరకీ వర్తిస్తుంది. మతంతో సంబంధం లేకుండా ఈ సెక్షన్ కింద వివాహితలు భరణం కోరవచ్చు.
భరణం ఇవ్వడం అనేది దాతృత్వం కాదు. భార్య తమపై మానసికంగా, ఇతర రకాలుగా ఆధారపడి ఉంటుందనే వాస్తవాన్ని కొందరు భర్తలు గుర్తించడం లేదు. గృహిణి పాత్రను, ఆమె త్యాగాన్ని గుర్తించాల్సిన సమయం వచ్చింది' అని ధర్మాసనం తీవ్రంగా స్పందించింది.

## వారం - వర్జ్యం

తేది : 11-07-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
పంచమి ఉ.10.04
పుబ్బ మ1.03
వర్జ్యం రా.9.11-10.59
దు.ఉ.10.10-11.02, 2) మ.3.24-4.16
శుభసమయం : ఉ.7.45-8.15,
సా.4.45-5.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**వృషభం :** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణ వత్తిడులు తొలగి ఊరట చెందుతారు.

**కర్కాటకం :** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. చర్చల్లో పురోగతి సాధిస్తారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన విరోదాలు పరిష్కారమవుతాయి. ఆదాయం తగ్గుతుంది.

**తుల :** చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విరోదాలు తొలుగుతాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుం విలువైన సమాచారం అందుకొంటారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మకరం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కుంభం:** మిత్రుల నుండి ఒత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఉద్యోగులకు హెూదాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:10/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- NA 136434
2nd Prize Rs.1000000/- 691783
3rd Prize Rs.7000/- 20259
4th Prize Rs.3500/-
16089 20739 29675 48449 49064
59884 69053 73401 76057 86799
5th Prize Rs.200/-
0643 1421 1649 2141 3525
5234 6878 8283 8363 9153
6th Prize Rs.100/-
1011 2609 5209 6198 6260
6672 7035 7683 9027 9080
7th Prize Rs.50/-
017 193 265 383 448
513 698 766 839 912
8st Prize Rs.100000/- 136434
9st Prize Rs. 50000/- 36434
10st Prize Rs. 30000/- 6434
11st Prize Rs. 1000/- 434
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SB 117661
2nd Prize Rs.1000000/- 153179
3rd Prize Rs.7000/- 92596
4th Prize Rs.3500/-
14643 20037 29766 38038 38885
73508 80741 90160 97993 99295
5th Prize Rs.200/-
0915 1029 1372 2954 5247
6346 7510 7767 8429 9430
6th Prize Rs.100/-
0782 1228 2214 4569 5226
5279 8424 9098 9401 9887
7th Prize Rs.50/-
035 156 269 334 496
562 638 711 870 951
8st Prize Rs.100000/- 117661
9st Prize Rs. 50000/- 17661
10st Prize Rs. 30000/- 7661
11st Prize Rs. 1000/- 661
12st Prize Rs. 100/- 61
13st Prize Rs. 10/- 1

DrawDate on:10/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- KD 663965
2nd Prize Rs.1000000/- 229942
3rd Prize Rs.7000/- 87520
4th Prize Rs.3500/-
06850 07686 11133 15281 34767
38015 39540 50571 54901 74297
5th Prize Rs.200/-
1085 1638 3510 3721 5001
6042 6983 7081 7565 9654
6th Prize Rs.100/-
0498 2287 2709 3006 5715
6232 6617 7056 7453 9541
7th Prize Rs.50/-
068 173 257 389 426
532 634 702 887 903
8st Prize Rs.100000/- 663965
9st Prize Rs. 50000/- 63965
10st Prize Rs. 30000/- 3965
11st Prize Rs. 1000/- 965
12st Prize Rs. 100/- 65
13st Prize Rs. 10/- 5

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- TH 016434
2nd Prize Rs.1000000/- 366838
3rd Prize Rs.7000/- 21119
4th Prize Rs.3500/-
03711 10264 25046 26729 37603
46285 54025 68021 73293 80480
5th Prize Rs.200/-
0275 1088 1527 1706 1880
2957 4054 4598 4803 5419
6th Prize Rs.100/-
0110 0785 0934 0982 2901
4890 5653 6863 7015 9375
7th Prize Rs.50/-
026 135 269 306 428
565 654 749 879 962
8st Prize Rs.100000/- 016434
9st Prize Rs. 50000/- 16434
10st Prize Rs. 30000/- 6434
11st Prize Rs. 1000/- 434
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

DrawDate on:10/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- CB 793049
2nd Prize Rs.1000000/- 443426
3rd Prize Rs.7000/- 27412
4th Prize Rs.3500/-
02474 23468 27673 35729 39902
53695 65938 69579 69943 97695
5th Prize Rs.200/-
2000 4776 5691 5951 6120
6552 7620 8339 8669 9767
6th Prize Rs.100/-
0516 1153 2886 4658 4936
5693 8568 8585 8882 8945
7th Prize Rs.50/-
011 194 276 332 460
511 686 759 875 971
8st Prize Rs.100000/- 793049
9st Prize Rs. 50000/- 93049
10st Prize Rs. 30000/- 3049
11st Prize Rs. 1000/- 049
12st Prize Rs. 100/- 49
13st Prize Rs. 10/- 9

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- BD 622136
2nd Prize Rs.1000000/- 853283
3rd Prize Rs.7000/- 74750
4th Prize Rs.3500/-
07479 07934 19152 23289 44840
58507 59138 71149 91688 94639
5th Prize Rs.200/-
1011 1130 1312 3388 3751
5218 7126 7506 9806 9999
6th Prize Rs.100/-
1269 1686 3211 3691 4558
5850 7345 7607 9952 9978
7th Prize Rs.50/-
081 168 285 374 474
553 680 748 812 928
8st Prize Rs.100000/- 622136
9st Prize Rs. 50000/- 22136
10st Prize Rs. 30000/- 2136
11st Prize Rs. 1000/- 136
12st Prize Rs. 100/- 36
13st Prize Rs. 10/- 6

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:10/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 776748
2nd Prize Rs.7000/- 69663
3rd Prize Rs.3500/-
04038 13258 16096 30575 47806
50548 57004 81840 94662 94775
4th Prize Rs.200/-
0844 1032 1158 1593 2470
4582 4670 5398 8385 8845
5th Prize Rs.100/-
0264 1872 3906 4708 4927
5740 6045 7855 8260 8633
6th Prize Rs.50/-
054 151 216 386 427
512 679 717 888 910

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 678915
2nd Prize Rs.7000/- 53513
3rd Prize Rs.3500/-
14071 19462 30790 33448 36394
43911 55457 61039 75201 92395
4th Prize Rs.200/-
0843 1386 2279 3223 4680
6540 7402 9503 9674 9991
5th Prize Rs.100/-
2148 3542 3785 5564 5702
6217 7213 8571 8897 9998
6th Prize Rs.50/-
098 113 298 339 471
517 620 764 854 997

DrawDate on:10/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 624370
2nd Prize Rs.7000/- 49182
3rd Prize Rs.3500/-
22015 26018 30583 33106 39622
47642 64518 73306 73367 92177
4th Prize Rs.200/-
1335 1675 3618 5063 5308
6119 6985 7413 8756 9792
5th Prize Rs.100/-
3327 4195 4208 4582 5025
5509 5996 7643 7720 9998
6th Prize Rs.50/-
044 192 200 385 440
526 694 746 862 997

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 462121
2nd Prize Rs.7000/- 85299
3rd Prize Rs.3500/-
11337 21043 32020 35963 36737
50953 54200 60246 62474 96478
4th Prize Rs.200/-
0866 2304 2936 3244 3938
4324 5190 5755 6212 9720
5th Prize Rs.100/-
0024 0081 1254 2127 2864
4096 5735 8861 9252 9932
6th Prize Rs.50/-
004 147 251 368 451
599 626 781 854 985

DrawDate on:10/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 583805
2nd Prize Rs.7000/- 94480
3rd Prize Rs.3500/-
15478 26801 37230 37495 37775
48313 48537 61346 61700 72803
4th Prize Rs.200/-
1019 1829 2465 2700 3633
3994 4095 4514 5275 6717
5th Prize Rs.100/-
0131 0968 1352 2998 3015
3572 6709 7268 7572 8372
6th Prize Rs.50/-
077 138 215 348 463
513 651 776 817 969

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 214964
2nd Prize Rs.7000/- 71260
3rd Prize Rs.3500/-
14418 25382 36297 47416 47647
58244 69264 71948 82361 93921
4th Prize Rs.200/-
0199 1467 1963 2693 4243
5384 6523 7585 9146 9357
5th Prize Rs.100/-
0797 1237 1846 1854 4021
4142 6098 6472 7164 8208
6th Prize Rs.50/-
053 123 238 387 449
525 622 792 862 945

## 11 నుంచి పాలిసెట్ తుది విడత కౌన్సెలింగ్

**విజయవాడ,జూలై 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు తుది విడత కౌన్సెలింగ్ ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్నట్లు సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాలు బి.నవ్య తెలిపారు. పాలిసెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థుల ప్రవేశాల కోసం వెబ్ ఆధారిత కౌన్సెలింగ్ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 11 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 16న సీట్ల కేటాయించనున్నట్లు తెలిపారు.

## లంచం కేసు ఎఫెక్ట్

### - గుంతకల్లు డిఆర్‌ఎంగా యం.విజయ్‌కుమార్..

### - సీనియర్ డిఎఫ్‌ఎంగా పగడాలని వి.రామిరెడ్డి



డిఆర్‌ఎం యం.విజయ్‌కుమార్

**గుంతకల్లు రైల్వే, జులై 10 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ముప్పై నాల్గవ డిఆర్‌ఎంగా యం.విజయ్‌కుమార్ నియమితులయ్యారు. ఇండియన్ రైల్వే సర్వీసెస్ ఆఫ్ మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ క్యాడర్ 1991వ బ్యాచ్‌కు చెందిన విజయ్‌కుమార్ ప్రస్తుతం రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలో చీఫ్ టెక్నికల్ ఆఫీసర్, సిఎంఇ ప్లానింగ్‌గా పని చేస్తున్నారు. ఇటీవల గుంతకల్లు రైల్వే డివిజన్‌లో జరిగిన సిబిఐ లంచం కేసు ఉదంతంతో స్థానిక రైల్వే డిఆర్‌ఎం వినీత్ సింగ్ అరెస్టు కావడంతో ఆయన స్థానంలో రైల్వే బోర్డు యాజమాన్యం విభాగం కార్యదర్శి దివాకర్ డిరుడోల, విజయ్‌కుమార్‌ను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రెగ్యులర్ డిఆర్‌ఎం వచ్చే వరకు లేదా తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు గుంతకల్లు రైల్వే డివిజన్‌కు సంబంధించిన విధులను నిర్వర్తించడాలని రైల్వే బోర్డు జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొంది. అలాగే ఇదే కేసులో సిబిఐ అరెస్టు చేసిన సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్ బాబు స్థానంలో,

సీనియర్ డిఎఫ్‌ఎంగా పగడాల, వి.రామిరెడ్డిని నియమిస్తూ సంబంధిత ఉన్నతాదికారులు ఆదేశాలు జారీ చేశారు. విధుల నిర్వహణకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా రైల్వే వర్క్ షాపుల విభాగపు డిప్యూటీ ఎఫ్ అండ్ సిఏగా పని చేస్తున్న పగడాల వి.రామిరెడ్డిని నియమించారు.



కాళహస్తీశ్వరాలయంలో సప్తగోకులంను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

## గోశాల నిర్వహణ ఇలాగేనా?

### లగేజికి వసూళ్లను పర్యవేక్షించరా?

### అధికారుల తీరుపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి, జూలై 10 ప్రభాతవార్త :శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రత్యేకంగా సప్త గోశాలను నిర్వహిస్తుంది. ఆలయానికి వచ్చే భక్తులు బిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశించిన వెంటనే గోవులకు పూజ చేసే మంచి సంప్రదాయం అమలు చేస్తున్నారు. ఈ సప్తగోకులంను బుధవారం పరిశీలించిన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అధికారుల పని తీరుపై మండిపడ్డారు. అక్కడే లగేజి భద్ర పరచు గది వద్ద పని చేస్తున్న వారు అదనపు వసూళ్ళకు పాల్పడుతున్నారని ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకురావటంతో ఆయన ఆగ్రహావేశులయ్యారు. సప్త గోకులం నిర్వహణను చూసిన ఆయన పరిశుభ్రత లేకపోవటం పవువులకు వేస్తున్న మేత నాణ్యత లేకపోవటంతో ఎంఎల్‌ఏ వెంటనే పర్యవేక్షిస్తున్న ఎఇఓను రప్పించాలని ఆదేశించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్‌వియస్‌ఎన్ మూర్తి సంబంధి ఎఇఓను రప్పించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో నిర్వహిస్తున్న సప్త గోకులంలో పరిస్థితిని గమనించిన సుధీర్‌రెడ్డి సంబంధిత ఎఇఓపై మండిపడ్డారు. నోరులేని జీవాలు అడగవు కదా? అని ఇంత నిర్లక్ష్యమా? అని నిలదీశారు. నేను ఇక్కడ పరిస్థితిని పరిశీలిస్తుంటే మీరు కార్యాలయంలో కూర్చొని ఏం చేస్తున్నారని నిలదీశారు. ఇంకొక మారు ఇలా నిర్లక్ష్యం జరిగితే సహించనని హెచ్చరించారు. అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పరిపాలన అంటే కేవలం పరిపాలన భవనంలోని ఏసి గదులు, రాహుకేతుదోష నివారణ పూజలు ఆదాయాలే ప్రదానమా? తాను ఇక్కడ పరిశీలిస్తుంటే ఎఇఓ కార్యాలయంలో కూర్చొని ఏం వెలగబెడుతున్నారని ధ్వజమెత్తారు. పరిపాలనాలో ఉదాసీనత, నిర్లక్ష్యం తాను సహించనని హెచ్చరించారు. తాను పర్యటించే సమయంలో అన్ని శాఖలకు సంబంధించిన ఉద్యోగులు పర్యవేక్షకులు అందుబాటులో ఉండాలని సూచించారు.

**రాహుకేతుదోష నివారణ పూజల మండపాలు తనిఖీ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ మండపంను పరిశీలించారు. భక్తులను పూజా విధానాలను, ఆర్చకుల విధానాలను భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ పూజలు నిర్వహించే నాగపడగలను స్వామి గర్భగుడి వద్ద స్వామిని దర్శించుకున్న తరువాత హుండీల్లో వేయాలని సూచించారు. కాగా ఆలయం నుంచి అందిస్తున్న ప్రసాదాల్లో నాణ్యత లేదనే విమర్శలతో తాను కూడా ప్రసాదం తెప్పించుకొని తిన్నానని అయితే రుచి లేదని కారణం ఇక్కడ వాడుతున్న నెయ్యి నాసిరకంగా ఉందని తన దృష్టికి వచ్చిందని ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి వివరించారు. ఆయనతో పాటు తెలుగుదేశం సీనియర్ నాయకులు చెలికం పాపిరెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు, రావిళ్ళ మునిరాజానాయుడు, జడ్‌పిటిసి వెంకట సుబ్బారెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, కన్నల ప్రతాప్, వంకాయల సిద్దులయ్య, మైనారిటి నాయకుడు షాకిర్ అలి, బత్తిరెడ్డి,

కృష్ణమ నాయుడు, మిన్నల్ రవి తదితరులున్నారు. ఆలయాధి కారులు ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి, డెప్యూటీ ఇఓ ఎస్ ఆర్ కృష్ణారెడ్డి ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓ లోకేష్‌రెడ్డి, సూపరింటెండెంట్లు నాగభూషణం యాదవ్, విజయసారధి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, అనుబంధ ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల వంకాయల సాకుతో ఎర్రచందనం రవాణా

### - తమిళనాడు సరిహద్దుల్లో 27 దుంగలు స్వాధీనం



ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో పట్టుబడిన ఎర్రచందనం దుంగలు

**తడ, జూలై 10 ప్రభాతవార్త:** తెల్ల వంకాయల మాటున ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడిన వైనం ఇది. ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లోని తిరుపతి జిల్లా తడ వద్ద మంగళవారం రాత్రి పోలీసులు 27 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు సమాచారంతో టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి తడ పోలీసులు తనిఖీలు జరిపినట్లు సమాచారం. తడ మండలం భీములవారిపాలెం తనిఖీ కేంద్రం వద్ద ఒక మినీ వ్యానులో ఈ దుంగలు పట్టుబడ్డాయి. కడప జిల్లా ఒంటిమిట్ట నుంచి చెన్నైకి రవాణా అవుతున్నట్లు అనుమానిస్తున్నారు. అయితే పోలీసులకు ఒంటిమిట్టకు చెందిన డ్రైవర్ పట్టుబడినప్పటికీ బుధవారం కూడా ఖచ్చితమైన సమాచారం రాబట్టలేకపోయారు. మొత్తం 27 దుంగలు ఒక్కొక్కటి లక్షకు పైగా ఉంటుందని భావిస్తున్నారు. కనీసం 30 బస్తాల వంకాయలు ఈ వాహనంలో దొరికాయి. సూళ్లూరుపేట సీఐ మధుబాబు, తడ ఎస్ఐ నరసింహారావు పట్టుబడిన వాహనాన్ని తడ పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చి దుంగలను ఇక్కడే ఉంచారు. అనంతరం ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఈ ఎర్రచందనం అక్రమ రవాణా మాటున ఏ ఏ పెద్ద తలకాయలు ఉన్నాయో అని దర్యాప్తు చేస్తున్నారు. ఒంటిమిట్ట నుంచే వాహనం బయలుదేరి ఉంటే మధ్యలో అటు కడప రోడ్డు, ఇటు తిరుపతి మార్గాలలోను పోలీసుస్టేషన్లను తప్పించుకొని తడ వరకు ఈ వాహనం ఎలా వచ్చిందోనన్న అనుమానాలున్నాయి.

## కాలుష్య నియంత్రణ మండలి పైళ్ల దగ్ధం కేసులో పోలీసులు దర్యాప్తు

**విజయవాడ,జూలై 10.ప్రభాతవార్తప్రతినిధి:** కాలుష్య నియంత్ర మండలి(పీసీబీ) పైళ్ళ దగ్ధం కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతంచేసారు. పెనమలూరు సిఐ రామారావు ఆధ్వర్యంలో కాలుష్యనియంత్రణ మండలి కార్యాలయంలో బుధవారం పోలీసులు విచారణ జరిపారు. కార్యాలయ పరిధిలోని ఏడు విభాగాల అధికారులను ప్రశ్నించారు. కార్యాలయం నుంచి ఏలా కీలక పైళ్ళు బయటికి వెళ్ళాయనే అంశంపై ప్రధానంగా దృష్టిపెట్టి అధికారులనుంచి జవాబు రాబట్టే ప్రయత్నం చేసారు. ఇప్పటికే ఈ కేసులో పీసీబీ ఓఎస్‌డీరామారావుతో పాటు కొందరిపై కేసు నమోదు చేసారు. ఘటనా స్థలంలోనే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరు డ్రైవరు నాగరాజు, సబార్డనరీ రూపేంద్రలుగా గుర్తించారు. ఈ ఘటనపై పెనమలూరు పోలీసులు భారతీయ నాగరిక్ సురక్షా సంహిత(బీఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 106 కేసు నమోదు చేసారు. ఇటీవల విజయవాడ-అవనిగడ్డ కరకట్టపై కాలుష్యనియంత్ర మండలి పైళ్ళు దగ్ధమవంతున్న దశలో ఆ ప్రాంతంలో కొందరు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దగ్ధమవుతున్న పైల్స్‌పై మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ చైర్మన్ సమీర్‌శర్మ పోటోలు ఉన్నట్లు గుర్తించారు. ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు కొనసాగుతుంది. పైళ్ళ దగ్ధం వ్యవహారాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చాలా సీరియస్‌గా తీసుకున్నారు. ఈ అంశాన్ని అంత తెలికగా తీసుకోవద్దని ఆయన అధికారులకు సూచించారు. పీసీబీలో పైళ్ళు, రికార్డులు, వాటి నిర్వహణ భద్రపరిచేందుకు అనుసరిస్తున్న విధి విధానాలపై వెంటనే నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు.

## ప్రజల సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం

### మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి

**విజయవాడ,జూలై 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి బుధవారం వెలగపూడి లోని సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మంత్రిని కలిశారు. చాలా ఏళ్ల నుంచి వసతి గృహాల్లో ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నామని తమను ఆప్కోస్ లో చేర్చాలని మంత్రిని విన్నవించారు. ఈ విషయంపై మంత్రి వెంటనే సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ తో ఫోన్ లో మాట్లాడారు. పలువురు బీసీ సంఘం ప్రతినిధులు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఏపీ స్టడీ సర్కిల్ సెంటర్లలో ఉచితంగా డీఎస్సీ శిక్షణ ఇప్పించాలని మంత్రిని కోరారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న పలువురు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలని మంత్రిని కోరారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించారు. గత మూడు రోజులుగా మంత్రి వివిధ సమస్యలపై వరుసగా ఫిర్యాదులు, వినతులు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా వీటిని పరిశీలించిన తరువాత పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేసారు .ప్రజలు ఎటువంటి సమస్యలున్నా తనను కలుసుకుంటే తగిన చర్యలు తీసుకునే దిశలో స్పందిస్తానన్నారు. సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాల పనితీరు మెరుగు పరుస్తామన్నారు. ఆశ్రమ పాఠశాలల నిర్వహణ, తరంశాలపై దృష్టిపెట్టినట్లు మంత్రి డా.డోలా శ్రీబాల వీరంజనేయ స్వామి స్పష్టం చేసారు. ఎస్ఎఫ్ఐ విద్యార్దులు గత 10 నెలలుగా ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్దుల మెస్ చార్జీటు విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. మెస్ చార్జీలు పెంపు చేయాలని కోరారు. వసతిగృహాల్లోని బాలికలకు శానిటరీ నాప్‌కిన్స్ ఇవ్వాలన్నారు. ప్రతి నెలా హాస్టల్స్‌లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. సాంఘికసంక్షేమ ఆశ్రమ పాఠశాలల ఉద్యోగుల సంఘం నాయకులు తమ సమస్యలపై మంత్రికి వినతి పత్రం సమర్పించారు.



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న మంత్రి డా.డోలా శ్రీబాల వీరంజనేయ స్వామి

## ఆగస్టు 15 నాటికి మోరంపూడి ఫ్లైఓవర్ అందుబాటులోకి తీసుకురానున్నాం!

### - ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 10, ప్రభాతవార్త :** ప్రజా ప్రయోజనాల దృష్ట్యా నిరంతరం రద్దీ ప్రదేశమైన మోరంపూడి జంక్షన్ వద్ద నిర్మిస్తున్న మోరంపూడి ఫ్లైఓవర్‌ను ఆగస్టు 15 నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నామని పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. బుధవారం ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎంపి మాగంటి మురళీమోహన్‌తో కలిసి మోరంపూడి ఫ్లైఓవర్, సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపి పురందేశ్వరి మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమిస్తూ ప్రమాదాలను నియంత్రించే విధంగా జాతీయ రహదారి మోరంపూడి జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆగస్టు 15 నాటికి ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందన్నారు. జాతీయ రహదారి 216 పైన 1.42 కిలోమీటర్ల నిడివితో నాలుగు లైన్ల ఫ్లైఓవర్‌ను గతంలో 60 కోట్లు అంచనా వ్యయంతో ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రస్తుతం సర్వీస్ రోడ్డు స్థల సేకరణ, ప్రాజెక్టుకు సంబంధించి ఇతర అభివృద్ధికి గానూ సుమారు రూ.100 కోట్ల రూపాయల కేంద్రం నిధులు ఖరుచ చేసున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేసి తమకు సమర్పించాలని జాతీయ రహదారి ప్రాజెక్టు డైరెక్టర్ డి.సురేంద్రనాధ్‌కు సూచించారు. ఆగస్టు 15 నాటికి ఫ్లైఓవర్ ప్రజా వినియోగార్థం పూర్తిస్థాయిలోకి తేవటమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. రాజమహేంద్రవరం నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మోరంపూడి ఫ్లైఓవర్ గతంలో తమ ప్రభుత్వ హాయాంలోనే రూ.60 కోట్ల రూపాయల నిధులతో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. తదుపరి జాప్యం కారణంగా నత్తనడకన సాగిందన్నారు.

## టిటిడి సిబ్బంది నిజాయితీ

### - భక్తురాలి బంగారు గొలుసు అప్పగింత



**తిరుమల,జులై 10ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థమ్ ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన భక్తురాలి కుటుంబం గదిలో మరచిపోయిన తాళిబొట్టు బంగారు గొలుసును తిరిగి టిటిడి వసతికల్పనవిభాగం సిబ్బంది నిజాయితీతో అప్పగించారు. ఈ సంఘటన బుధవారం జరిగింది. ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన పి.వెంకటపవన్ తిరుమ లేశుని దర్శనార్థమ్ మంగళవారం తిరుపతికి వచ్చారు. తిరుపతిలోని శ్రీనివాసం వసతి సముదాయం బి-408లో గదిని అద్దెకు తీసుకున్నారు. బుధవారం ఉదయం తిరుమలకు దర్శనానికి రావడానికి గదిని హడావిడిగా ఖాళీచేసి బయటకు వచ్చారు. గది తాళాలను అక్కడి వసతికల్పన విభాగం సిబ్బందికి అప్పగించారు. ఆ తరువాత వెంకటపవన్ కుటుంబం తిరుమలకుచేరుకున్నారు. ఆలయం లోనికి వెళ్ళేముందు తాళిబొట్టు బంగారు గోలుసు కనిపించలేదు. అప్పటికే శ్రీనివాసంలో గదిని శుభ్రం చేసేందుకు వచ్చిన సిబ్బంది మంచంపై ఉన్న 5లక్షల రూపాయలు విలువైన బంగారుతాళిబొట్టు గొలుసు, నల్లపూసల గొలుసు మొత్తం 60గ్రాముల విలువైన వాటిని గుర్తించారు. దీన్ని శ్రీనివాసం అధికారులు వెంటనే తిరుమలకు సమాచారం అందించారు. భక్తుల ఫోన్‌కు తెలియజేయడంతో దర్శనానంతరం తిరుపతికి చేరుకుని బంగారు గొలుసులను తీసుకున్నారు. టిటిడి సిబ్బంది నిజాయితీని భక్తుల కుటుంబం అభినం దిం చింది. స్వామివాయి దయతో పోగొట్టుకున్న బం గారు నగలు తిరిగి చేరాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## తిరుమల సమాచారం

### 166 శ్లోకాలతో అయోధ్యకాండ అఖండపారాయణం



**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** లోక కల్యాణం కోసం సాక్షాత్తు కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై బుధవారం ఉదయం జరిగిన 12వ విడత అయోధ్య అఖండపారాయణం166 శ్లోకాలు నిరంతరాయంగా పండితులు పఠించారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు సాగిన ఈ అఖండపారాయణంలో 45వ సర్గనుండి 49వసర్గ వరకు 141 శ్లోకాలు, యోగ వాశిష్టం, ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు ఆద్యంతం భక్తిభావాన్ని చాటింది. వేదపండితులు అఖండపారాయణం చేయగా పలువురు భక్తులు భక్తితో వారిని అనుసరించి శ్లోక పారాయణంతో తిరుమల మరింత ఆధ్యాత్మికత ఉట్టిపడింది.

తిరుమలగిరులు బుధవారం ఉదయం రామనామంతో ప్రతిధ్వనించాయి.

ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం పండితులు రామానుజా చార్యులు, అనంత గోపాలకృష్ణ, డాక్టర్ మారుతి శ్లోక అఖండపారాయణం చేశారు.

## విద్యావల్లభ తీర్థస్వామికి పెద్దమర్యాద



**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** చాతుర్మాసదీక్షలో భాగంగా కలియుగప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకునేందుకు తిరుమలకు వచ్చిన ఉడిపి కనియూరు మఠం పీఠాధిపతి విద్యావల్లభతీర్థస్వామికి టిటిడి ఆలయ అధికారులు పెద్దమర్యాదతో స్వాగతం పలికారు. ఉదయం ఆలయం ఎదురుగా ఉన్న రావిచెట్టు వద్దనుండి మంగళవాయిద్యాల నడుమ ఆలయం మహద్వారం వద్దకు టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయఅర్చకులు స్వాగతం పలికి ఆలయంలోపలకు తీసుకెళ్ళారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన స్వామి అనంతరం శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సాంకేతిక పద్ధతిలో నాణ్యమైన అన్నప్రసాదాలు

### - ఆకస్మిక తనిఖీల్లో టిటిడి ఇఒ శ్యామలరావు


**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** గోవింద నామంతో తమ మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమలకు వస్తున్న భక్తులకు శాస్త్ర సాంకేతిక పద్ధతిలో నాణ్యమైన అన్నప్రసాదాలు తయారీ చేసి అందిస్తున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు సంతృప్తి వ్యక్తంచేశారు. ఇందుకోసం అన్నప్రసాదం భవనంలో 10,15ఏళ్ళ క్రిందటి తయారీ యంత్రాలను మార్చి కొత్తయంత్రాలను ఏర్పాటు చేయడం, పెరిగిన భక్తుల సంఖ్యకు అనుగుణంగా మార్పులు చేయడంతో కొంతవరకు అన్నప్రసాదాల నాణ్యత పెరిగిందని అన్నారు. టిటిడి ఇఒగా గతనెల 14వతేదీ బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు సామాన్యభక్తులు దర్శనానికి వచ్చే అదనపు క్యూలైన్లు, అన్నప్రసాదంపై ఆయన తొలిప్రాధాన్యతగా దృష్టి పెట్టారు. కేవలం 25రోజుల వ్యవధిలోనే తిరుమలలో ఏళ్ళతరబడి నడుపుతున్న ఉచిత అన్నప్రసాదాల నాణ్యతను మరింత పెంచి భక్తులకు సంతోషం కలిగించడంతో ఆయన ఒకింత ఆనందం వ్యక్తం చేశారు. అన్నప్రసాదం భవనాన్ని, తయారీ వంటశాలను, అన్నప్రసాదాలను బుధవారం మధ్యాహ్నం ఇఒ ఆకస్మికంగా తనిఖీ చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రితో కలసి చేపట్టిన తనిఖీల్లో అన్నప్రసాదాలను స్వయంగా రుచి చూశారు. స్వీకరించి పెరిగిన నాణ్యతతో కొంత సంతోషం చెందారు. అన్నప్రసాద భవనంలో అధునాతనమైన శాస్త్ర సాంకేతిక పద్ధతిలో కూరగాయలు, ముడిసరుకుల నిల్వ, పారిశుధ్యం ,ఆహారపదార్థాల తనిఖీకి నిపుణులైన అధికారులను నియమించడం, పెరిగిన భక్తుల సంఖ్యకు అనుగుణంగా మార్పులు చేయవలసిన అవసరం ఉందని గుర్తించారు. అన్నప్రసాద విభాగంలో పనిచేస్తున్న సిబ్బందిని పెంచనున్నట్లు ఇఒ తెలిపారు. మరింత నాణ్యత పెంచేందుకు దేశంలోని ప్రముఖ చెఫ్‌లు, క్యాటరింగ్ నిపుణులతో ఏర్పాటుచేసిన కమిటీ నివేదిక సమర్పించడం, తగ్గట్లు టిటిడి ఉద్యోగులు కూడా చాలా బాగా సేవలందిస్తున్నారని ఇఒ అభినందించారు. టిటిడి తిరుమల అన్నప్రసాద ట్రస్ట్‌కు 1,800 కోట్ల రూపాయులు వరకునిధులు విరాళాల రూపంలో ఉన్నాయి. ఈ విరాళాల డిపాజిట్‌లపై వచ్చే వడ్డీతోనే నిత్యం తిరుమలలో లక్షమందికిపైగా భక్తులకు నాణ్యతగా అన్నప్రసాదం వడ్డిస్తున్నారు.



## టిక్కెట్ ధరలతో ప్రేక్షకులను సినిమాకు తీసుకురావడమే పెద్ద సవాల్

### సామాజిక బాద్యతతో పనిచేయాలి:సినీనిర్మాత సురేష్‌బాబు

**తిరు మల, జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** సినిమా టిక్కెట్ ధర పెంపుపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, సినీనటుడు పవన్‌కల్యాణ్ సానుకూలంగా స్పందించారని, టిక్కెట్ల ధరకంటే ప్రేక్షకులను సినిమాకు తీసుకురావడమే మా ముందున్న పెద్ద సవాల్ అని సినీనిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు అన్నారు. సామిజిక బాద్యతతో తీసే శంకర్ చిత్రాల తరహాలోనే ప్రతి ఒక్కరూ సమాజం కోసం బాద్యతగా పనిచేయాలని ఆయన హితవు పలికారు. శంకర్ దర్శకత్వం వహించిన భారతీయుడు 2 చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నామన్నారు. ఈ చిత్రం సమాజంలో మంచిచెడులు తెలిపేలా ఉంటుందన్నారు. బుధవారం ఉదయం అనుచరులతో కలసి తిరుమలకు చేరుకున్న సురేష్‌బాబు ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.



వార్త

గతం చూసి గర్వించడం తప్పు ప్రస్తుతాన్ని అధ్యయనం చేయడం అవసరం.

-కుందుర్తి

# రాబడి కోసం భద్రతకు నీళ్లు!

దేశంలో రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. ఇంటి నుంచి బయటికి వెళ్లినమనిషి క్షేమంగా ఇంటికి వచ్చేది గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. ఏ నిమిషానికి ఏమి జరుగునో అన్నట్టు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలుపోతాయో అన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అన్నెంపున్నెం ఎరుగని వేలాదిమంది అమాయకులు ఈ రోడ్డుప్రమాదానికి బలైపోతున్నారు. ఒకరిద్దరు కాదు, ఒకరోజు రెండు రోజులు కాదు యేటా వేలాది మంది అసువులు బాస్తున్నారు. లక్షలాదిమంది అంగ వికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గుతుంటే భారత్‌లో మాత్రం పెరిగిపోతున్నాయి. విశ్వవ్యాప్తంగా రహదారి భద్రతకు సంబంధించి ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక విడుదల చేసింది.ఆ నివేదిక ప్రకారం 2010-21 మధ్య కాలంలో ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల మరణాలు ఐదుశాతం మేర తగ్గాయి. ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం ఉన్న 108దేశాల్లో రహదారి దుర్ఘటన మరణాలు తగ్గుముఖంపడితే అదే కాలానికి భారత్‌లో మాత్రం పదిహేను శాతానికి ఎగబాకాయి. తాజాగా బుధవారం తెల్లవారు జామున లక్నో ఆగ్రాఎక్స్‌ప్రెస్ రహదారిపై జరిగిన ప్రమాదంలో పద్దెనిమిది మంది సంఘటనాస్థలంలోనే మరణించగా మరో పంతొమ్మిదిమందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. బీహార్‌లోని సీతామర్హి నుంచి ఢిల్లీవెళ్తున్న స్లీపర్‌బస్ యుపిలోని ఉన్నావో వద్ద పాలట్యాంకర్‌ను ఢీ కొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నది.అక్కడే కాదు నిత్యం దేశంలో ప్రమాదాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. కేంద్ర రోడ్డు రవాణా హైవేల మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం 2022లో దేశవ్యాప్తంగా నాలుగులక్షల అరవైవేల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోగా లక్షాఅరవైవేల మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నాలుగులక్షల నలభైవేల మందికిపైగా క్షతగాత్రులయ్యారు. అంతకుముందు 2021 సంవత్సరంతోపోలిస్తే 2022లో రోడ్డు ప్రమాదాలు దాదాపు పన్నెండు శాతం, మరణాలు 9.4శాతం పెరిగాయి. క్షతగాత్రుల సంఖ్య పదిహేను శాతం అధికమైంది. కేంద్ర నివేదిక ప్రకారం భారత్‌లో సరాసరి ప్రతిరోజూ పన్నెండువందలకుపైగా రహదారి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వాటిలో నాలుగువందల అరవై మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. 2023లో 33శాతం రహదారి దుర్ఘటనలు జాతీయ రహదారిపైనే చోటు చేసుకున్నాయి. వాటిపైనే మరణాలు ముప్పైఆరుశాతానికి చేరుకున్నాయి. 2022లో డెబ్బైశాతం రహదారి ప్రమాదాలకు, వాటిలో డెబ్బైఐదు శాతం వ్యక్తుల మరణాలకు మితిమీరిన వేగమే కారణమని స్పష్టమైంది. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, వీటన్నింటిని మించి మద్యం సేవించి డ్రగ్స్ తీసుకొని వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారిలో అరవై శాతానికిపైగా పద్దెనిమిది నుంచి ముప్పై యేళ్ల మధ్య వయసున్న ఉన్నవారే. దీనివల్ల దేశం విలువైన మానవ వనరులను కోల్పోతున్నది.ఇక రోడ్లల్లో తేలిన గుంతల కారణంగా కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. 2018-20 మధ్యకాలంలో ఈ గుంతల కారణంగా ఐదున్నరవేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతోపోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదిలిన వారెందరో ఉన్నారు.అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైన ప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ప్రాణనష్టమే కాదు ఆర్థికంగా భారీ నష్టం జరుగుతున్నది. ఇది దేశ జిడిపిలో 1.3 శాతమని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇక సంపాదన చేస్తున్న భర్తో, చేతికి అందివస్తున్న కుమారులనో కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఇలా ఒకటి రెండు కుటుంబాలుకాదు. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధినపడుతున్నాయి. వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఆ కుటుంబ సభ్యుల విషాద గాధలు వింటుంటే ద్రవించని హృదయం ఉండదు. ఈ ప్రమాదాలలో ఇంత పెద్దఎత్తున మరణించిన,మరణిస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. అలాని చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి రోడ్‌సేఫ్టీ ఆథారిటీ ఏర్పాటు చేశారు. నెలనెలా జీతభత్యాలు చెల్లిస్తున్నారు. కానీ సిబ్బందిని నియమించకపోవడంతో దశాబ్దాల తరబడి తెలుగురాష్ట్రాల్లో రెండు రోడ్ సేఫ్టీ ఆథారిటీలు పనిలేకుండా కాలం గడుపుతున్నాయి. మద్యం వాడకం ఈ ప్రమాదాలను బాగా పెంచుతున్నది. ఆదా యంకోసం రహదారుల వెంట ఎక్కడపడితే అక్కడ షాపు లు పెట్టిమద్యం అమ్మిస్తున్నారు. మద్యం ద్వారా జరుగు తున్న ఈ అనర్థాన్ని పాలకులు గుర్తించడంలేదు. గుర్తించి నా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలను లెక్కల్లోకి తీసుకోవడం లేదు. ఫలితంగా లక్ష లాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కళ్లుతెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో లేక అలక్ష్యంతోనో మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. కొన్ని పాశ్చాత్య దేశాల్లో లాగా మరణాలకు కారణమైన వాహనచోదకులకు జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి.

> చీకట్లోనే నక్షత్రాలు కనబడతాయి, అలాగే కష్టాల్లోనే సత్యాలు గోచరమవుతాయి.
>
> శంకరాచార్యులు



> ఏ పని అయినా తరచూ చేస్తూంటేనే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.
>
> ఎడ్వర్డ్స్



## ప్రజావాక్కు



### జీవో 117ను రద్దు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జులైనెల 15న రాష్ట్రంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు చేయనున్నట్లు తెలుస్తోంది.ప్రాథమిక సమాచారంప్రకారం 9763 మంది ఉపాధ్యాయులు అన్ని విభాగాల్లో మిగులుగా ఉన్నట్లు అంచనా వేశారు. గత ప్రభుత్వం జీఓ 117అమలు చేయడం, స్కూళ్ల విలీనంతో మిగులుఉపాధ్యాయులు ఉన్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుత ప్రభుత్వం 117 జీవో మీద ఎటువంటి నిర్ణయం ప్రకటించలేదు. ప్రస్తుత విద్యాశాఖా మంత్రి 117 జీవోపై ఎన్నికల ముందు ఇచ్చిన మాట మారవకూడదని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. పాఠశాలలవిలీనం రద్దునిర్ణయంతీసుకోకుండానే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. విద్యాసంవత్సరం మొదలైన తరుణంలో ఇప్పుడే సరైన నిర్ణయం చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### కేసుల పురోగతి ఎక్కడ?

మూడు సంవత్సరాల క్రితం జరిగిన తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికలో జరిగిన అవకతవకలపై ఫిర్యాదు చేయడంతో పలు అవకతవకలు వెలుగు చూడటం,కొంత మంది బాధ్యులను గుర్తించడం జరిగింది. అయితే దర్యాప్తు అసంపూర్తిగా జరగడం, అసలు సూత్రధారులను గుర్తించకుండానే విషయం మరుగున పడిపోయింది. ఆపైన తాజాగా జరిగిన ఎన్నికల సందర్భంలో కూడా ఓటర్ల నమోదు, తొలగింపు జాబితాల తయారీలో అనేక అక్రమాలు వెలుగు చూడటం, కేసులు నమోదు కావడంచూశాం. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు విధినిర్వహణలో పాలకపార్టీకి వెన్నుదన్నుగా నిలవడం, దీనిపై ఎన్నికల సంఘానికి పలు ఫిర్యాదులు చేయడం జరిగింది. ఇప్పటికైనా ఎన్నికల సంఘం పూర్తి స్థాయి విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కారుణ్య నియామకాలు ఇవ్వండి

ఆదర్శపాఠశాలలోని రెగ్యులర్ సర్వీస్ నిర్వహిస్తూ మరణించిన టీచింగ్‌సిబ్బందికి కారుణ్యనియామకాలు అమలు కోసం ఒక విధానాన్ని ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ అడాప్ట్ చేసుకొని, అర్హత గల కుటుంబాల్లో ఒకరికి కారుణ్యనియామకం ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలి.

-బి.సురేష్, విజయవాడ

### సంకీర్ణాలే నేటి ట్రెండ్

ఫ్రాన్స్ పార్లమెంటు ఎన్నికల్లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు జరిగేలా ఫలితాలువచ్చాయి.ఏఒక్కపార్టీకి పూర్తి మెజారిటీ రాలేదు. యూరోపియన్ యూనియన్‌కి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఫ్రాన్స్‌లో జనాదరణ కలిగిన లీపెన్ సారథ్యంలో నడుస్తున్న మితవాద పార్టీ మంచి ఫలితాలురాబట్టింది. పార్లమెంటు ఎన్నికల్లోకూడా అవేఫలితాలు పునరావృతమైతే ఇబ్బందిఅని భావించి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రన్ ముందస్తు ఎన్నికలకు పచ్చజెండా ఊపారు. తన పార్టీ బలం పెరిగి తన అధికారానికి స్థిరత్వం వస్తుందన్న ఆశతో. అయితే అలా జరగలేదు. అలా అని మితవాద పార్టీల గ్రూపు కూడా సానుకూల ఫలితాలు పొందలేదు. మొదటి విడతలో మితవాద పార్టీల గ్రూపు ముందంజ వేయడం గమనించి వామపక్షాలు జాగ్రత్తపడ్డాయి. మితవాద పార్టీల వ్యతిరేక ఓటు చీలకుండా ఎక్కడికక్కడ సర్దుబాట్లు చేసుకుని తమ అంతర్గత వ్యవహారాల్ని చక్కబెట్టుకుని ఏకతాటిపై వచ్చాయి.ఫలితంగావామపక్షాలగ్రూపుఎన్నికల్లోపైచేయి సాధించింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### అగ్రిగోల్డ్ సమస్యను పరిష్కరించాలి

మన రాష్ట్రంలోనూ తెలంగాణాలోనూ అనేకవేలమంది సహారా, అగ్రిగోల్డ్ సంస్థల్లో వెయ్యిరూపాయల నుండి లక్షల్లో అనేక మంది నగదు పొదుపు చేసుకొని సొమ్ము మెచూరిటీ సమయం దాటిపోయినా అందక నానాఅవస్థలు పడుతున్నారు. ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకున్నారు. అయినా ఏవేవో అభ్యంతరాలు నిబంధనలు పెడుతున్నారు.10వేల రూపాయల లోపు అమౌంట్ దాచుకున్న వారికి అమౌంట్ ఇస్తున్నారని అంటున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని సహారా, అగ్రిగోల్డ్ సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలి.

-శీరాపు శ్రీనివాసరావు, దాసన్నపేట, విజయనగరం

### వికలాంగులకు ప్రాధాన్యత కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో 9210 బోధన సిబ్బందిని ఈ వారంలో నియమించనున్నది. నియామకాలలో వికలాంగులు కోరుకున్న ప్రాంతాలకు ప్రాధాన్యత కల్పించాలి. 2016 వికలాంగుల చట్టం ప్రకారం ప్రాధాన్యత కల్పించాలి. రవాణా సౌకర్యం, వైద్యం, నివాస సౌకర్యం, పిల్లల చదువుల విషయంలో వికలాంగులకు గురుకులాలలో కోరుకున్న ప్రాంతాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలి. ఆ తర్వాత మహిళలకు ఇతరులకు అవకాశం కల్పించాలి..

-రాపాక రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# జనాభా నియంత్రణపై అవగాహన అవసరం

**పర్యావరణ నిపుణుల ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతే ఆ పనిని సమూలంగా చేపడుతుంది.భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది. కనుక జనాభా నియంత్రణ మనఅందరి కర్తవ్యం.జనాభా పెరుగుదలవల్ల కలిగేనష్టాలు,ఆర్థికంగా కుంగిపోవడం,నిరక్షరాస్యత, అవసరాలు తీరకపోవడం, భూమిపైస్థలం సరిపోకపోవడంలాంటి సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈవిషయాలపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించి వాళ్లే వలంటరీగాకుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించాలి. ఈ రకంగా ఎవరికివారు జనాభా నియంత్రణకు పూనుకున్నట్లయితే భూమాత భారాన్ని కాస్తయినా తగ్గించిన వారమవుతాం.**



రామ కిష్టయ్య సంగనభట్ల

నిర్ణీత ప్రాంతంలో నివసించే ఒకే జాతికి చెందిన జీవుల సమూహమే జనాభా. ఒక నిర్ణీత కాల వ్యవధిలో జనాభాలో వచ్చేజననాల సంఖ్యను జనన రేటు అంటారు. ఇందులో సమగ్ర జనన రేటు, విశిష్ట జనన రేటు,శక్యర్థ జనన రేటు, జీవావరణ జనన రేటు అనే వివిధ లెక్కింపు విధానాలున్నాయి. అలాగే మరణాల రేటులో సమగ్ర, విశిష్ట, శక్యర్థ, జీవావరణ మరణ రేట్లుఉంటాయి. మరణాల రేటు కంటే జననాల రేటు ఎక్కువగా ఉన్నప్పుడే ఆ జనాభా పరిమాణం పెరుగుతుంది. రోజురోజుకు పెరిగిపోతున్నజనాభా, తద్వారా తలెత్తే దుష్పరిణామాలను వివరించేందుకు, సమస్యలపై అవగాహన కలిగించేందుకుయేటా జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదల, తగ్గుదలకు సంబంధించిన విషయాలపై ప్రజలలో చైతన్యం కలిగించడానికి ఐక్యరాజ్యసమితి 1989లో దీనిని ప్రారంభించింది. 11.07.1987, జన్మించిన ఒక శిశువుతో ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరింది. ఆరోజునే ప్రపంచ జనాభా దినంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. 1989 నుండి జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 40 శాతం మూడవ ప్రపంచ దేశాలైన ఇండియా, చైనాలలోనే ఉన్నారు. ప్రపంచ జనాభా ప్రతి సంవత్సరం 9కోట్ల 20 లక్షలు అదనంగా పెరుగుతోంది. క్రీస్తు శకం వెయ్యివ శతాబ్దంలో ప్రపంచ జనాభా కేవలం 40 కోట్లు మాత్రమే. 1850లలో మొదటిసారి జనాభా వందకోట్లను దాటింది. అక్కడి నుంచి కేవలం 150 యేళ్ల కాలంలోనే 650 కోట్లను దాటేసింది. వచ్చేయాభై యేళ్లలో 900 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 2024కల్లా భారత్,చైనాల జనాభా 1.44 బిలియన్లుగా ఉంటుంది. అప్పటికే చైనా జనాభాను మించుతుంది.భారత దేశంలో 1872నుంచి 2011 వరకు మొత్తం 15 పర్యాయాలు జనగణన చేశారు. 2011లో 15వ సారి 28 రాష్ట్రాలు, 7కేంద్రపాలిత ప్రాంతాల్లో జనగణన నిర్వహించారు.అప్పటికి తెలంగాణ ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌లో భాగంగాఉంది. భారతదేశంలో తెలంగాణ 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాతజనగణన ఒక్కసారికూడా చేపట్టలేదు.2011 గణాంకాల ప్రకారం భారతదేశ జనాభా1,21,05,69,573. తెలంగాణ రాష్ట్రజనాభా 3,51,93,978. తెలంగాణ ప్రస్తుత జనాభా 3,50,03,674. ఖమ్మం జిల్లాలో 327 గ్రామాలను (ఏడు మండలాలు) ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. 2001-11లో భారతదేశ జనాభా వృద్ధిరేటు 17.7 శాతం. రాష్ట్రంలో 2001-11 మధ్యకాలంలో జనాభా వృద్ధిరేటు 13.58 శాతం. 2011 లెక్కల ప్రకారం భారత్‌లో సగటు పట్టణ జనాభా శాతం 31.2ఉండగా,రాష్ట్రంలో పట్టణ జనాభా శాతం 38.67గా ఉంది. అంటే రాష్ట్ర పట్టణ జనాభా జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నట్లు గమనించవచ్చు. రాష్ట్రంలో గ్రామీణ జనాభా ప్రస్తుతం 213.95 లక్షల మంది. రాష్ట్ర మొత్తం జనాభాలో గ్రామీణ జనాభా వాటా ప్రస్తుతం61.12 శాతం.2020 మార్చి నాటికిప్రపంచ జనాభా 7.8 బిలియన్లకు చేరినట్లు అంచనా. 2023వరకు 8బిలియన్లకు, 2037వరకు 9, 2055 వరకు 10బిలియన్లకు చేరనున్నట్లు అంచనా. యునైటెడ్ నేషన్స్ డేటాప్రకారం 2020 జులై 9నాటికి భారత జనాభా 1,380,270,828 ఉన్నట్లు అంచనా. అంటే ప్రపంచ జనాభాలో ఇది 17.7 శాతం పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలకపాత్ర పోషిస్తున్నట్లు ఈ సందర్భంగా ఐక్యరాజ్య



సమితి అభిప్రాయపడింది. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్,పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలువచ్చే 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం శాతాన్ని ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. ప్రపంచ జనాభా మొత్తంగా అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోతోంది. అవసరాలు తీర్చే వనరులు ఆ స్థాయిని అందుకోలేకపోతున్నాయి. ఆశలు, ఆకాంక్షలు అపరిమితం అయిపోతున్నాయి. తీర్చగలిగే సంపద, సేవలు, సరుకులు అంతరించిపోతున్నాయి.పర్యవసానం జనవిస్ఫోటనం.ప్రజలు భూమికి భారమై శాపమైపోతున్నారు. కనుకనే దేశాల మధ్య జల,జన యుద్ధాలు, ఆధిపత్య పోరాటాలు,భూమి, సహజ సంపదలను దోచుకోవడాలు, దాచుకోవడాలు జరుగుతున్నాయి. జనాభా పెరుగుదల ఆహార పదార్థాల ఉత్పత్తి పెరుగుదల కంటే చాలాఎక్కువగా ఉంటోంది. అందువల్ల డిమాండ్ అధికంగా పెరిగి సప్లయ్ తగ్గుముఖం పట్టడంతో ధరలు పెరిగిపోతున్నాయి. డిమాండ్, సప్లయిల మధ్యఅగాధం పెరిగిపోతోంది. పర్యవసానంగా ఉన్నవాడు కొనుక్కోగలుగుతున్నాడు. లేనివాడు ఆకిలికి గురవుతున్నాడు. కనుక ప్రపంచంలో అనేకచోట్ల ఆకలి చావులు సంభవిస్తున్నాయి. ఆఫ్రికా దేశాలలో సంభవించే లక్షల ఆకలిచావులే దీనికి సాక్షిభూతాలు. ప్రకృతి వనరులకు సహజ సంపదలకు, జల, భూ వనరులకు ఒక పరిమితి ఉంది. అవి ఒక పరిమితికి మించని జనాభా అవసరాలకు మాత్రమే ఉపకరించబడతాయి. ఆ పరిమితికి మించి జనాభా ఉంటే నిరుపయోగస్థాయికి చేరుకుంటాయి. పైగా మితిమీరిన సేద్యం, వినియోగం, దుర్వినియోగం వలన భూసారం తగ్గి తరుగుదల కాలుష్యం చోటు చేసుకుంటాయి. సంపదలు సరిపోవు. పనికిరావు. ఆపైన దారిద్ర్యం, ప్రకృతి వైపరీత్యాలతోపాటు ఒకరినొకరు దోచుకోవడాలు, మోసాలు, దౌర్జన్యాలు దొంగతనాలు చోటు చేసుకుంటాయి. సమాజం అదుపు తప్పుతుంది. మనదేశం జనాభా పెరుగుదల ఇదేరీతిలో కొనసాగితే 2025నాటికల్లా భారత్ చైనాను అధిగమించి ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించింది. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు, జనస్థిరీకరణ, నియంత్రణకు పూనుకోకుంటే ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యం,కరవు రక్కసులు పడగలు విప్పడం అనివార్యం అనడంలో సందేహంఅక్కరలేదు. ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మనదేశమే. 1950లోనే కుటుంబ నియంత్రణ కొరకై నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చు చేసింది. కారణాలు ఏవైనా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయాయి. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రాకపోవడం, ప్రభుత్వ పథకాలలో అవకతవకలు, పారదర్శకత లోపించడం, మూఢనమ్మకాలు, అవిద్య, స్త్రీసాధికారత లేకపోవడం లాంటివి అవరోధాలైనాయి. అయినా భారత్‌లో జనాభా నియంత్రణ పథకం అమలువల్ల మన ఆర్థికరంగానికి అనుగుణంగా అన్ని కోణాలలో తీర్చిదిద్దడం, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం, జనజీవన శైలిని ప్రమాణాలను వృద్ధిపర్చడం జరిగింది. ఈ భూమ్మీద వందకోట్ల మందికి పౌష్టికాహారం దొరకడం లేదు. 40 కోట్ల మందికి ఆహారం దొరకడం లేదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని అధిక జనాభా గల దేశాలు తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలి.ప్రజలు మూఢనమ్మకాలను వీడి, కులాలకు, మతాలకు అతీతంగా కుటుంబ నియంత్రణ పథకాలను ఆచరించాలి.మహిళా సాధికారిత పెంచాలి. స్త్రీ విద్యను ప్రోత్సహించాలి. స్త్రీ విద్యావంతురాలైతే సమాజం ఉన్నతస్థాయికి చేరడం ఖాయమని గ్రహించాలి. జనాభాను అదుపు చేసి విద్యావ్యాప్తి చేసి ప్రతి ఒక్కరు మానవ వనరుగా మారిన రోజున దేశభ్యుదయానికి ఎన్నో మార్గాలున్నాయి అనడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. జనస్థిరీకరణ, నియంత్రణ, ప్రస్తుత ఆర్థిక రంగానికి అనుసంధానం చేస్తే జన జీవనజ్యోతి దేదీప్యమానంగా వెలుగుతుంది. భూమాత భారంతగ్గుతుంది. పర్యావరణ నిపుణుల ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతే ఆ పనిని సమూలంగా చేపడుతుంది.భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది. కనుక జనాభా నియంత్రణ మన అందరి కర్తవ్యం. జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు, ఆర్థికంగా కుంగిపోవడం, నిరక్షరాస్యత, అవసరాలు తీరకపోవడం, భూమిపై స్థలం సరిపోకపోవడం లాంటి సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈ విషయాలపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించి, వాళ్లే వలంటరీగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించాలి. ఈ రకంగా ఎవరికి వారు జనాభా నియంత్రణకు పూనుకున్నట్లయితే భూమాత భారాన్ని కాస్తయినా తగ్గించిన వారవుతాం. ●

# పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలయ్యేనా?

జంగిటి వెంకటేష్

సుప్రీంకోర్టును ఆశ్రయించడం ద్వారా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడాన్ని అడ్డుకునేందుకు కెసిఆర్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించేఅవకాశాలు కనిపించడంలేదు. సుప్రీంకోర్టు ఆదేశాలుఏంటి?ఫిరాయింపుల చట్టం ఏం చెబుతోంది అనే అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్‌లో చేరిన సొంత పార్టీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించేందుకు ఓవైపు అసెంబ్లీ స్పీకర్‌కు వినతి పత్రాలు ఇస్తూనే మరోవైపు హైకోర్టును, సుప్రీంకోర్టును ఆశ్ర యించి ఫిరాయింపులను అడ్డుకోవాలని మాజీ సిఎం కెసిఆర్ పావులు కదుపుతున్నారు. ఎమ్మెల్యేలపై వచ్చిన అనర్హత పిటిషన్‌పై మూడునెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలంటూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునే అస్త్రంగా చేసుకోవాలని బిఆర్ఎస్ భావిస్తోంది. 1985లో 52వ రాజ్యాంగ సవరణ చట్టంద్వారా రాజ్యాంగానికి 10వ షెడ్యూల్‌ను చేర్చి,దానిలో పార్టీఫిరాయింపుల నిరోధక చట్టాన్ని రూపొందించడం జరిగింది. ఆర్టికల్స్ 101,102,190,191ల్లో పార్టీ ఫిరాయింపుల నిరోధకచట్టం గురించి వివిధ అంశాలను చేర్చారు. ఈ చట్టం ప్రకారం సింగిల్‌గా ఎవరైనా ఎమ్మెల్యేలు సొంత పార్టీని వీడి మరో పార్టీలో చేరినప్పుడు అతనిపై అనర్హత వేటు వేసే అధికారం స్పీకర్‌కు ఉంటుంది. కానీ వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తెచ్చిన 91వ రాజ్యాంగ సవరణ చట్టం-2003 ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలోని ఆర్టికల్ 164(ఐఎ) ప్రకారం ఎవరైనా ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీని అనర్హుడిగా ప్రకటిస్తే ఆ సభ్యుడు ఆ సభా కాలంలో మంత్రి పదవిని చేపట్టడానికి అనర్హుడు. అయితే ఒక రాజకీయపార్టీ మరోపార్టీలో విలీనమైనప్పుడు ఆ పార్టీకి చెందిన సభ్యులకు ఈ చట్టం ప్రకారం అనర్హత వర్తించదు. ఓ రాజకీయ పార్టీకి చెందిన మొత్తం సభ్యుల్లో 2/3వ వంతు సభ్యులు వేరే పార్టీలోకి మారినప్పుడు వారికి కూడా ఈ చట్టం వర్తించదు. ఈచట్టం గురించి అవగాహన ఉండే గతం లో కెసిఆర్ కాంగ్రెస్ నుండి 19 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే వారిలో 12మందిని పార్టీలో చేర్చుకోవడం జరిగింది. 19లో 12మంది అంటే 2/3వ వంతు. సిఎల్పీని బిఆర్ఎస్ లో విలీనం చేశారు కాబట్టి ఆయా ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడలేదు.అయితే ప్రస్తుతం బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి ఒక్కరొక్కరుగా చేరుతుండడంతో వారిపై అనర్హతవేటు వేయించడం ద్వారా మిగిలిన వారిని పార్టీ మారకుండా అడ్డుకోవాలని కెసిఆర్ ప్రయత్నిస్తున్నారు. మంత్రివర్గాన్ని విస్తరించాలని భావిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి అంతలోపు బిఆర్ఎస్ నుండి 2/3వ వంతు మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొన్నటి ఉప ఎన్నికలో కంటోన్మెంట్‌కు కాంగ్రెస్ కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ సొంత బలం 64 సీట్లకు పెరిగింది. దీనికితోడు సిపిఐ నుండి ఒక సభ్యుడు, ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే లతో ఆ పార్టీ సభ్యుల సంఖ్య 71కి చేరింది. బిఆర్ఎస్‌కు 38 మంది సభ్యులు ఉండగా ఇందులో 26 మందిని చేర్చుకుంటే ఆ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసుకోవచ్చు. దీంతో సుప్రీంకోర్టు ఆదేశాల నుండి మినహాయింపు పొందే అవకాశం ఉంటుంది. మంత్రివర్గ విస్తరణలోపు లేదా అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లోపు మరో 20 మందిని పార్టీలో చేర్చుకునే దిశగా ప్రయత్నాలు సాగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ●

# కాలం ఉచ్చులో చిక్కుకున్న మావోలు!



వుప్పల నరసింహం సీనియర్ జర్నలిస్టు

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల కంచుకోటగా భావించే అబూజ్ మాడ్ అడవుల్లో వారికి తాజాగా మరో గట్టి ఎదురు దెబ్బతగిలింది. జులై2న జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 11 మంది మావోలు మరణించినట్లు బస్తర్ రేంజి ఐజి సుందర్‌రాజ్ మీడియాకు తెలిపారు. ఆధునిక ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్టు కూడా ఆయన చెప్పారు. ఇటీవల కాలంలో మావోల వెన్నెముక విరిగే రీతిలో అబూజ్‌మాడ్‌లో ఎదురుకాల్పులు జరగడం, పెద్దఎత్తున మావోల ప్రాణాలు పోవడం, ఆధునిక ఆయుధాలు, మందుగుండు ఇతర ఎలక్ట్రానిక్ సామాగ్రిని భద్రతాబలగాలు స్వాధీనం చేసుకోవడం సర్వసాధారణమైంది. వామపక్ష తీవ్రవాదాన్ని దగ్గరగా పరిశీలించే విశ్లేషకులకు, పరిశీలకులకు సైతం ఈ పరిణామాలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి.దేశంలో కాంగ్రెస్ పార్టీ కన్నా ఎక్కువ రాష్ట్రాల్లో తమ పార్టీ ప్రభావశీలంగా పనిచేస్తోందని, మధ్యభారతంలోని అరణ్యప్రాంతాల్లో తమ సమాంతర ప్రభుత్వం కొనసాగిస్తున్నామని, తమ జనతన సర్కార్‌కు అండగా ఆదివాసీలతో కూడిన పీపుల్స్‌లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పిఎల్‌జిఎ శక్తిమంతంగా పనిచేస్తోందని ఎన్నో 'విముక్తి ప్రాంతాలను' తాము పటిష్టపరిచి నూతన ప్రజాస్వామిక విప్లవంలో అంతర్భాగంగా గ్రామాలను, పట్టణాలను విముక్తిచేసే క్రమంలో ఉన్నామని మావోలు కొంతకాలం క్రితం గొప్పగా ఘనంగా చెప్పుకున్నారు. కాని ఇప్పుడు పరిస్థితి తిరగబడింది. వారివిశ్వాసం సన్నగిల్లింది. వారి చుట్టూ ఉన్న పరిస్థితులు అనూహ్యంగా మార్పుచెందాయి.దాన్నిపసిగట్టి సరైనరీతిలో స్పందించకపోవడంవల్ల వారి కలలునమ్మకాలు కల్లలవుతున్నాయి. అబూజ్‌మాడ్ కోట బీటలు వారుతోందా.ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మాడ్ అటవీ కొండ ప్రాంతంలోకి భారత భద్రతా బలగాలు రావని,రాలేవని, రావడానికి సాహసించలేవని, రావడానికి ప్రయత్నించినా అడుగడునా మందుపాతరలు అమర్చి ఉన్నందువల్ల మాడిమసైపోతారని తమ మిలీషియా క్షణక్షణం 'శత్రువు' జాడకనిపెడుతూసమాచారం అందిస్తుంటే విరుగుడుగా ఎత్తుగడలు వేసి చిత్తుచేసే గెరిల్లాయుద్ధతంత్రం తమవద్ద ఉందని దశాబ్దాలుగా ధీమా వ్యక్తం చేస్తూ చక్రం తిప్పుతున్న మావోలకు వర్తమానంలో వరుసగా ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. దశాబ్దాలుగా ఎన్నికల్ని బహిష్కరించాలన్న పిలుపుతో బలపడుతూ వస్తున్న మావోయిస్టులు 18వ లోక్‌సభ ఎన్నికల బహిష్కరణ పిలుపు వారికి మరణశాసనంగా మారుతుందనిఊహించలేకపోయారు. కేంద్రప్రభుత్వ ఎన్నికల్ని చాలా సీరియస్‌గా తీసుకుని, రాష్ట్రాలను అప్రమత్తం చేసి ఎట్టిపరిస్థితుల్లోనూ ఎన్నికల్ని విజయవంతం చేయాలన్న సంకల్పంతో ముందుకు కదలడంతో అంతకుముందే సంవత్సరాలుగా రూపొందించిన ప్రణాళిక, చేసిన కసరత్తు, సిఆర్‌పిఎఫ్ క్యాంపుల ఏర్పాటు, ఆదివాసీల రిక్రూట్‌మెంట్ వారికి సాయుధ శిక్షణతో ప్రత్యేక బెటాలియన్ల ఏర్పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెద్దఎత్తున సమకూర్చి సమస్తఅధికారాలిచ్చి, ప్రజాస్వామ్యాన్ని ఎన్నికల ప్రక్రియను కాపాడాలన్న లక్ష్యంతో ముందుకుసాగడంతో మావోలకు ఊపిరాడకుండా అయింది. పట్టువిడుపుల్లేకుండా అన్నివైపుల నుంచి నిరంతరం నిఘాతో, వామపక్షతీవ్రవాదాన్ని 'మావోయిజాన్ని' తుదముట్టించాలన్నహోంమంత్రి ఆదేశాలను ఏమాత్రం ఉపేక్షించకుండా గతంలో తమ సహచరులను కోల్పోయినట్టు. తాజాగాతిరిగి కోల్పోకుండా పకడ్బందీ వ్యూహం, ఎత్తుగడలతో, మావోల కదలికలు ఆనుపానులు, ఆలోచనల్ని నిశితంగా పరిశీలిస్తూ, శాస్త్రీయంగా విశ్లేషిస్తూ ఆయా జిల్లాల సాయుధ దళాలు, రిజర్వుపోలీసు, ఇతర కేంద్రబలగాల సహకారం, సమన్వయంతో వందల మంది జవాన్లు దట్టమైన దండకారణ్యంలో గాలింపు జరుపుతూ, కట్టడిచేస్తూ, మందుపాతరలను నిర్వీర్యం చేస్తూ, లక్ష్యం సాధించాలన్న పట్టుదలతో దూకుడుగా కదులుతుండటంతో మావోలకు వరుస పరాజయాలు ఎదురవుతున్నాయి. ఇలా దండకారణ్యమంతా వందలాది భద్రతా బలగాల క్యాంపులతో వేలాదిమంది సాయుధ సిబ్బంది నిరంతరం డేగకళ్లతో మావోల కార్యక్రమాల్ని కదలికల్ని పసిగడుతూఉంటే మావోయిస్టులు గతంలో మాదిరి సాహసించి, తెగింపుతో మెరుపుదాడులు నిర్వహించలేకపోతున్నారు. అందుకే గతంలో మాదిరి మెరుపుదాడులు మృగ్యమయ్యాయి. దండకారణ్యమంతా సాయుధ బలగాలతో, సాంకేతిక పరిజ్ఞానం, డ్రోన్లు, ఇతర సమాచార సేకరణ పరికరాలతో, మానవ నిఘా వనరులతో నిండిపోవడంతో అబూజ్‌మాడ్ కోటను కోబ్రా దళాలు,ఇతర బలగాలు బద్దలు కొట్టగలిగాయి. దాని ఫలితమే వరుస ఎన్‌కౌంటర్లు. ఒకప్పుడు ఎంతో ధీమాగా ఉన్న మావోల గుండె ధైర్యం సన్నగిల్లిందనడానికి అనేక దృష్టాంతాలు కనిపిస్తున్నాయి.కేవలం ఛత్తీస్‌గఢ్‌లోనే కాదు అటు జార్ఖండ్, బీహార్ తదితర ప్రాంతాల్లోనూ గత సార్వత్రిక ఎన్నికల సమయం నుంచి భారీఎత్తున మావోలు నష్టాల్ని పరాజయాల్ని చవిచూస్తున్నారు. జార్ఖండ్‌లోని పరందా అడవులు అబూజ్‌మాడ్‌లా మావోలకు రక్షణ కవచమనుకున్నారు. కాని తాజాగా అక్కడకూడా భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి.కీలక జోనల్ కమాండర్లు, గెరిల్లాలు ఆ దాడుల్లో మరణించారు. ఆయుధాలను కోల్పోయారు. మరెందరో లొంగిపోయారు. ఈ 'క్రతువు' మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలంతటా కనిపిస్తోంది. ఇది దేనికి చిహ్నం? దేనికి సంకేతం? ఇది ఇలావుంటే ప్రధాన జనజీవన స్రవంతిలో కోట్లాదిమంది ప్రజల ఆకాంక్షలు అభిప్రాయాలు, ఆలోచనలు మావోలకు ఏమాత్రం దగ్గరగా లేవు. వర్తమాన డిజిటల్ టెక్నాలజీ, కృత్రిమమేధ (ఎఐ) ఆధారిత జీవనంలో తలమునకలై జీవనాన్ని పండించుకునేదిశలో ప్రజలు అహరహం శ్రమిస్తూ, కొత్త టెక్నాలజీని మరింతగా జీర్ణించుకుని సౌకర్యవంతంగా బతకాలని, అభివృద్ధిచెందిన దేశాల జీవన ప్రమాణాలను అందుకోవాలన్న ఉద్దేశ్యం, లక్ష్యంతో కనిపిస్తున్నారు. కాలం తో పోటీపడి పరిగెడుతూ కొత్తతరాలు ఆకాశమే హద్దుగా భావిస్తూ దూసుకుపోతుంటే ఓ ప్రవాహంలా ముందుకు కొనసాగుతుంటే మావోలు ఆ వాస్తవ పరిస్థితులను పట్టించుకోకుండా మారిన ఆర్థిక స్థితిగతులను తెలుసుకోకుండా సంపద సృష్టి పంపకం తీరుమారిందన్న ఎరుక లేకుండా, స్పృహలేకుండా ఇలా గెరిల్లా యుద్ధతంత్రమంటూ అబూజ్ మాడ్ అడవుల్లో కవాతు చేస్తే అది ఎవరి కల్యాణానికి ఉప యోగపడుతుంది మిత్రమా? కాలమాన పరిస్థితులకనుగుణమైన చైతన్యంతో అడుగులు వేసినప్పుడే ఉత్తమ ఫలితాలు వెలుగుచూస్తాయి.ఈ ప్రాథమిక సత్యాన్ని సిద్ధాంతం పేర సమాధిచేస్తే మిగిలేవి శవాల దిబ్బలే మిత్రమా! ఇక నైనా లోతుగా ఆలోచించి ఆత్మపరిశీలన చేసుకుని సరైన మార్గం ఎంచుకుని అశేష భారత ప్రజలకు ఆదర్శంగా నిలు స్తారని ఆశించడం పొరపాటు కాదు. ●

# ఆస్ట్రియా ఛాన్సలర్‌తో ప్రధాని మోడీ భేటీ



## గత 4 దశాబ్దాల్లో భారత్ ప్రధాని ఆస్ట్రియాకు ఇదే తొలిసారి

**వియన్నా,జులై 10:** ప్రధాని మోడీ ఆస్ట్రియా పర్యటన ప్రారంభమైంది. ఆయనకు ఆ దేశ ఛాన్సలర్ ప్రత్యేక ఆతిథ్యంఇచ్చారు. ఆస్ట్రియాతో సంబంధాలను బలోపేతం చేసుకొనే దిశగా భారత్ మరో అడుగు ముందుకేసింది. ప్రధాని మోడీ నేడు ఆస్ట్రియాకు వెళ్లారు. ఆ దేశ ఛాన్సలర్ కార్ల్ నెహమ్మెర్‌తో భేటీ అయ్యారు. 'అద్భుతమైన స్వాగతం ఏర్పాట్లు చేసినందుకు ఛాన్సలర్ కార్ల్ నెహమ్మెర్‌కు ధన్యవాదాలు. ఇరుదేశాలు కలిసి ప్రపంచం కోసం పనిచేస్తాయి' అని ప్రధాని మోడీ ఎక్స్‌లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి దిగిన చిత్రాలను షేర్ చేశారు. అంతకు ముందు ప్రధాని మోడీకి వియన్నా విమానాశ్రయంలో ఆస్ట్రియా విదేశాంగ మంత్రి అలెగ్జాండర్ స్కాలెన్ బర్గ్ స్వాగతం పలికారు. అనంతరం ప్రధానికి ఛాన్సలర్ కార్ల్ ఆతిథ్యం ఇచ్చారు. ఆస్ట్రియాతో భారత్‌కు దృఢమైన, విశ్వసనీయమైన బంధం ఉంది. ఆ దేశధ్యక్షుడు అలెగ్జాండర్ వాన్‌డర్ జరపబోతున్నానని' అని పర్యటలకుముందు ఎక్స్‌వేదికగా ట్వీట్ చేసిన విషయం తెలిసిందే.మన భారతదేశ ప్రధాని ఒకరు ఆస్ట్రియాకు వెళ్లడం 41 ఏళ్లలో ఇదే తొలిసారి.

1983లో చివరిసారిగా ఇందిరాగాంధీ ఆ దేశాన్ని సందర్శించారు. ఇందిరాగాంధీ తర్వాత సుదీర్ఘ కాలం తర్వాత ఆ దేశలో పర్యటించిన రెండో ప్రధానిగా ఇరు దేశాలు దౌత్యసంబంధాలు ఏర్పాటు చేసుకొని 75 ఏళ్లు పూర్తయినట్లు భారత విదేశాంగశాఖ ఎక్స్‌ఖాతాలో పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ, ఛాన్సలర్ కార్ల్ అక్కడి వ్యాపారవేత్తలతో కూడా భేటీ కానున్నారు. భారతీయ మూలాలున్న వ్యక్తులతో నేడు వియన్నాలో ప్రధాని భేటీ కానున్నారు.మరోవైపు మోడీ రష్యాలో పర్యటించిన సంగతి తెలిసిందే. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు మాస్కోలో మోడీ రెండు రోజులు పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా మోడీకి పుతిన్ అధికారిక నివాసంలో విందు ఇచ్చారు. రెండో రోజు ఇద్దరు నేతలు విస్తృత చర్చలు జరిపారు. రష్యా అధ్యక్షుడి ముందు ఉక్రెయిన్ యుద్ధంపై మోడీ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యా తన సైన్యంలో నియమించుకున్న భారతీయులను విముక్తి కల్పించేందుకు, వారిని వీలైనంత త్వరగా భారత్ పంపేందకు అంగీకారం తెలిపింది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో జరిగిన భేటీలో ఈ అంశాన్ని భారత ప్రధాని మోడీ లేవనెత్తిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకున్నదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. రష్యాసైన్యంలో 35-50 మంది భారతీయులు పనిచేస్తుండొచ్చని విదేశాంగ శాఖ అంచనా వేసింది.ఇప్పటికే 10మంది తిరిగి భారత్‌కు వచ్చేశారని విదేశాంగ కార్యదర్శివినయ్ తెలిపారు.




## భారత్-చైనా సరిహద్దుల్లో 108 కిలోల బంగారం పట్టివేత!

**శ్రీనగర్(లడక్), జులై 10 :** భారత్ -చైనా సరిహద్దుల్లో ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసులు పెద్ద ఎత్తున బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. చొరబాటుదారుల నుంచి 108 కిలోల బంగారు కడ్డీలను పట్టుకున్నది. అయితే, సరిహద్దుల్లో ఇంత పెద్ద మొత్తంలో బంగారాన్ని పట్టుకోవడం ఐటిబిపి చరిత్రలో ఇదే తొలిసారి. లడఖ్ సెక్టార్‌లో ఇద్దరు అనుమానితుల వ్యక్తుల నుంచి అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఐటిబిపి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం .. లడక్ ప్రాంతంల్లో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో సెరిగాప్లే ప్రాంతంలో ఇద్దరు అనుమానితులను గుర్తించినట్లు తెలిపారు. వారిని విచారించగా ఔషధ మొక్కలను సేకరిస్తున్నామని చెప్పినట్లు పేర్కొంది. ప్రస్తుతం సమయంలో చొరబాటు, స్మంగ్లింగ్‌కు ఎక్కువ అవకాశాలు ఉండగా వారి వద్ద తనిఖీలు చేయగా 108 బంగారం దొరికినట్లు తెలిపారు. అలాగే, ఓ బైనాక్యులర్, కొన్ని కత్తులు, చైనీస్ ఫుడ్, రెండు పోనీలు, మరో రెండు మొబైల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని.. మరో అనుమానిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఇద్దరు నిందితులను లడక్‌లోని హన్లీగ్రామానికి చెందిన టెన్జింగ్ టార్గే(40),చెరింగ్ చంబా(69) గుర్తించినట్లు పేర్కొన్నారు. లడఖ్, శ్రీనగర్ సెక్టార్‌లో ఐటిబిపి తనిఖీలు చేస్తుందని చెప్పారు. అనుమానిత వ్యక్తులను తప్పించు కునేందుకు యత్నించగా పెట్రోలింగ్ పార్టీ పట్టుకుందని తెలిపారు. లడక్ పోలీసులతో సంప్రదింపులు జరుపుతున్నామని అనుమానితు లను కస్టమ్స్ విభాగానికి అప్పగించనున్నట్లు అధికారులు వివరించారు.



## ఎన్ఐటిలో సీటు సాధించిన దినసరి కూలీ

**తిరుచిరాపల్లి, జులై 10:** ఏరోజుకారోజు కూలిపనులకు వెళ్తూ తాను కూడా అందరిలాగే పెద్దచదువులుచదవాలన్న ఆమె పట్టుదలకు అందరూ ఆశ్చర్యపోయారు. తల్లితండ్రులతో పాటు కూలిపనులకు వెళుతూనే తీరిక వేళల్లో కష్టపడి చదివింది. దేశంలోకెల్లా అత్యంత కఠినమైన ప్రవేశపరీక్షల్లో ఒకటైన జెఇఇలో ఆమె సత్తా చాటింది. ఏకంగా 73.8శాతం స్కోరు సాధించి ప్రతిష్టాత్మక విద్యాసంస్థ జాతీయ టెక్నాలజీ సంస్థ (ఎన్ఐటి తిరుచ్చి)లో సీటు సాధించింది. తమిళనాడులోని తిరుచిరాపల్లికి చెందిన గిరిజన బాలిక రోహిణి విజయగాథ భావితరాలకు స్ఫూర్తినిచ్చేదిగా ఉంది. తాను ప్రభుత్వ గిరిజన పాఠశాలలో చదువుకున్నాని నా తల్లితండ్రులు దినసరి కూలీలని తాను కూడా కూలిపనులు చేసానని, ఓవైపు పనులకు వెళుతూనే మరోవైపు చదువుకున్నానని చెప్పింది. బాగా చదవడంతోనే సీటు వచ్చిందని, మా స్కూలు హెడ్‌మాస్టర్ టీచర్ల కృషివల్లేతాను పరీక్ష బాగా రాయగలిగానని అన్నారు. తనకు తిరుచ్చిలోని ఎన్ఐటిలో సీటు వచ్చిందని, తన కాలేజీ ఫీజునంతా ప్రభుత్వం భరించేందుకు ముందుకువచ్చిందని చెప్పిన రోహిణి ముఖ్యమంత్రి స్టాలిన్‌కు కృతజ్ఞతలు తెలిపింది.

## ఆప్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యేలు

### పలువురు బిజెపిలో చేరిక



**న్యూఢిల్లీ, జులై 10:** ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దళితులను మోసం చేస్తున్నారని, వంచించారని బిజెపిలో చేరిన మాజీ బిఎస్‌పి నేతాప్ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ ఆనంద్ ఆరోపించారు. బుధవారం ఆయన ఢిల్లీ బిజెపి చీఫ్ వీరేంద్రసచ్‌దేవసమక్షంలో ఆయనతోపాటు ఆయన భార్యమాజీ ఆప్ ఎమ్మెల్యే వీణ కూడా భారతీయ జనతాపార్టీలోచేరారు. ఆయనతోపాటే ఎమ్మెల్యే కర్తార్‌సింగ్ తన్వర్, ఆప్ కౌన్సెలర్ ఉమేద్‌సింగ్ ఫోగట్, ఆప్ నేత రత్నేష్ గుప్తలు కూడా ఆప్‌కు రాజీనామాచేసి బిజెపిలో చేరారు. ఈకార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యదర్శి అరుణ్‌సింగ్‌కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ సిఎం కేజ్రీవాల్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన హయాంలో దళిత జాతికి చెప్పుకోగదిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు ఏవీ అమలుకాలేదన్నారు. ముఖ్యమంత్రివద్ద దళిత వర్గాలప్రయోజనాలపై ప్రస్తావించినాకూడా కేజ్రీవాల్ ఆసక్తి చూపించేవారు కాదని అన్నారు. దళిత సంక్షేమ నిధిలో భారీ కుంభకోణం జరిగిందని, అందువల్లనే తాను మంత్రిపదవికి రాజీనామాచేసానని అన్నారు. దళితుల మద్దతులో పంజాబ్, ఢిల్లీల్లో ప్రభుత్వాలు ఏర్పాటుచేసినా కేజ్రీవాల్ రాజ్యసభకు ఒక్క దళితుడిని కూడా పంపించలేదని ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డాలకు కృతజ్ఞతలు తెలుపుతూ తాను పార్టీలో చేరాలనుకుంటున్నట్లు చెప్పినవెంటనే ఆమోదించారని అన్నారు. ఇకపై మోడీ విజన్‌ను ఢిల్లీప్రజలకు చేరువచేసేందుకు శాయశక్తులా కృషిచేస్తానన్నారు.

పటేల్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అయిన రాజ్‌కుమార్ ఆనంద్ ఆప్‌కు ఏప్రిల్‌లోనే రాజీనామాచేసి గత మేనెలలో బిఎస్పీలో చేరారు. అలాగే ఛత్తార్‌పూర్ ఎమ్మెల్యే కర్తార్‌సింగ్ తన్వర్ బిజెపిలో చేరిన తర్వాత మాట్లాడుతూ కేజ్రీవాల్ అంతా నియంతృత్వ ధోరణితోనే వ్యవహరించారని అవినీతికి వ్యతిరేకంగాపోరాటంచేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ స్వయంగా అవినీతి కుంభకోణంలో ఉన్నారని రుజువయిందని అన్నారు.

ఢిల్లీని నరకంగా మార్చారని ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని కోల్పోయారని ఢిల్లీప్రజలను కేజ్రీవాల్‌మోసంచేసారని ఆరోపించారు. బిజెపిలో చేరిన తాను ఢిల్లీ అభివృద్ధి సంక్షేమంకోసం అంకితభావంతో పనిచేస్తానని ఛాతర్‌పూర్ ఎమ్మెల్యే స్పష్టంచేసారు.

## మోడీ పర్యటన ఓ 'గేమ్ ఛేంజర్' : రష్యా



**న్యూఢిల్లీ, జులై 10:** భారత ప్రధాని నరేంద్రమోడీ రెండు రోజుల మాస్కో పర్యటన, పుతిన్‌తో జరిగిన చర్చలు చరిత్రాత్మకమని రష్యా పేర్కొంది. ఈ పర్యటనను గేమ్ ఛేంజర్‌గా అభివర్ణించింది. ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా రష్యా సైన్యంలో ఉన్న భారతీయులను వెనక్కి రప్పించడంతోపాటు పలు కీలకాంశాలపై పుతిన్, మోడీలు ప్రధానంగా దృష్టి సారించినట్లు భారత్‌లోని రష్యా రాయబార కార్యాలయం వెల్లడించింది. ప్రస్తుతం అంతర్జాతీయంగా ఘర్షణ పూరిత భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో మాస్కోలో పర్యటించి, పుతిన్‌తో వార్షిక శిఖరాగ్ర చర్చలు జరపడం చరిత్రాత్మకమని, ఈ పరిణామం గేమ్ ఛేంజర్ అని భారత్‌లోని రష్యా దౌత్యవేత్త రోమన్ బాబుష్కిన్ పేర్కొన్నారు. మోడీ పర్యటనను యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా గమనించిందన్న ఆయన ఇరుదేశాల మధ్య వాణిజ్య విస్తరణ, స్థానిక కరెన్సీలో చెల్లింపులపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చలు జరిపారన్నారు. తమ సైన్యంలో పనిచేస్తున్న భారతీయులను వెనక్కి పంపించే అంశంపై ఇరు దేశాలు ఒకేలా ఆలోచిస్తున్నాయని అన్నారు. దీనికి త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రికార్డుల్లో పేరు, లింగం మార్చుకున్న ఐఆర్ఎస్ అధికారి!

**చెన్నై, జులై10:** ఓ ఐఆర్ఎస్ అధికారి రికార్డుల్లో తన పేరు, లింగాన్ని మార్పు చేయించుకున్నారు. ఇలా ఓ అధికారి తన లింగాన్ని మార్చుకోవడం సివిల్ సర్వీసెస్ చరిత్రలో ఇదే మొదటిసారి. దేశచరిత్రలో మొదటిసారిగా ఓ ఐఆర్ఎస్ అధికారిణి ప్రభుత్వం అధికారిక రికార్డుల్లో తన లింగం, పేరును మార్పు చేయించుకున్నారు. పుట్టుకతో స్త్రీగా పరిగణించిన తనను ఇకపై పురుషుడిగా గుర్తించాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖను అభ్యర్థించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నైకు చెందిన ఐఆర్ఎస్ అధకారి ఎం. అనసూయ ప్రస్తుతం హైదరాబాద్‌లోని కస్టమ్స్ ఎక్సైజ్ అండ్ సర్వీస్ ట్యాక్సీ అప్పిలేట్ ట్రిబ్యునల్ చీఫ్ కమిషనర్ కార్యాలయంలో జాయింట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె తన పేరును ఎం అనుకతిర్ సూర్యగా, లింగాన్ని స్త్రీకు బదులుగా పురుషుడిగా మార్చాలని మంత్రిత్వశాఖను కోరారు. దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఉత్వర్వులు జారీ చేసింది. అందులో ఈ విధంగా పేర్కొంది 'ఇటీవల మాకు ఓ విన్నపం అందింది. 2013 బ్యాచ్‌కు చెందిన ఐఆర్ఎస్ అధికారిణి అనసూయ ప్రస్తుతం హైదరాబాద్‌లోని చీఫ్ కమిషనర్ కార్యాలయంలో జాయింట్ కమిషర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆమె తనకు సంబంధించిన అన్ని ప్రభుత్వ అధికారిక రికార్డుల్లో తన పేరును, లింగాన్ని మార్చాల్సిందిగా అభ్యర్థించారు. అన్ని అధికారిక రికార్డుల్లో మార్పులు చేసి ఇకపై ఆమెను పురుషుడిగా పరిగణిస్తున్నాం' అని వెల్లడించింది.

## నాకు, నాకుటుంబానికి బిభవ్‌నుంచి ప్రాణహాని

### ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్మన్ స్వాతిమలివాల్



**న్యూఢిల్లీ, జులై 10:** ముఖ్యమంత్రి కార్యాలయంలోనే తనపై దాడిచేసిన బిభవ్‌కుమార్‌నుంచి తనకు తన కుటుంబసభ్యులకు ప్రాణహాని ఉందని రాజ్యసభ ఎంపి ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్మన్ స్వాతి మలివాల్ కేసు విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టుకు తెలిపారు. తన స్నేహితుల కారులో వైద్యచికిత్సకోసం వెళుతుంటే ఆ కారువివరాలు కూడా వారికి తెలిసిపోతున్నాయని, నిత్యం తనను తన కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

తన పేరుపెట్టి దూషిస్తూ అసభ్యంగా వ్యవహరించడంతోపాటు తనపై దాడిచేసి కొట్టారని ఆమె ఆరోపించారు. తనకు, తన కుటుంబానికి కూడా ప్రాణహాని ఉందని, తనపై పాశవికంగా దాడిజరిగిందని ఆమె వాపోయారు. కమిషన్ ఛైర్మన్‌గా తాను ఎంతోమంది మహిళలకు న్యాయంచేసానని, ఇపుడు తాను స్వయంగా న్యాయంకోసం పోరాడాల్సి వస్తోందని ఆమె వాపోయారు. ఢిల్లీ హైకోర్టు బిభవ్‌కుమార్ బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వుచేసింది. ఈనెల 12వ తేదీ వెల్లడిస్తామని ప్రకటించింది. ఢిల్లీపోలీసులు కూడా హైకోర్టుకు బిభవ్‌పై నివేదిక ఇచ్చారు. ఆయన అత్యంత ప్రభావశీలుడైన వ్యక్తి అని ముఖ్యమంత్రి తర్వాత సీఎంగాపనిచేసారని జాయింట్ సెక్రటరీకి సమానమైన వేతనం అందుకున్నారని వివరించారు. అంతేకాకుండా ఆయన హోదాను డిస్మిస్‌చేసినా కూడా జీతం తీసుకున్నట్లు తెలిపారు.

సాక్షులను ప్రభావితంచేసే శక్తి బిభవ్‌కు ఉందని, ముఖ్యమంత్రి నివాసం, కార్యాలయంలో ఆయన శక్తివంతమైన అధికారిగా నిలిచారని అన్నారు. ఢిల్లీకోర్టు కూడా జులై ఆరవ తేదీ బిభవ్‌కుమార్ కస్టడీని ఈనెల 16వ తేదీవరకూ పొడిగించింది. ఆమ్ ఆద్మీపార్టీ రాజ్యసభ ఎంపి స్వాతి మలివాల్‌పై గత మేనెల 13వ తేదీ ముఖ్యమంత్రి నివాసంలోనే బిభవ్‌కుమార్ దాడిచేసినట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదుచేసిన సంగతి తెలిసిందే.

## 17 మందిని కాల్చి చంపిన హంతకుడు

**వాషింగ్టన్, జులై 10:** అమెరికాలో ఓ పాఠశాలలో కాల్పులు జరిపి 17 మందిని పొట్టన పెట్టుకున్న ఓ దుర్మార్గుడు తన మెదడును దానం చేసేందుకు అంగీకరించాడు. ఎనిదేళ్ల క్రితం ఫ్లోరిడాలోని ఓ పాఠశాలలో చోటుచేసుకున్న భీకర కాల్పులు ఘటన అక్కడివారి కళ్లలో ఇంకా కదలాడుతూనే ఉంది. విద్యార్థులు, సిబ్బంది సహా మొత్తం 17 మంది చనిపోయిన ఈ కేసులో తాజాగా ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ దారుణఘటనకు పాల్పడిన నిందితుడు తన మెదడును దానం చేసేందుకు అంగీకరించడాడు. బాధితుల్లో ఒకరితో కుదుర్చుకున్న ఒప్పందంలోని విషయాలు ఇటీవల బయటకు వచ్చాయి. ఫ్లోరిడా పార్క్ ల్యాండ్‌లోని ఓ హైస్కూల్‌లో నికోలస్ క్రజ్ అనే యువకుడు ఏఆర్ -15 రైఫిల్‌తో కాల్పులకు తెగబడ్డాడు. ఫిబ్రవరి 14, 2018న జరిగిన ఘటనలో 13 మంది విద్యార్థులతో పాటు నలుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ కేసులో నిందితుడు జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. అమెరికా చరిత్రలో అత్యంత ఘోరమైన దాడిగా నిలిచిన ఆ ఘటనలో ఆంథోనీ బోర్గెస్ అనే విద్యార్థి(15 ఏళ్లు) తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. నిందితుడు క్లాస్ రూమ్‌లోకి రాకుండా డోర్‌కు అడ్డుగా నిలిచిన బోర్గెస్‌పై ఐదుచోట్ల బుల్లెట్లు దుసుకెళ్లాయి. దీంతో పదికిపైగా సర్జరీలు చేయాల్సి వచ్చింది. అయితే, ఈ కేసులో న్యాయపోరాటం చేస్తున్నబోర్గెస్.. ఇటీవల ఓ అసాధారణ

### 'బ్రెయిన్' ఇచ్చేందుకు అంగీకారం!

ప్రతిపాదన తీసుకువచ్చారు.నిందితుడి మెదడు కావాలని.. దానిపై శాస్త్రవేత్తలు అధ్యయనం చేస్తే, ఆ దుర్మార్గానికి పాల్పడటానికి దారితీసిన కారణాలను గుర్తించవచ్చని భావించాడు. తద్వారా భవిష్యత్తులో అటువంటి ఘటనలను నిరోధిచవచ్చని అనుకున్న ఆయన నిందితుడి మెదడుకోసం న్యాయస్థానంలో పోరాడాడు. అందుకు నిందితడు అంగీకరించడంతో వారిద్దరి మధ్య సివిల్ ఒప్పందం జరిగినట్లు తెలిసింది. ఇందులో భాగంగా క్రజ్ పేరును సినిమాలు, పుస్తకాలతోపాటు ఇతర మీడియాలోనూ వాడుకునే హక్కులు సాధించాడు. వీటితోపాటు బోర్గెస్‌కు 4.3 లక్షల డాలర్లు ఇచ్చేలా అంగీకారం కుదిరింది.

గతంలో ఎన్నడూ ఇటువంటి సెటిల్‌మెంట్ చూడలదేని, నిజంగా ఇది ఊహించనిదని బాధితుల తరఫున న్యాయవాది స్కాట్ హెర్న్‌డోన్ పేర్కొన్నారు. మరోవైపు బాధిత కుటుంబాలకు 26 మిలియన్ డాలర్లను పాఠశాల యాజమాన్యం అందజేయగా, అందులో బోర్గెస్‌కు 1.25 మిలియన్ డాలర్లు లభించాయి. ఈ దుర్ఘటనను అడ్డుకోవడంలో విఫలమైనందుకు ఎఫ్‌బీఐ కూడా అతడికి కొంత పరిహారం ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ వ్యవహారినిన సంబందించి పలు కేసులు ఇంకా విచారణ దశలో ఉన్నాయి.

## పాలట్యాంకర్‌ను ఢీకొట్టిన డబుల్‌డెక్కర్ బస్

### 18 మందిమృతి, 19 మందికి తీవ్ర గాయాలు



**న్యూఢిల్లీ,జులై 10:** ప్రయాణీకులతో వెళుతున్న బస్సు అదేరోడ్డుపై వెళుతున్న మిల్క్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో 18 మంది స్పాట్‌లోనే చనిపోగా మరో 19 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నవ్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక మహిళ ఒక చిన్నారి కూడా చనిపోయినవారిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. డబుల్ డెక్కర్ బస్సు బీహార్‌లోని సీతామర్హి నుంచి ఢిల్లీకి వెళుతోంది. లక్నో ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై అదేరోడ్డుపై వెళుతున్న పాల ట్యాంకర్‌ను వెనుకనుంచి ఢీకొట్టిందని ఫలితంగా భారీ ఎత్తున ప్రాణనష్టం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం తీవ్రస్థాయిలో ఉండటంతో బస్సులో నుంచి ప్రయాణీకులు ఒక్కసారిగా విసిరివేసినట్లు బస్సులోంచి బయటపడ్డారు. బుధవారం ఉదయం 5.15 గంటలకు మోతిహరినుంచి వెళుతున్న ఒక బస్సు మిల్క్ ట్యాంకర్‌ను ఢీకొట్టిందని, 18 మంది చనిపోగా 19 మంది తీవ్రంగా ఆయపడ్డారనిఉన్నవ్ జిల్లామేజిస్ట్రేట్ గౌరంగ్ రాఠి తెలిపారు. గాయాల పాలయిన వారిని ఆసుపత్రికి తరలించామని, అక్కడ వారికి చికిత్స జరుగుతున్నదన్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రమాదంపట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆసుపత్రుల్లో బాధితులకుమెరుగైన చికిత్స అందించేటట్లు చూడాలని కోరారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రమాద మృతులకు ఒక్కొక్కరికి రెండు లక్షలపరిహారం, గాయపడినవారికి 50 వేల రూపాయలు చొప్పున పరిహారం విడుదలచేసారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూడా ఈ ప్రమాదం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. ఈప్రమాదం అత్యంత విచారకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## కర్ణాటక సిఎం సిద్ధరామయ్య భార్యపై కేసు..

### ముడా స్కామ్‌లో ఆమెకు సంబంధముందంటూ ఫిర్యాదు!



**బెంగళూరు, జులై 10:**మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా)కుంభకోణం కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తోంది.కర్ణాటక ముఖ్యమంత్రి కనుసన్నల్లోనే ఈ స్కామ్ జరిగిందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్యపార్వతి ఈ స్కామ్ ద్వారా లబ్ది పొందారని ఆరోపిస్తూ ఓ సామాజిక కార్యకర్త తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిద్ధారామయ్య భార్య, ముడా అధికారులు, ఇతర పరిపాలనా అధికారులు ముడా భూకేటాయింపులో అక్రమాలకు పాల్ప డ్డారని, వారిపై చర్యలు తీసుకోవాలని స్నేహమయ ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ముడా అవకతవకలపై ఇప్పటికే దర్యాప్తు కొనసాగుతోందని చెబుతూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. లే అవుట్ అభివృద్ధి కోసం ముడా పరిధిలో భూమిని సేకరించారు. ఈ సేకరణలో భాగంగాభూమి కోల్పోయిన వారికి పరిహారంగా మైసూరులో ప్రైమ్ ఏరియాలో భూమిని కేటాయించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి భార్యతో సహా పలువురు ప్రభావవంతమైన వ్యక్తులు తక్కువ భూమిని ఇచ్చి చాలా ఎక్కువ భూమిని పరిహారంగా పొందారని బిజెపి నాయకులు ఆరోపిస్తున్నారు.

సేకరించిన భూమి కంటే పరిహారంగా అందించిన భూమి విలువ చాలాఎక్కువని, దీనివల్ల రాష్ట్ర ఖజానాకు రూ.4,000కోట్ల నష్టం వాటిల్లిందని బిజిఎపి నాయకులు ఆరోపిస్తున్నారు. కాగా బిజిఎపిఆరోపణలపై సిద్ధరామయ్య స్పందించారు. బిజెపి అధికారంలో ఉన్నప్పుడే మా భూమిని లాక్కున్నారు. ఆ తర్వాత పరిహారంగా సైట్లు ఇచ్చింది వాళ్లే. వారే ఇప్పుడే అది అక్రమం అంటూంటే ఎలా?అయినా దీనిపిఐ పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని సిద్ధ రామయ్య అన్నారు.

## కళ్లు చెదిరే జగన్నాథుడి ఖజానా!

### 14వ తేదీన తెరిచేందుకు నిర్ణయం

**భువనేశ్వర్ (గోపాల్‌పూర్), జులై10 :** ఒడిశాలోని పూరీ శ్రీ క్షేత్ర రత్నభాండాగారం ఓ అద్భుతమైన ఖజానా. జగన్నాధుని వెలకట్టలేని విలువైన ఆభణాలను ఐదు కరప్రెట్టేల్లో ఉంచి, రహస్య గదిలో భద్రరిచారు. పూర్వం అప్పుడప్పుడు దానిని తెరచి సంపద లెక్కించేవారు. 1978 తర్వాత దానిని తెరవలేదు. దీంతో ఆ భాండాగారం పై వివాదాలెన్నో! అసలు తాళం ఏమైందనే అంశమే మొన్నటి ఎన్నికల్లో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. చివరకు కొత్త ప్రభుత్వం దాన్ని తెరవాలని నిర్ణయించింది. సుమారు 46 ఏళ్ల తర్వాత ఈ నెల 14న తెరవనున్నారు. ఆభణాల లెక్కింపుతోపాటు అవసరమైన వాటికి మరమ్మతులు చేపట్టనున్నారు. భాండాగారాన్ని తెరిచే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ బిశ్వనాథ్ రథ్ కమిటీ రెండో దఫా సమావేశం పూరీలో జరిగింది. 14న భాండాగారం తెరిచేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కమిటీలోని 16 మంది సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.

అనంతరం జస్టిస్ రథ్ విలేకరు లతో మాట్లాడుతూ భాండాగారం తెరవడంతో పాటు సంపద లెక్కింపు,ఆభరణాల భద్రత, మరమ్మతులపై ప్రభుత్వానికి నివేదించనున్నట్లు వెల్లడించారు. రథయాత్ర పనిభారం వల్ల శ్రీ క్షేత్ర పాలనాధికారి భాండాగారం డూప్లికేట్ తాళంచెవిని కలెక్టరేట్‌లోని ట్రెజరీ నుంచి తీసుకు రాలేదని, ఆయన 14న తమకు అందజేస్తా రన్నారు. దాంతో తెరుచుకోకపోతే తాళం కప్ప పగలగొట్టి తలుపులు తెరవనున్నట్లు చెప్పారు. జగన్నాధుడికి చెందిన వజ్ర, వైఢూర్యాలు, గోమేధిక, షష్యరాగాలు, కెంపులు, రత్నాలు స్వర్ణాభరణాలు, వెండి తదితర బరువు, నాణ్యత పరిశీలించడానికి నిపుణులు అవసరం. మా కమిటీ సభ్యులకు నగల నాణ్యతపై అవగాహన లేదు. మేం కేవలం పర్యవేక్షిస్తాం. ఈ సంపదను మరోచోటికి తరలించి పటిష్ఠ భద్రత మధ్యలెక్కిస్తాం. మరమ్మతులపై అధ్యయనానికి మరో సంఘం అవసరమని జస్టిస్ రథ్ వివరించారు.

## ఒక్క యేడాదిలో 68 దేశాల్లోని వెయ్యి నగరాలపట్ల భారతీయుల ఆసక్తి

**న్యూఢిల్లీ, జులై 10:** ఒక సంవత్సర కాలంలో భారతీయులు 68 దేశాల్లోని1000కిపైగా నగరాల్లో పర్యటించారు. బైక్‌ట్యాక్సీ ప్లాట్‌ఫామ్ ఊబర్ నిర్వహించిన సర్వేలో ఎక్కువగా వేసవి కాలంలోనే భారతీయులు దేశవిదేశాల్లోని ప్రముఖ నగరాలను సందర్శించేందుకు మక్కువ చూపిస్తున్నట్లు సర్వేలో తేలింది. విదేశీ పర్యటనలు గత ఏడాదిలో ఎక్కువగామేనెలలోనే జరిగాయి. అదే 2002 జూన్‌నెలతో పోలిస్తే 2023 మేనెలలో ఎక్కువమంది భారతీయులు విదేశీ పర్యటనలు చేసినట్లు తెలుస్తోంది.

# దేవాదాయ మంత్రి ప్రకటనతో టిటిడి బోర్డుపై చిగురిస్తున్న ఆశలు

## - చైర్మన్ పదవి దక్కించుకునేదెవరో?

**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** వీలైనంత త్వరగా రాష్ట్రంలోని అన్ని ప్రముఖ ఆలయాల ధర్మకర్తలమండళ్ళ ఏర్పాటు, సభ్యుల నియామకం చేపడతామని రాష్ట్రదేవాదాయశాఖ మంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డి ప్రకటనతో టిటిడి బోర్డుపై ఆశావహుల్లో మళ్ళీ ఆశలు చిగురిస్తున్నాయి. ఇప్పటివరకు ఒకరిద్దరు టిటిడి బోర్డులో ఛైర్మన్ పదవిని కాంక్షిస్తూ తమవంతు ప్రయత్నాలు చేస్తున్న నాయకులు కూడా ముఖ్యమంత్రి బిజీ కార్యక్రమాలతో స్తబ్ధుగా ఉంటున్నారు. తాజాగా బుధవారం మంత్రి ఆనం విజయవాడలో ఆలయాల ధర్మకర్తలమండళ్ళు ఏర్పాటుపై కీలక ప్రకటనతో ఆశావహులు తమతమ పేర్లు ప్రకటించేలా పోటీపడుతున్నారు. ఇప్పటికే పలువురు ప్రముఖ నేతలు, టిడిపిలో సీనియర్ నేతలు, మంత్రి పదవులు దక్కని ఎంపిలు, ఎమ్మెల్యేలు టిటిడి బోర్డులో పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ దఫా రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమిప్రభుత్వం ఏర్పాటుతో ఆశావహులు మూడు పార్టీల వాళ్ళు ఉండటం విశేషం. ఈ నేపథ్యంలో ఎంతో కీలకమైన, ప్రాధాన్యత ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానమ్ ధర్మకర్తలమండలి ఛైర్మన్ పదవి కోసం అటు టిడిపి ఎంపిలు, ఎమ్మెల్యేలతో బాటు జనసేన పార్టీకి చెందిన ఇద్దరు ప్రముఖులు పోటీలో ఉన్నారనేది ప్రచారం సాగుతోంది.

దేశంలోనే గాక విదేశాల్లోని రాజ్యాంగ పదవుల్లో ఉన్న ప్రముఖులతో సమాన హోదా కలిగిన టిటిడి ఛైర్మన్ పదవి కోసం ఇప్పటికే ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణమ రాజు, మురళీమోహన్, రాఘవేంద్రరావు, అశ్వనీదత్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సోదరుడు నాగబాబు ఇలా పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో భక్తులతో మమేక మవ్వడం, అందరినీ కలుపుకుని పనిచేసే సామర్థ్యం,భక్తివిశ్వాసాలు కలిగి ఉన్నట్లు పార్టీలో చర్చసాగుతున్న ఉండి ఎమ్మెల్యే పేరు తొలిప్రాధాన్యతలో పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పార్టీ మారి వచ్చిన వారికి ఎంతవరకు ప్రాధాన్యత ఇస్తారనేది కూడా ప్రశ్నార్థకంగామారింది. మరీ ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు మదిలో ఎవరికి స్థానం ఉందనేది మాత్రం అంచనా వేయలేకపోతున్నారు. ఈ దఫా టిటిడి బోర్డును పూర్తిగా ఆధ్యాత్మిక,సేవాభావం కలిగిన వ్యక్తులకే కట్టబెట్టి, పూర్తిగా స్వామివారి ఖ్యాతిని ఆధ్యాత్మిక, ధార్మిక రీతిలో ముందుకు తీసుకెళ్ళాలనే లక్ష్యంతో ఉన్నారు. ఇదే స్ఫూర్తితో చంద్రబాబునాయుడు కూడా టిటిడి బోర్డులో రాజకీయనేతలకు గాకుండా పూర్తిగా సేవాభావం, ఆధ్యాత్మిక చింతన కలిగిన వారికే ఇవ్వాలనేది ఆలోచన. బోర్డులో సభ్యులుగా 17మంది వరకు అదృష్టం ఎవరిని వరిస్తుందోననేది అందరిలోనూ ఉత్కంఠగా మారింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక తోబాటు మహారాష్ట్ర,ఢిల్లీకి చెందిన పలువురు పారిశ్రామికవేత్తలకు అవకాశం

# హజ్‌యాత్రికులకు గన్నవరం విమానాశ్రయంలో స్వాగతం

**విజయవాడ, జులై 10, ప్రభాతవార్త :** హజ్‌యాత్రను పూర్తిచేసుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన హజ్‌యాత్రీకులకు గన్నవరం విమానాశ్రయంలో ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు యాత్రీకుల కుటుంబసభ్యులు ఘనస్వాగతం పలికారు. హజ్‌యాత్రకు వెళ్ళిన ముస్లింసోదరులు తిరుగు ప్రయాణంలో బుధవారం విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. వీరికి రాష్ట్రమైనార్టీశాఖా మంత్రి ఎన్.యం.డి ఫరూక్, గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ తదితరులు అధికారులు స్వాగతం పలికారు. ఈసందర్బంగా మంత్రి మాట్లాడుతూ హజ్‌యాత్రీకులకు రాష్ట్రప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. వీరికి కావాల్సిన సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటుచేయటంతో వీరంతా హజ్‌యాత్రను దిగ్విజయంగా పూర్తిచేసుకుని తిరిగి వచ్చారని చెప్పారు. వీరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా హజ్‌యాత్రీకులు మాట్లాడుతూ హజ్‌యాత్రకు సహకరించిన రాష్ట్రప్రభుత్వం, మంత్రి ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మైనార్టీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి హర్షవర్ధన్, హజ్‌కమిటీ సిఈఓ అబ్దుల్ ఖాదర్, టిడిపి మైనార్టీసెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్, రాష్ట్రప్రధానకార్యదర్శి యండి.ఫతుల్లా, ముస్లీం మతపెద్దలు మౌలానా హుస్సేన్, ముఫ్తీ ఫారూఖ్, టిడిపి రాష్ట్రకార్యదర్శి రఫి తదితరులు పాల్గొన్నారు.

# హాస్టళ్లకు త్వరలోనే డైట్ ఛార్జీలు చెల్లిస్తాం

## - రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత



మాట్లాడుతున్న మంత్రి సవిత, ఎంపి అబికా లక్ష్మినారాయణ

**అనంతపురం , జులై 10 ప్రభాతవార్త బ్యూరో** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన దిశా నిర్దేశంతో రాష్ట్ర, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర బిసి సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత అండ్ జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో అనంతపురం ఎంపి అభికా లక్ష్మి నారాయణ, అనంతపురం, శింగనమల, మడకశిర ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, ఎంఎస్.రాజులతో కలిసి మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాకు రావడం చాలా గర్వంగా ఉందని, నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అయితేనే సరైన బాటలో నడపగలరనే నమ్మకంతో ఎన్డీయే ప్రభుత్వానికి రాష్ట్రంలో సంపూర్ణ మెజార్టీ ఇవ్వడం, అదే విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇద్దరు ఎంపిలను, 14 మంది ఎమ్మెల్యేలను ఎన్నికల్లో గెలిపించడంపట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగింది అంటే అది తెలుగుదేశం ప్రభుత్వం ఆధ్వర్యంలోనే జరిగిందని, గత ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజలు ఏ నమ్మకంతో అయితే మాకు ఓటేశారో అదే నమ్మకాన్ని ఎన్డీయే కూటమి నిలబెట్టుకుంటుందని, చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో అభివృద్ధి కనిపిస్తోందని, ఒకపక్క పోలవరం పనులు, మరోపక్క అమరావతి పనులు, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల పరిధిలో అభివృద్ధి పనులు మొదలుపెట్టారన్నారు. గత ప్రభుత్వంలో బాధ్యత లేకపోవడంతోనే రాష్ట్రంలో ఈ పరిస్థితి వచ్చిందని, తమప్రభుత్వంలో అభివృద్ధి బాటలో వెళ్తున్నామన్నారు. 2014-2019కాలంలోనే బిసి రెసిడెన్షియల్ హాస్టల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, గత ఐదేళ్ల కాలంలో కేవలం రెండు స్కూల్స్ మాత్రమే తీసుకువచ్చారన్నారు. ఈ రెసిడెన్సియల్ స్కూల్స్‌లో అడ్మిషన్ల సంఖ్యను వచ్చే ఏడాదినుంచి పెంచుతామన్నారు. అదేవిధంగా బిసి హాస్టల్స్‌కు గత తొమ్మిది నెలలుగా డైట్‌బిల్లులు పెండింగ్ ఉన్నాయన్న విషయం నాదృష్టికి వచ్చింది వాటిని తొందరగా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటాము.

# ప్రజలు ఛీకొట్టినా హత్యా రాజకీయాలను వీడని వైఎస్సార్సీ

## -రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసయాదవ్




**అమరావతి, జూలై 10, ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం మెచ్చిరిలో టిడిపి కార్యకర్త గొల్ల ఆదెప్ప హత్య బాధాకరమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస యాదవ్ పేర్కొన్నారు. కర్ణాటక వెళ్లి తిరిగివస్తున్న ఆదెప్పును అడ్డుకున్న వైసిపి కార్యకర్తలు అతనిపై కత్తులతో దాడిచేసి నరికి చంపారన్నారు. యధా లీడర్ తధా క్యాడర్ అన్నట్టు జగన్‌రెడ్డి బాటలోనే వైకాపా మూకలు పయనిస్తున్నారని అన్నారు. అరాచకపాలనను భరించలేక ప్రజలు ఛీకొట్టినా జగన్‌రెడ్డి మరణశాసనం రాస్తూనే ఉన్నారన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు 9 మంది టిడిపి కార్యకర్తలను పొట్టన బెట్టుకున్నారని అన్నారు. గ్రామంలో ఆయన అర్చకత్వం విషయంలో ఆదెప్పుతో గొడవ పడిన వైకాపాకార్యకర్తలు అతనిపై కక్ష పెట్టుకుని, హతమార్చారన్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

# దుర్గమ్మ హుండీ లెక్కింపుల్లో రు.3కోట్ల 36లక్షలు



సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్ దంపతులకు దుర్గమ్మవారిచిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూలై 10, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారాసమర్పించుకున్న కానుకలను బుధవారం లెక్కించగా రు.3,36, 59,796లు నగదు లభించినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెవెస్ రామారావు తెలిపారు. మహామండపంలోజరిగిన లెక్కింపుల్లో ఆయన పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భక్తులు సమర్పించుకున్న కానుకల వివరాలుతెలిపారు. బంగారం 436గ్రాములు, వెండి 6కెజిల 060 గ్రాములు, విదేశీకరెన్సి 1300 యుఎస్ఎ డాలర్స్, యుకె 85పౌండ్లు, ఆస్ట్రేలియా 7 డాలర్లు, ఒమన్ 2.5 రియాల్స్, కెనెడా 80 డాలర్లు, యుఎఇ 295 దిర్హామ్స్, కువైట్ 6.25 దినార్, ఖతార్ 8 రియాల్స్, సింగపూర్ 12 డార్లు, సౌదీ 100 రియాల్స్, యూరప్ 10 యూరోలు, మలేషియా 118 రింగట్స్, న్యూజిలాండ్ 70 డాలర్లు, థాయిలండ్ 80 భట్స్, బెహ్రయిన్ 15.5 దినార్స్ లను, అలాగే ఆన్‌లైన్ ద్వారా రు.1,91,787లను భక్తులు కానుకలుగా దుర్గమ్మకు



మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి దుర్గమ్మచిత్రపటం అందజేస్తున్న ఇఓ

సమర్పించుకున్నారని వివరించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, శ్రీ అమ్మవారి సేవాదారులు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, దేవదాయ శాఖాధికారులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మను దర్శించుకున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్ దంపతులు: దుర్గమ్మను బుధవారం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, కాళేశ్వరం ప్రాజెక్టు ఎంక్వయిరి ఛైర్మన్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం దుర్గమ్మ వారి దర్శన ఏర్పాట్లు చేశారు. తదుపరి వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మను బుధవారం ఎంపి బాలశౌరి, బిపిసిఎల్ సిఎండి కృష్ణకుమార్‌లు, రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం దుర్గమ్మ వారి దర్శన ఏర్పాట్లు చేశారు. తదుపరి వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు బుధవారం 350మందికి పైగా బృంద సభ్యులు దుర్గమ్మకు ఆషాడం సారెను అందించారు. వారు ఊరేగింపుగా దుర్గమ్మ ఆలయానికి చేరుకోగా ఆలయాధికారులు , పండితులు వేదమంత్రాలు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం కల్పించారు. అనంతరం 6వ అంతస్తులో వున్న శ్రీ అమ్మవారికి పవిత్ర సారెను అందించగా అక్కడ అర్చకస్వాములు శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసాదవిభాగం వారికి వేదాశీర్వచనాలు అందించారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఇఓ కెవెస్ రామా రావు

# ఉచిత ఇసుక పంపిణీపై వైఎస్సార్సీ నీలిమీడియా దుష్ప్రచారం :కాలువ శ్రీనివాసులు



**అమరావతి, జూలై 10, ప్రభాతవార్త ప్రతినిధి:** అబద్ధాలు అసత్యాన్ని నమ్ముకున్న వైకాపా కచ్చితంగా గత చరిత్రగా మిగిలిపోతుందని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. వైకాపా ప్రభుత్వం చేయలేని పనిని తమ పార్టీ అధినేత చంద్రబాబు చేశారన్న కడుపుమంటతో నీలిమీడియాతో విషప్రచారం చేయిస్తూ. ఉచిత ఇసుక పంపిణీపై తప్పుడు రాతలు రాయిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కుదేలైన నిర్మాణ రంగానికి పునర్జీవం కల్పించటానికి, లక్షలమంది కార్మికుల ఉపాధిని తిరిగి పొందేందుకు చంద్రబాబు ఉచిత ఇసుక పాలసీని తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వం గుర్తించిన స్టాక్ యార్డుల్లో ఉన్న ఇసుకను ఉచితంగా తీసుకోవటానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. వైకాపా చేయలేని పనిని చంద్రబాబు చేశారన్న అసూయ వైకాపా నేతల్లో నిండిందన్నారు. ఉచిత ఇసుకపై నీలిమీడియాతో వైకాపా దుష్ప్రచారం చేస్తోందన్నారు. గడచిన ఐదేళ్లలో వైకాపా నేతలు సహజవనరులను దోచుకున్నారని అన్నారు. అధికారికంగా రూ.475 పెట్టి ప్రభుత్వానికి రూ.375 వసూలు చేశారన్నారు. అనధికారికంగా అంతకు రెండింతల ధరలకు విక్రయించి దండుకున్నారని అన్నారు. ఇపుడు ఎక్కడైనా ఉచితంగా ఇసుక అందుబాటులో ఉందన్నారు. లోడింగ్, రవాణా చార్జీలను మాత్రమే వసూలు చేస్తూ , ప్రజలకు ఇసుకను అందిస్తుంటే, వైకాపా నేతలకు కడుపుమంట ఎందుకు? అని నిలదీశారు. లక్షల మందికి మేలు జరుగుతుంటే, వైకాపా నేతలకు ఎందుకు అసూయ? అని ప్రశ్నించారు.

ఎందుకు విషం కక్కుతున్నారు? కొడాలి నాని వెళ్లి పరిశీలించారు. అంతా సక్రమంగానే ఉందని మౌనంగా వచ్చారన్నారు.

ఉచిత ఇసుకతో దాదాపు 125 విభాగల వారు బతికేందుకు చంద్రబాబు అవకాశం కల్పిస్తే వైకాపా, నీలిమీడియా విషప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి నెలలోనే ఒక్కొక్క హామీని అమలు చేస్తూ.. ప్రజల్లోకి వెళ్తుంటే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.



# పంట పొలాల్లోకి దూసుకువెళ్లిన స్కూల్ బస్సు

## - తప్పిన ప్రమాదం - చిన్నారులను కాపాడిన గ్రామస్తులు

**వి.కోట,జూలై 10,ప్రభాతవార్త:** పంట పొలాల్లోకి ఓ ప్రైవేటు పాఠశాల బస్సు దూసుకు వెళ్లిన సంఘటన చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు... వి.కోట పట్టణంలోని నారాయణ విద్యాసంస్థకు చెందిన బస్సు సుమారు 30 మంది చిన్నారులతో పాఠశాల నుండి పత్రపల్లె,గోవింద నగర్,నక్కపల్లె మీదుగా వెళ్లే క్రమంలో నక్కపల్లె సమీపంలో ముందువెళుతున్న బస్సును అధిగమించే క్రమంలో సమీపంలోని పంటపొలాల్లోకి దూసుకువెళ్లింది.దీంతో చిన్నారులు కేకలు వేయడంతో సమీపంలోని ప్రజలు అక్కడికి చేరుకుని పంటపొలాల్లో బోల్తాపడే క్రమంలో ఉన్న పాఠశాల బస్సును కర్రల సహాయంతో అదుపుచేసి పిల్లలను సురక్షితంగా బస్సు నుండి బయటకు తరలించారు.క్షణం ఆలస్యం చేసి ఉంటే బస్సు బోల్తాపడి ఉండడం జరిగి ఉండేదని,డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని చిన్నపిల్లలను సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు తీసుకువెళ్లే బాధ్యత పాఠశాల నిర్వహకులతో పాటు బస్సు డ్రైవర్లపై సైతం ఉందని ఆ విషయం గుర్తుపెట్టుకుని వాహనాలు నడపాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

ఏదేమైనప్పటికి ఈ ప్రమాదానికి గల కారణం డ్రైవర్ నిర్లక్ష్యమా లేక వాహనంలో తలెత్తిన సమస్యల అన్న అంశాలను అధికారులు గుర్తించాల్సి ఉంది.

చిన్నపాటి నిర్లక్ష్యం బంగారు భవిష్యత్తు ఉన్న చిన్నారుల జీవితాలతో చలగాటంగా మారకుండా సమందిత అధికారులు,కళాశాల యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# పుల్లేటి కాలువపై వంతెన నిర్మాణం సమస్య పరిష్కారానికి కృషి: ఎంపి బాలశౌరి



బుధవారం ఎంపి బాలశౌరిని కలిసిన సూరపనేని తదితరులు

**అమరావతి, జూలై 10, ప్రభాతవార్త ప్రతినిధి:** యలవర్రు శివారు కంద్రిక గ్రామం కురుమద్దాలి మధ్య పుల్లేటి కాలువపై వంతెన నిర్మాణం దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను త్వరలో పరిష్కరించి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపి వల్లభనేని బాలశౌరి తెలిపారు. మచిలీపట్నం టిడిపి పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు సూరపనేని వెంకట సత్యనారాయణ బుధవారం కరెన్సీ నగర్‌లో మచిలీపట్నం ఎంపి బాలశౌరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎన్నో ఏళ్లుగా వంతెన నిర్మాణం రెండు మండలాలైన పెదపారుపూడి, పామర్రు మండలాల ప్రజల కోరికని తెలిపారు. ఈ వంతెన నిర్మాణంతో చుట్టుపక్కల 15 గ్రామాలకు సంబంధం ఏర్పడుతుందని ఎంపికి వివరించారు. అంతేకాకుండా పామర్రు నియోజకవర్గం పరిధిలో ఏడు వంతెలనపై దృష్టి సారించిన్నట్టు ఎంపి బాలశౌరి తెలిపారు.పుల్లేటి కాలువపై ఎంపి బాలశౌరి దృష్టిసారించి సిఎస్ఆర్ నిధుల్లోగానీ, నాబార్డు నిధుల నుంచి గానీ నిధులు విడుదల చేయించేవిధంగా కృషిచేస్తామని ఎంపి తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారుల పాత్ర కీలకం

## - ఆరోగ్య మంత్రి సత్యకుమార్‌యాదవ్




రివ్యూ మీటింగ్‌లో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**రూరల్, జులై 10 ప్రభాతవార్త** నియోజకవర్గంలోని ప్రజాసమస్యలు పరిష్కరించడంలో అధికారులపాత్ర కీలకంగా ఉంటుందని ఆరోగ్యశాఖ మంత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వివిధ విభాగాల అధికారుల ద్వారా ప్రగతి, మండలాల సమస్యలను, దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో ఏం జరిగిందో నాకు అనవసరమని, ప్రస్తుతం నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారుల యొక్క సహాయ సహకారాలు నాకు అవసరము ఉన్నాయని, మీ సమస్యలు ఏమీ ఉన్నా తప్పక పరిష్కరించే దిశలో పాటుపడతారని వారు హామీ ఇచ్చారు. గత హయాంలో నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ విభాగాలలో జరిగిన అవకతవకలుపై పరిశీలన ఉంటుందని తెలిపారు.

# పాత ముద్దాయి ప్రభుతేజ యాక్షన్ డ్రామా

## - టూటౌన్ సిఐ నాయక్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 10, ప్రభాతవార్త :** పాత కేసులలో ముద్దాయి ప్రభు తేజ వంటి మీద రక్తపు మరకలతో కోర్టు ఆవరణలో యాక్షన్ డ్రామా చేశారని రెండవ పట్టణ పోలీస్ సర్కిల్ ఆఫీసర్ నాయక్ అన్నారు. బుధవారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం ఉదయం సుమారు 11.45 గంటలకు కాకినాడ రేచర్లపేటకు చెందిన కుంచే ప్రభు తేజ అనే సుమారు 25 సంవత్సరాల వ్యక్తి కాకినాడ కోర్టు ఆవరణలోకి తీవ్ర రక్తపు గాయాలతో వెళ్లి తన విరోధులైన ఇంటి చుట్టుప్రక్కల వారు తన ఇంటి దగ్గర చాకుతో దాడి చేశారని తీవ్రంగా గాయపరిచారని పోలీస్ స్టేషన్‌కు వెళితే న్యాయం జరగదని కోర్టుకు వచ్చానని చెప్పగా అక్కడ ఉన్న కొంతమంది వీడియోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారన్నారు.ఈ సంఘటనపై ప్రాథమిక విచారణ చేపట్టగా కుంచే ప్రభుతేజను ఎవరు గాయపర్చలేదని, అతను చెప్పే ప్రదేశంలో ఈ రోజు అసలు ఎలాంటి గొడవ జరగలేదని తేలిందని మీడియాకు తెలిపారు. ఈ వ్యక్తి గతంలో 2021లో ఇలాగే తనకు తాను గాయాలు చేసుకుని వాటిని తీవ్ర రక్తపు గాయాలుగా హల్చల్ చేసి హాస్పిటల్‌లో జాయిన్ అవ్వగా సదరు కేసు క్రైం నెంబరు 184/2021 యు/ఎస్ 448, 324 ఆర్/డబ్ల్యూ 34 ఐపిసిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం సదరు కేసు ఫాల్స్ కేసుగా రిఫర్ చేయడం జరిగిందన్నారు. తన పూరిపాకను తానే కాల్చుకుని కేసు పెట్టగా క్రైం నెంబరు 374/2021 యు/ఎస్ 436 ఐపిసిగా కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేయగా ఏవిధమైన ఆధారాలు లేనందున సదరు కేసు యాక్షన్ డ్రాప్ చేయడం జరిగిందన్నారు. గతంలో కలెక్టరేట్ ముందు కిరోసిన్ పోసుకుని సూసైడ్ అటెంప్ట్ చేయగా 3 టౌన్ పోలీసులు క్రైం నెంబరు 98/2021 యు/ఎస్ 309 ఐపిసిగా కేసు నమోదు చేశామన్నారు. బుధవారం ప్రభుతేజ ముద్దాయిగా ఉన్న 375/2021 యు/ఎస్ 354, 323, 324, 506 ఐపిసి కేసులో

కోర్టుకు విచారణ వాయదాకు హాజరు కావాల్సి ఉండగా ప్రాథమిక విచారణలో కుంచే ప్రభుతేజ చెబుతున్న దాడి సంఘటన జరగలేదని తేలింది. ఇతనికి గాయాలు ఎలా అయ్యాయి అనేది పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో గాయపడిన కార్మికుడు బాణావత్ స్వామి

## - విషమ పరిస్థితిలో ఇంకా ముగ్గురు కార్మికులు

## -మృతుని కుటుంబానికి ఫ్యాక్టరీ ద్వారా రూ.50 లక్షల పరిహారం అందజేత



మృతుడి కుటుంబానికి ఫ్యాక్టరీ వారు అందించిన నష్టపరిహార చెక్కును అందజేస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్.

**జగ్గయ్యపేట, జూలై 10, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలోగల ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఈనెల 7వ తేదీన జరిగిన బాయిలర్ ప్రేలుడు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విజయవాడ మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బూదవాడ కార్మికుడు బాణావత్ స్వామి (30) మంగళవారం రాత్రి మృతి చెందాడు. ప్రమాదం జరిగిన రోజునే కార్మికుడు ఆవుల వెంకటేష్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిలో ఇంకా ముగ్గురు విజయవాడలో చికిత్స పొందుతున్నారు. బుధవారం బూదవాడ గ్రామంలో మృతి స్వామి అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడి కుటుంబానికి ఫ్యాక్టరీ వారు అందించిన రూ.50 లక్షల నష్టపరిహార చెక్కును, ఉద్యోగ హామీ పత్రాలను జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), రాష్ట్ర ఎస్‌టి కమిషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వడిత్యా శంకర్‌నాయక్, నందిగామ ఆర్‌డిఓ అందజేశారు. మృతునికి భార్య, 1వ, 2వ తరగతులు చదువుతున్న ఇరువురు కుమారులు ఉన్నారు. స్వామి మరణంతో కుటుంబ సభ్యులతోపాటు గ్రామ ప్రజల్లో విషాదం నెలకుంది. ఆల్ట్రాటెక్ ప్రమాద బాధితులను ఆదుకుంటామని రాష్ట్ర ఎస్‌టి కమిషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వడిత్యా శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం బూదవాడ విచ్చేసిన శంకర్‌నాయక్ మృతుడు స్వామి భౌతికశరీరంపై పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం, ఎస్‌టి కమిషన్, అధికార యంత్రాంగం, గిరిజన పెద్దలు అంతా సంఘటితంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఘోర ప్రమాదానాకి కారణమైన ఆల్ట్రాటెక్ యాజమాన్యంపై హత్యాయత్నం కేసు నమోదు చెయ్యాలని సిఐటియు నాయకులు డిమాండ్‌చేశారు.

# రూ.40 లక్షల విలువైన గంజాయి పట్టివేత

## చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా

**చింతూరుమోతుగూడెం జూన్ 10 ప్రభాతవార్త** అక్రమంగా రవాణాచేస్తున్న రూ॥40లక్షల విలువైన 800కేజిల గంజాయి మోతుగూడెం పోలీసులకు పట్టుబడింది.గంజాయిని తరలిస్తున్న రెండు వాహనాలను సీజ్ చేసిన పోలీసులు నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు.ఈ గంజాయి అక్రమ రవాణాతో సంబంధం ఉన్న మరో ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేయాల్సి ఉంది.దీనికి సంబంధించి చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా బుధవారం ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయిని అక్రమ రవాణా చేస్తున్నట్టు వచ్చిన పక్కాసమాచారంతో మోతుగూడెం పోలీసులు వాహనాల తనిఖిని చేపట్టారని,ఈ తనిఖిలో యంపి 07,జిఎ 2136 నెంబరుగల ఐసర్ వాహనంలో 22 బ్యాగుల్లో తరలిస్తున్న 550కేజిల గంజాయిని పట్టుకోవటం జరిగిందని,దీని విలువ సుమారు రూ॥27,50000(ఇరవైఏడులక్షల యాభైవేలు) ఉంటుందని,వాహనంతో పాటు గంజాయిని తరలిస్తున్న మధ్యప్రదేశ్‌కు చెందిన అమిత్‌గిరి,శివ్‌దయాల్‌ధోర్,అలోక్‌గౌతం అనే ముగ్గురి అరెస్టు చేయగా ఈ గంజాయి అక్రమ రవాణాతో సంబంధం ఉన్న రంజిత్‌మావి, గురుదేశ్‌గోస్వామి,సంజీవ్ అనే ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయాల్సి ఉందని,మరో హోండా అమేజ్ వాహనం పట్టుపడ్డారు.

# కాలుష్య నియంత్రణ మండలిని ప్రజలకు చేరువ చేయండి

## డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు

**విజయవాడ, జూలై 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిని ప్రజలకు చేరువ చేయాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ కాలుష్య మండలి అధికారులకు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయాలకు వెళ్లి తమ సమస్యలు తెలియజేసేందుకు ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రతిరోజు 2 గంటలపాటు నిర్దేశిత సమయాన్ని ప్రకటించాలని ఆదేశాలు ఇచ్చారు. బుధవారం తన నివాసంలో డిప్యూటీ సిఎం కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమావేశమయ్యారు. మండలి ప్రధాన కార్యాలయంతోపాటు రీజనల్, జోనల్‌కార్యాలయాల్లోనూ ప్రజలు తమ సమస్యలు తెలియజేసేందుకు సమయం కేటాయించాలన్నారు. మండలి వెబ్‌సైట్‌లో రాష్ట్రంలో వాయు, జల, శబ్ద కాలుష్యాల వివరాలపై ప్రజలకు అవగాహన కల్గించే విధంగా పొందుపరచాలని స్పష్టం చేశారు. ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల మధ్య ఫిర్యాదుల స్వీకరణ, సమస్యలు తెలుసుకునేందుకు

సమయం నిర్దేశిసానతమని మండలి సభ్య కార్యదర్శి బి.శ్రీధర్ తెలిపారు.

ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఎన్‌విభాస్కరరావు, కె.శ్రీరామమర్తి, పి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీమా విధానంలో రోగులకు వైద్యసేవలు - సీఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై10,ప్రభాతవార్తప్రతినిధి**వైద్యరంగాన్ని అత్యంత పటిష్టంగా నిర్వహించే దిశలో కార్యచరణ చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. వైద్యం, ఆరోగ్యం విషయంలో క్షేత్రస్థాయి నుంచి ప్రతి ఒక్కరికి ప్రయోజనం కల్పిస్తామన్నారు. కేంద్ర మార్గదర్శకాలను అనుసరిస్తూ, ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా వైద్యవిధానాలుంటా యన్నారు. ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా కాకుండా బీమా విధానంలో రోగులకు వైద్య సేవలందించేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సమావేశంలో ు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ కింద రూ.5 లక్షల వార్షిక పరిమితితో ట్రస్టు విధానంలో సేవలందిస్తోంది. త్వరలో దీని రూ.10 లక్షలకు పెంచబోతోంది. ఈ పరిమితి రాష్ట్రంలో రూ.25 లక్షల వరకు ఉంది. కేంద్రం కూడా బీమా విధానంపై సమాలోచనలు చేస్తోందని సీఎంకు వివరించారు. చంద్రబాబు స్పందిస్తూ రాష్ట్రంలోనూ బీమా విధానాన్ని అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టాం. తదనుగుణంగా శాఖాపరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. ఎక్కడ మేలైన విధానాలున్నాయో పరిశీలించండని సూచించారు. కొత్తగా ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రారంభించాలని నిర్ణయించే ముందు నిధుల లభ్యత ,సమీకరణ, నిర్వహణ ఖర్చులు, ఇతరత్రా అన్ని రకాలుగా ఆలోచించకుండానే వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దూకుడుగా వ్యవహరించిందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 5 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రవేశాలకు ఎన్ఎంసీ తొలి విడత తనిఖీల ద్వారా అనుమతులు ఇవ్వకపోవడం, నిర్మాణ పనుల్లో ప్రతిష్టంభన, వైద్య బోధకుల కొరత గురించి అధికారులు చెప్పినప్పుడు సీఎం వైవిధంగా స్పందించారు. గత జులై నుంచి గుత్తేదారులకు బిల్లులు చెల్లించలేదని అధికారులు సీఎంకు చెప్పారు. కేంద్రం నుంచి నిధుల ఎంతవరకు వస్తాయి,లోటు భర్తీ నిధి కేంద్ర నుంచి అదనంగా ఏమైె నా సా యం అం దు తుం దా,. తది తర అంశాలపై సమగ్ర నివేదిక అందించండని ఆదేశించా రు. మరో విడ త
ఔజీచీ2తితాూళ;ఁంప్ట
ఔజీచీ2తితాూళ;ఁంప్టసమావేశం ద్వా రా కొత్త వైద్య కళాశాలల్లో ప్రవేశాల ప్రారంభంపై స్పష్టత వస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తైనందున 2014కు ముందు ప్రారంభమైన కళాశాలల్లో స్థానికులకు మాత్రమే ప్రవేశాలు కల్పించేందుకు, రాష్ట్ర ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలకు రాష్ట్ర హోదా తొలగించేందుకు, అధికారులు చేసిన ఇతర ప్రతిపాదనలకు సీఎం ఆమోదించారు. సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆరోగ్యశ్రీ సీఈఓ లక్ష్మీషా డీఎంఈ నరసింహం పాల్గొన్నారు.

## మత్స్య ఎగుమతులు పెంచేందుకు చర్యలు : మంత్రి అచ్చెన్నాయుడు

### - నాలుగువేల పడవలకు శాటిలైట్ సిస్టం, గత ప్రభుత్వ డీజిల్ రాయితీ బాకీలు రూ.10కోట్లు విడుదల

**విజయవాడ, జులై 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మత్యసంపదను అభివృద్ధి చేయటంతోపాటు, ఎగుమతులను గణనీయంగా పెంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పాడిపరిశ్రమాభివృద్ధి, మత్యశాఖామాత్యులు కె.అచ్చెన్నాయుడు ప్రకటించారు. బుధవారం పెనమలూరులోని మత్యశాఖ కమీషనర్ కార్యాలయంలో మత్యశాఖ సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి పలు అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత 5ఏళ్ళుగా మత్యశాఖలో జరిగిన పథకాల అమలు పై నివేదికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 947 కిలోమీటర్ల సముద్రతీరం ఉందని తద్వారా మత్యసంపద ఉత్పత్తి, ఎగుమతులను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మత్యశాఖ అభివృద్ధిలో కేరళ, గుజరాత్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలను అధ్యయనం చేసి మన రాష్ట్రంలో వాటిని అమలు చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలన్నారు. మత్యశాఖలో నెలకొన్న పరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. గత ప్రభుత్వంలో మత్యకారులకు ఇవ్వాల్సిన డీజిల్ బకాయిలు రూ.10కోట్లను తక్షణమే చెల్లించాలని ఆదేశాలు జారీ చేసారు. గత ప్రభుత ్వ హయాంలో రాష్ట్రంలో మత్యశాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేసారని ఆరోపించారు. వేటనిషేధ సమయంలో మత్యకారులకు ఇచ్చే పరిహారం అనర్హులకు ఇచ్చారని, రీసర్వే చేసి అర్హులైన లబ్దిదారులను ఎంపికచేయాలని ఆదేశించారు. బుడగట్ల పాలెం, పూడిమడక, కొత్తపట్నం, ఒడరేవు, బియ్యపుతిప్ప, ఫిషి ంగ్ హార్బర్ ప్రస్తుత స్థితిగతులపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. 2014-19 కాలంలో మత్యశాఖలో అమలయిన పథకాలను పునరుద్దరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తరచు మత్యకారుల మధ్య తలెత్తుతున్న వివాదాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, మత్యకారులకు షెల్టర్‌ల నిర్మాణంపై ప్రణాళికలు రూపొందించాలన్నారు. విజయవాడ, కలిదిండిలో ఉన్న ఆక్వాహబ్ మాదిరిగా జిల్లాకేంద్రాల్లో ఆక్వాహబ్‌ల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఆదేశించారు. ప్రకృతి వైపరిత్యాల సమయంలో వేటకు వెళ్ళిన మత్యకారులు క్షేమంగా తిరిగి వచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా తొలిదశలో 4వేల పడవలకు శాటిలైట్ సిస్టం ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మిగిలిన 16వేల పడవలకు దశలవారీగా శాటిలైట్ సిస్టం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, హార్టీకల్చర్, ఆక్వాకల్చర్, మత్యశాఖల కార్యదర్శి బాబు.ఏ, మత్యశాఖ కమీషనర్ ఏ.సూర్యకుమారి, అదనపు సంచాలకులు డాక్టర్ ఎస్.అంజలి పాల్గొన్నారు.



మత్యశాఖ సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

## వ్యక్తిగత, పరిసరాల పరిభ్రతతో డయేరియా, మలేరియా, డెంగ్యూలకు చెక్

### - తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



**తిరుపతిరూరల్, జూలై 10 ప్రభాతవార్త:** వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే డయేరియా, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి ప్రమాదకరమైన రోగాలుబారినపడకుండా ఉండవచ్చునని తిరుపతిజిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ జూలై01 నుండి ఆగష్టు 31వరకు నిర్వాహణలో భాగంగా బుధవారం మంగళంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని కలెక్టర్ ఎమ్మెల్యే పులివర్తి నానితో కలిసి ప్రారంభించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత ఫ్రైడే డ్రై డే పాటించడం ద్వారా ప్రాణాంతకర వ్యాధులుబారిన పడకుండా ఉండవచ్చునని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూలై, ఆగష్టు రెండు మాసాలు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వాహణ మేరకు జూల ై01 నుండి మన రాష్ట్రంలో ఆరోగ్యశాఖ మంత్రి ప్రారంభించారని తెలిపారు. తిరుపతిజిల్లాలో గడచిన 3,4 నెలలు కాలవ్యవధిలో అతిసారం కేసులు నమోదైనట్లు తెలిపారు. తిరుపతి పట్టణ పరిసర ప్రాంతాలలో డెంగ్యూ కేసులు నమోదైనట్లు తెలిపారు. నీటి నిల్వలు చాలాకాలం పాటు ఉండటం ద్వారా కూడా డెంగ్యూ కేసులు వస్తున్నాయని తెలిపారు. స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌లో భాగంగా వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. కాచిన వేడి నీటినే త్రాగాలని సూచించారు. అందులో భాగంగా జూలై 10న చంద్రగిరి ఎమ్మెల్యే నానితో కలిసి ప్రత్యేక డ్రై కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. శానిటేషన్ కార్యక్రమాలపై అధికారులు మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు. డ్రేనేజ్ కాల్వలను తరచూ క్లీన్ చేయడం, ఫ్రైడే డ్రై డేగా పాటించి, ప్రతి శుక్రవారం ఇంట్లో వున్న నీటి నిల్వలను తొలగించినట్లయితే డెంగ్యూ లార్వా పెరగడానికి అవకాశం లేకుండా అరికట్టవచ్చునని తెలిపారు. పంచాయతి సిబ్బంది, మునిసిఫల్ అధికారులు డ్రైన్స్ అన్నింటిని తరుచుగా శుభ్రపరచడం ద్వారా నీటి ప్రవాహం ఉన్నట్లయితే దోమలు రావని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా డ్రై డే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నాలుగైదు నెలలు పాటు పాటించినట్లయితే అతిసారం, డెంగ్యూ, మలేరియా కేసులను అరికట్టవచ్చునని తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే అభివృద్ధిలో మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. మంగళంలో నిర్వహించిన ప్రత్యేక ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. మంగళం ఉమ్మడి పంచాయతిలను ఆదర్శ పంచాయతిలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఆయా గ్రామ పంచాయతిలలో గంజాయి వంటి మత్తు పదార్థాలు అరికడతామని తెలిపారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా చూస్తామని తెలిపారు. మంగళం 5గ్రామ పంచాయతిలకు సంబంధించి ప్రత్యేక పోలీసు స్టేషన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల హామీలలో భాగంగా మంగళంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ఇండ్లు లేని పేదలకు ఇళ్లు, త్రాగునీటి సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పంచాయతి అధికారి సుశీలాదేవి, డివిజనల్ పంచాయతి అధికారిణి రూపారాణి, డిఎంహెచ్‌వో డాక్టర్ శ్రీహరి, డిఐఓ శాంతి కుమారి, తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకులపై లాఠీ చార్జి

**తార్నాక, జులై 10 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నాటి తెలంగాణ ఉద్యమం సమయంలో జరిగిన ఘటనలు గుర్తుకొచ్చేవిధంగా ఆందోళనలు జరిగాయి. ఇటివల డీఎస్సీ పరీక్షను మూడు నెలలపాటు వాయిదా వేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు ఆందోళ నలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బుధవారం ఉస్మా నియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాం గణంలో డీఎస్సీ అభ్యర్థులకు మద్దతు తెలిపుతూ బీఆర్ఎస్ విద్యార్థి సంఘాలు ఆందోళన నిర్వహించారు. ఈ నిరస నను అడ్డుకునేందుకు ఓ.యూ పోలీసులు భారీ సంఖ్యలో చేరుకొని ప్రయత్నించారు. నిరసనలో పాల్గొన్న విద్యార్థి నాయకులను అరెస్టు చేసేందుకు ప్రయత్నిం చడంతో విద్యార్థులకు పోలీసులకు మధ్య తోపు లాట జరిగింది. దీంతో విద్యార్థి సంఘాల నాయ కులపై పోలీసులు లాఠి ఝులిపించారు. అనంతరం నిరసన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మరో వైపు న్యూస్ కవర్ చేసేందుకు వెళ్లిన విలేకరి శ్రీచరణ్‌ను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకెళ్లారు.

ఈ న్యూస్ వివిధ సామాజిక మాధ్యమాలు, టీవీలల్లో ప్రచారం కావడంతో విలేకరిని పిఎస్ నుంచి పంపించారు.

### సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షోరూమ్స్‌లో

## విజయవంతమైన ఆషాఢమాసం సేల్స్

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త :** తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాల్లో ఆషాఢమాసానికి ఉన్న ప్రత్యేకత నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షోరూమ్స్ వారు భారీ తగ్గింపు ధరలతో సరికొత్త ఆఫర్ ప్రకటించారు. కిలోల్లో షాపింగ్ చేసి టన్నుల్లో ఆనందాన్ని పొందమంటూ ఆషాఢం నం.1 కిలో సేల్స్‌లో భాగంగా 66 శాతం వరకు తగ్గింపు ధరలకు అన్ని రకాల వస్త్రాలపై సరికొత్త స్టాక్‌ను విక్రయిస్తున్నారు. అంతేకాదు హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంక్ డెబిట్, క్రెడిట్ కార్డుపై ఈఎంఐ సదుపాయాన్ని కల్పించడంతో పాటు రూ.5000 వరకు తక్షణ డిస్కౌంట్‌ను అందజేస్తున్నారు. కస్టమర్ల అభిరుచుల మేరకు కంచి, ధర్మవరం, ఆరణి, ఉప్పాడ, పోచంపల్లి అదే విధంగా డిజైనర్ శారీస్, హై ఫ్యాన్సీ శారీస్, క్యాటలాగ్ శారీస్, కిడ్స్‌వేర్ వంటి వైవిధ్యభరిత వస్త్రశ్రేణిని అందుబాటులో ఉంచారు. తమ రెండు రాష్ట్రాల లోని షోరూమ్‌లలో ఆషాఢం నం.1 కిలో సేల్స్ ఆఫర్‌ను వినియోగించుకోవాల్సిందిగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని మహిళాలోకం షోరూమ్‌లకు పెద్ద ఎత్తున తరలిరావడం విశేషం. ఈ ఏడాది ఆషాఢమాస వేడుకల సందర్భంగా వస్త్రప్రియుల నుంచి న భూతో తరహాలో లభిస్తున్న అనూహ్య స్పందన పట్ల సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నిర్వాహకులు ఒక పత్రికా ప్రకటనలో తమ ఆనందాన్ని, కృతజ్ఞతనూ వ్యక్తం చేస్తున్నారు.




అంతేకాకుండా గతంలో లేని విధంగా ఈ ఏడాది ఆషాఢం నం.1 కిలో సేల్స్‌ను మరింత ఆకర్షణీయంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి రోజూ వెరైటీలతో కూడిన సరికొత్త స్టాక్‌ను వస్త్రప్రియుల ఎంపిక కోసం తమ షోరూమ్‌లను తరలిస్తున్నారు. ఈ వాస్తవాన్ని వస్త్రప్రియుల దృష్టికి తీసుకువస్తూ అందుబాటులో ఉన్న అందమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నిర్వాహకులు కోరుతున్నారు.

## ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

### డైరెక్టర్ కర్ణన్‌కు ఏఐటీయూసి విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త :** నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న 17 వేల మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ఆధ్వర్యంలో ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులకు 510 జీవోలో అన్యాయం జరిగిన 4000 మందికి న్యాయం చేయాలనీ, పిఆర్‌సి సందర్భంగా రావాల్సిన ఏడు నెలల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. కాగా, ఈ విజ్ఞప్తిపై కర్ణన్ స్పందిస్తూ ప్రతీ నెలా 5వ తేదీ లోపు వేతనాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. దీంతో నేటి నుంచి నిర్వహించ తలపెట్టిన సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించిన ఏఐటీయూసీ నేతలు ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు ఉద్యోగుల పరిస్థితిని గమనించి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి నిధులు సమకూర్చి ఉద్యోగులకు జీతాలు చెల్లించినందుకు ఆయనను అభినందిస్తూ పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేశ్ ఖన్నా మాట్లాడుతూ 510 జీవోలో అన్యాయం జరిగిన ఉద్యోగులందరికీ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు సారంగుల బాలసుబ్రహ్మణ్యం, సురేష్ గౌడ్, ఆయుష్ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్, న్యూట్రీషన్ కౌన్సిలర్ గణేశ్, జ్యోతి, సోమశేఖరన తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాసమస్యలు పట్టించుకోని కాంగ్రెస్

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచినప్పటికీ రియల్ ఎస్టేట్ దగ్గర వసూళ్లు తప్ప కాంగ్రెస్ ప్రజా సమస్యలు పట్టించుకోవటం.
ఔజీచీ2తితాూళ;ఁంప్ట


బుధవారం హైదరాబాద్‌లో జరిగిన మేథోమథన సదస్సులో ఐక్యతను చాటుతున్న ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావు, గుజ్జ కృష్ణ, ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్, వేముల రామకృష్ణ, మల్లేష్‌యాదవ్ తదితరులు

### పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టేదాకా

## దేశవ్యాప్తంగా మిలిటెంట్ పోరాటాలు

### బిసిల మేథోమథన సదస్సులో తీర్మానం

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 10 ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో వారికి 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించేంతవరకు దేశవా ్యప్తంగా మిలిటెంట్ పోరాటాలు చేయాలని బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన బిసిల మేథోమథన సదస్సు ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనగణనలో బిసి కులగణన చేపట్టాలని, పంచాయితీరాజ్ సంస్థల్లో బిసిల రిజర్వేషన్‌లను 34 శాతం నుంచి 52 శాతంకు పెంచాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని సదస్సు డిమాండ్ చేసింది. ఈ సదస్సులో పలువురు ప్రొఫెసర్లు, 28ఉద్యోగసంఘాలు, 48బిసి కుల సంఘాలు, 36బిసి సంఘాలు పాల్గొన్నాయి. జాతీయ బిసి సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ మేథోమదన సదస్సులో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ అసెంబ్లీ-పార్లమెంట్ సీట్లను 100 శాతంకు పెంచాలని, నామినేటేడ్ పద్ధతిలో ఆంగ్లో-ఇండియన్‌లకు ఇచ్ ్చన మాదిరిగా బిసిలను నామి నేటేడ్ చేయాలని డిమాండ్ చేశారు. వి.హనుమం తరావు ప్రసంగిస్తూ బిసిలలో ఐక్యత లేకపోవడం వల్లనే డిమాండ్లు అమలు జరగడంలేదని విచారం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టించే బాధ్యతను తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

ఈ సదస్సుకు బిసి ఫ్రంట్ ఛైర్మన్ గోరిగె మల్లేష్ యాదవ్ అధ్యక్షత వహించగా సమన్వయ కర్తగా సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ వ్యవహరించారు. సదస్సులో బిసి నాయకులు ఎర్ర సత్యనారాయణ, గుజ్జ సత్యం, లాల్ కృష్ణ, ప్రొఫె సర్ ఎం.భాగయ్య, నీల వెంకటేష్, కొల జనార్ధన్, వేముల రామకృష్ణ, జిల్లపల్లిఅంజీ, అనంతయ్య, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


బుధవారం హైదరాబాద్‌లో జరిగిన ఆర్‌ఎంపి, పిఎంపి సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ కోదండరామ్

## ఆర్‌ఎంపి, పిఎంపి సేవలను మెరుగు పరిచేలా ప్రభుత్వంపై ఒత్తిడి: కోదండరామ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూలై 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేద ప్రజలకు ప్రాథమికస్థాయిలో వైద్యసేవలందిస్తున్న గ్రామీణ వైద్యులైన ఆర్‌ఎంపి, పిఎంపి వైద్యుల సేవలను మెరుగుపరిచే విధంగా సిఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తానని తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ఆర్‌ఎంపి, పిఎంపి సంఘం అధ్యక్షుడు వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన జీవోలను అమలు చేసి వారికి శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్లు జారీ చేసి వారి స్థాయిలో వైద్యం అందేలా చూడాలని, కాని వారిపై అకారణంగా కేసులు బనాయించడం, అరెస్టు చేయడం అనేది ఈ సమస్యకు పరిష్కారం కాదన్నారు. ఆర్‌ఎంపి, పిఎంపి సంఘాల ఫెడరేషన్ అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిఎస్‌ఎంసి ఆర్‌ఎంపి, పిఎంపిలపై దాడులు నిలపివేయాలని, వీరిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా 2009 ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని, శిక్షణ తరగతులు ప్రారంభించాలన్నారు.

ఉమ్మడి వేదిక సభ ఫెడరేషన్ అధ్యక్షుడు చొప్పరి శంకర్‌ముదిరాజ్, డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి, జనవిజ్ఞానవేదిక ప్రతినిధి రమేశ్, బాలబ్రహ్మాచారి, పూలగంమోహన్, హుస్సేన్, వెంకటరెడ్డి, పంగ మల్లేషం, హరిబాబు, రాజమౌళి, రమాశంకర్, రవిశంకర్, తాహెర్, పిట్టల నాగేశ్వరరావు, గాదాసు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎస్‌ఆర్టీసీ నోటిఫికేషన్‌పై ఫేక్ ప్రచారాన్ని నమ్మొద్దు

### టీజీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త :** టీజీఎస్‌ఆర్టీసీలో ఖాళీల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ విడుదలైందంటూ జరుగుతున్న ప్రచారాన్ని నమ్మొద్దని ఆ సంస్థ ఎండి విసి సజ్జన్నార్ పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలంటూ కొన్ని లింక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయనీ, అవన్నీ ఫేక్ అని స్పష్టం చేశారు. ఈమేరకు సజ్జన్నార్ బుధవారం ఎక్స్ వేదికగా స్పందించారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలసిందే. అయితే, దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైందంటూ సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం ప్రారంభమైంది ఈ నేపథ్యంలో ఆర్టీసీ ఉద్యోగార్థులకు ముఖ్య గమనిక అంటూ ఆయన చేసిన ట్వీట్‌లో సంస్థలో 3035 ఉద్యోగాల భర్తీకి సంబంధించి కసరత్తు ప్రారంభమైందన్నారు. కానీ, నోటిఫికేషన్ విడుదలైందంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదన్నారు. ఈ ఫేక్ ప్రచారంలో ఉద్యోగార్థుల అర్హతలు, దరఖాస్తు ఫీజు, తదితర వివరాలను కూడా పేర్కొన్నారని తెలిపారు. అలాంటి లింక్‌లను ఉద్యోగార్థులు నమ్మవద్దనీ, క్లిక్ చేసి వ్యక్తిగత వివరాలను నమోదు చేయవద్దని సూచించారు.

## బోనాలు, మొహర్రం పండుగలకు కర్ణాటక ఏనుగు

### ఫలించిన మంత్రి కొండా సురేఖ ప్రయత్నాలు

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బోనాల ఉత్సవాల్లో అమ్మవారి అంబారీ ఊరేగింపుతో పాటు మొహర్రం పండుగ నిమిత్తం తెలంగాణకు ఏనుగు(రూపవతి)ను తరలించేందుకు కర్ణాటక అటవీ శాఖ అంగీకరించింది. ఈమేరకు మంత్రి కొండాసురేఖ చేసిన ప్రయత్నాలు ఫలించాయి. మంత్రి కొండా కర్నాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో ఈ విషయంపై పలు మార్లు చర్చించి ఏనుగు తరలింపునకు ఆమోదం తెలిపేలా చర్యలు చేపట్టారు. దీంతో కర్నాటక దావణగిరిలోని పాంచాచార్య మందిర ట్రస్టు నుంచి ఏనుగును తీసుకొచ్చేందుకు మార్గం సుగమమైంది. అటవీ చట్టాలను అనుసరించి ఏనుగు తరలింపులో పాటించాల్సిన జాగ్రత్తలు, పర్యవేక్షణ తదితర అన్ని మార్గదర్శకాలను అనుసరించి ఏనుగును రాష్ట్రానికి తీసుకు రానున్నట్లు మంత్రికొండా తెలిపారు. ఏనుగు రాష్ట్రానికి చేరుకున్న తరువాత పోషణ, విశ్రాంతి తదితర అంశాలకు సంబంధించి అటవీ చట్టాలను పాటించాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు.

## వినియోగదారుల ఫిర్యాదులపై తక్షణం స్పందించండి

### ఇంథన శాఖ కార్యదర్శి, ట్రాన్స్కో, జెన్కో సిఎండి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త :** వినియోగదారుల విద్యుత్ ఫిర్యాదులపై వెంటనే స్పందించి, వాటిని పరిష్కరించాలని ఇంథన శాఖ కార్యదర్శి, ట్రాన్స్కో, జెన్కో సిఎండి రోనాల్డ రోస్ అధికారులను అదేశించారు. హైదరాబాద్‌లో సర్కిళ్ల వారీగా జరిగిన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ వినియోగదారులకు నిత్యం అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలన్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో బిఆర్ఎస్ చెలగాటం

### తమ్ముడు కెటిఆర్... అమెరికాకు వెళ్లేందుకు ఫ్లైట్ టికెట్ డబ్బులు లేని రోజులు మరిచావా?

### టిపిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధుయాష్కీ

**హైదరాబాద్, జూలై 10,ప్రభాతవార్త :** ఉద్యోగ ప్రకటన నోటిఫికేషన్‌లను వాయిదావేయాలనే దుర్మార్గమైె డిమాండ్ ముందుకు తెచ్చి నిరుద్యోగుల జీవితాలతో బిఆర్ఎస్ చెలగాటమాడుతోందని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ ఆరోపించారు. హైదరాబాద్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ళపాలనలో ఏలాంటి రిక్రూట్‌మెంట్ కోసం నోటిఫికేషన్లు జారీచేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉద్యోగ కల్పన కోసం కృషిచేస్తున్నామని ఆయన వివరించారు. ఎంతోమంది నిరుద్యోగులు తల్లుల పుస్తెల తాళ్ళను తాకట్టు పెట్టి మరీ, ఏళ్ళతరబడి నుంచి ఉద్యోగాలకోసం ప్రిపేర్ అవుతున్నారని ఇప్పుడు నోటిఫికేషన్ వాయిదా వేయమనడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగులు స్వేచ్ఛగా పరీక్షలురాసేందుకు సిద్ధం అవుతున్న తరుణంలో కావాలనే కుట్ర చేసి పరీక్షలను ఆపేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆయన అనుమానం వ్యక్తంచేశారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చినట్రైనింగ్ సెంటర్లు స్వార్థం కోసం వాయిదా డిమాండ్‌ను బిఆర్ఎస్ నేతలు వినిపిస్తున్నారని ఆయన ఆరోపించారు. శిక్షణపేరుతో కోట్లాది రూపాయల మాఫియా నడుస్తున్నదని ఆయన ఆరోపించారు. పరీక్షలువాయిదా వేస్తే, ఫీజుల పేరుతో నిరుద్యోగుల రక్తం తాగదామని చూస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే ప్రత్యేక దృష్టిని సారించి సీనియర్ ఐపిఎస్ అదికారులు నియమించి కుట్ర కోణాన్ని వెలికితీయాల్సిన అవసరం ఉందని యాష్కీ సూచించారు. ఇక కెటిఆర్ తమ్ముడూ! అమెరికా వెళ్ళేందుకు ఫ్లైట్ టికెట్లు కొనేందుకు కూడా డబ్బులు లేని రోజులను మరిచిపోయావా అని మధుయాష్కీ ఎద్దేవాచేశారు. తెలంగాణ రాకముందు మీ అయ్యా కొడుకులు, రబ్బరు చెప్పుల మీ బావ ఆస్తులు ఎన్ని ?ఇప్పుడు ఎన్ని లెక్క చెబుతావా అని మధుయాష్కీ ప్రశ్నించారు. దుబాయిలో ఆస్తులు ఎట్లా కూడబెట్టారో మాకు తెలియదనుకున్నారా అని అని మధు నిలదీశారు. కెసిఆర్ కుటుంబం దోచుకున్నది చాలక సిగ్గులేకుండా ఢిల్లీకి పోయి లిక్కర్ స్కామ్‌లో కూడా ఇరుకున్నదని విమర్శించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికపై కార్యకర్తల్లో కొంత ఆందోళన ఉన్న మాట వాస్తవమే అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు చెమటోడ్చి తమ రక్తాన్ని ధారపోశారని అన్ని కేసులు ఎదర్కొన్నారని గుర్తుచేశారు. సిఎంగా రేవంత్‌రెడ్డి ఎన్నికైనారని అదే విధంగా ఆయన పార్టీ అధ్యక్షకాలం కూడా ముగిసిందని పిసిసి ఇతరులకు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## ప్రతీ ఇంట్లో జరిగే కథ 'సారంగదరియా'

హీరో నవీన్ చంద్ర



రాజా రవీంద్ర ప్రధానపాత్రల్లో సాయిజా క్రియేషన్స్ పతాకంపై చల్లపల్లి చలపతి రావు దివ్య ఆశీస్సులతో ఉమాదేవి, శరత్ చంద్ర నిర్మాతలుగా పద్మారావు అబ్బిశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'సారంగదరియా'. ఈ సినిమాను జులై 12న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. హీరో నిఖిల్ రిలీజ్ చేసిన ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది. ఈకార్యక్రమానికి హీరో నవీన్ చంద్ర ముఖ్య అతిథిగా విచ్చేసి బిగ్‌టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. ఈ ఈవెంట్‌లో.. హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ, 'సారంగదరియా జులై 12న రాబోతోంది. మంచి థియేటర్లు దొరికాయని చెబుతున్నారు. అందరూ థియేటర్‌కు వెళ్లిసినిమాను చూడండి. రాజా రవీంద్ర నాకు ఫ్యామిలీ వంటి వారు. ఎన్నో యేళ్ల నుంచి ఇండస్ట్రీలో ఉంటూ, మా లాంటి కొత్త యాక్టర్లకు సపోర్ట్, గైడెన్స్ ఇస్తూ ఎంకరేజ్ చేస్తుంటారు అని అన్నారు. నటుడు రాజా రవీంద్ర మాట్లాడుతూ, 'మా ఈవెంట్‌కు అడగ్గానే వచ్చిన నవీన్ చంద్రకి థాంక్స్. మహేష్ ఈ చిత్రానికి మేనేజర్‌గా పని చేశాడు. మా డైరెక్టర్ సినిమా గురించి ట్రైలర్‌లోనే మొత్తం చెప్పేశాడు అని అన్నారు. నిర్మాత శరత్ చంద్ర చల్లపల్లి మాట్లాడుతూ, మా డైరెక్టర్ పండు వచ్చాకే ఈ సినిమా టీం ఫాం అయింది. ఈ చిత్రానికి మహేష్ చాలా కష్టపడ్డాడు. మా మ్యూజిక్ డైరెక్టర్ ఎపి చాలా మంచి సంగీతాన్ని ఇచ్చారు. మా చిత్రం జులై 12న రాబోతోంది అన్నారు. దర్శకుడు పండు మాట్లాడుతూ, మా సినిమా ఈవెంట్‌కు గెస్టుగా వచ్చిన నవీర్ చంద్రకి థాంక్స్ అన్నారు. ఈ కథను చెప్పినప్పుడు సహజంగా ఎవ్వరూ ఒప్పుకోరు. కానీ మా సాయిజా ప్రొడక్షన్స్ అధినేత శరత్ వెంటనే ఒప్పుకున్నారు అన్నారు. డిస్ట్రిబ్యూటర్ విశ్వనాథ్ మాట్లాడుతూ, ఈసినిమాను చూశాను. నాకు చాలా నచ్చింది. అందుకే రెండు తెలుగు రాష్ట్రాల్లో సినిమాను రిలీజ్ చేసేందుకు ముందుకు వచ్చాను అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎబెనెజర్ పాల్ మాట్లాడుతూ, మా దర్శకుడు పండు చాలా సున్నితమైన మనస్తత్వం కలవాడు. ప్రతీ ట్యూన్ ఎంతో చర్చించి ఫైన్ చేసే వాళ్లం అని అన్నారు. నటుడు మోయిన్ మాట్లాడుతూ, మా లాంటి కొత్త వారిని నమ్మి ఇంత బాగా నిర్మించిన నిర్మాత శరత్ గారికి థాంక్స్ అన్నారు. నటుడు మోహిత్ మాట్లాడుతూ, ఈ చిత్రంలో నేనుసాయి అనేపాత్రను పోషించానుఅన్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాత మహేష్ మాట్లాడుతూ, నాకు ఈ చిత్రంలో పండు మంచి పాత్రను ఇచ్చారు అన్నారు. నటి యశస్విని మాట్లాడుతూ, మా లాంటి చిన్న చిత్రాలను సపోర్ట్ చేసేందుకు వచ్చిన నవీన్ చంద్రకి థాంక్స్ అన్నారు.

## ఆగస్టు 2న 'ఆపరేషన్ రావణ్'

రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా ఆపరేషన్ రావణ్. ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట సత్య రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఆపరేషన్ రావణ్ సినిమా ఆగస్టు 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ వస్తోంది. ఈసినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీపాల్ మాట్లాడుతూ, ఆపరేషన్ రావన్ సినిమాకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేయడం హ్యాపీగా ఉంది అన్నారు. లిరిసిస్ట్ పూర్ణాచారి మాట్లాడుతూ, మా ఆపరేషన్ రావణ్ ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి వచ్చిన హీరో విశ్వక్ సేన్‌కి థ్యాంక్స్. హీరో రక్షిత్ గారు ఈ మూవీలో బాగా పర్ఫామ్ చేశారుఅన్నారు. హీరోయిన్ సంగీర్త విపిన్ మాట్లాడుతూ, ఆపరేషన్ రావణ్ ట్రైలర్ మీకు నచ్చిందని ఆశిస్తున్నా. ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శకుడు వెంకట సత్యకి థాంక్స్ అన్నారు. కమెడియన్ రాకెట్ రాఘవ మాట్లాడుతూ, ఆపరేషన్ రావణ్ మూవీలో మీకు మంచి వినోదాన్ని అందించబోతున్నా. ఈ సినిమాలో నాది జర్నలిస్ట్ క్యారెక్టర్ అన్నారు. రైటర్ లక్ష్మీ లోహిత్ మాట్లాడుతూ, మతి ఎంతో గతి అంతే అనే సూక్తి ఉంది. మన ఆలోచనలు ఎలా ఉంటాయో జీవితం అలాగే ఉంటుంది. ఈ లైన్‌తో మా డైరెక్టర్ వెంకట సత్య ఆపరేషన్ రావణ్ సినిమాను రూపొందించారు అన్నారు. లిరిసిస్ట్ ప్రణవం మాట్లాడుతూ, ఆపరేషన్ రావణ్‌లో పాటలు రాసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ వెంకట సత్యకి థాంక్స్. పూర్ణాచారి ఒక పాట రాస్తే మిగతా సాంగ్స్ నేను రాశాను అన్నారు. ఎడిటర్ సత్య మాట్లాడుతూ, మీ ఆలోచనలే మీ శత్రువులు అనే ట్యాగ్ లైన్‌తో ఆపరేషన్ రావణ్ సినిమాను రూపొందించారు అన్నారు. డైరెక్టర్ వెంకటసత్య మాట్లాడుతూ, మా ఆపరేషన్ రావణ్ ట్రైలర్ లాంచ్‌కు మీరో విశ్వక్ రావడం సంతోషంగా ఉందన్నారు. హీరో రక్షిత్ అట్లూరి మాట్లాడుతూ, ఆపరేషన్ రావణ్ ట్రైలర్‌లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన విశ్వక్‌కి థాంక్స్అన్నారు. హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ, ఆపరేషన్‌రావణ్ సినిమా ట్రైలర్ ప్రామిసింగ్‌గా ఉందన్నారు.



## 'మెర్జ్' సినిమా పూజ షురూ

లేడీ లయన్ క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నంబర్ 03 రాజు గుడిగుంట్ల నిర్మాణంలో నూతన దర్శకుడు బి.విక్రమ్ ప్రసాద్ దర్శకత్వం 'మెర్జ్' అనే చిత్రం 10.7.2024న హైదరాబాద్‌లోని శ్రీ భద్రకాళి పీఠంలో డా.సింధు మాతాజీ ఆశీస్సులతో ఘనంగా ప్రారంభం జరుపుకుంది. ఈ చిత్రంలో జబర్దస్త్ రాము, అంబటి శ్రీను, శక్తిచైతన్య, పెరికలు మాధురి, హరి తేజ, చంటి, దిలీప్, బాలరాజు, తదితరులు తారాగణం నటించనున్నారు. పూజ అనంతరం రాజు గుడిగుంట్ల మీడియాతో మాట్లాడుతూ, ఈ చిత్రం మొదటి షెడ్యూల్ ఈ నెల 15న విజయవాడలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. నూతన దర్శకుడు విక్రమ్ ప్రసాద్ ఈ చిత్రం సైన్స్‌ఫిక్షన్ తరహాలో రొటీన్ కథకు భిన్నంగా ఉండబోతుంది అని తెలిపారు.



## బ్లాక్ బస్టర్ మూవీ 'పొలిమేర 3'

టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ హారర్ థ్రిల్లర్ 'పొలిమేర 3' అనౌన్స్‌మెంట్ వచ్చేసింది. ఈ చిత్రానికి అనిల్ విశ్వనాథ్ దర్శత్వం వహించనున్నారు. నిర్మాత భోగేంద్ర గుప్తాతో కలిసి వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి పొలిమేర 3 నిర్మించనున్నారు. పొలిమేర 3 అనౌన్స్‌మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన విడియో ఆసక్తి కలిగిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ పూర్తియింది. ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభించబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. పొలిమేర 3లో సత్యం రాజేష్, బాలాదిత్య, కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రవి వర్మ, రాకేందు మౌళి, చిత్రం శ్రీను, సాహిత్య దాసరి ప్రధాన పాత్రల్లో నటించనున్నారు.






## 'బృంద' టీజర్ విడుదల

అంతా ముగిసి పోయిందనుకున్న సమయంలో వెలుగు రేఖలా కనిపించింది ఆమె ఉనికి. అదెలా సాధ్య మైందో తెలుసుకోవాలంటే, చెడు మీద మంచి సాధించిన విజయాన్ని ఆస్వాదించాలంటే మీరు సిద్ధం కావాల్సిందే. సోనీ లివ్‌లో ఆగస్టు 2న బృంద వెబ్‌సిరీస్ విడుదల కానుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, మరాఠీ, బెంగాలి, హిందీలో ఈ సిరీస్ విడుదల కానుంది. సిరీస్ రచయిత, దర్శకుడు సూర్య మనోజ్ వంగాల మాట్లాడుతూ, సోనీ లివ్ ద్వారా ప్యాన్ ఇండియా ఆడియన్స్‌ని బృంద సిరీస్‌తో పలకరించడానికి నాకు థ్రిల్‌గా ఉంది. బృంద ఆద్యంతం సస్పెన్స్‌తో సాగుతుంది. కథానుగుణంగా బృంద పాత్రలో అత్యద్భుతమైన లేయర్స్‌ని జనాలు విట్‌నెట్ చేస్తారు. త్రిషతో పనిచేయడం చాలా ఆనందంగా అనిపించింది. ఇప్పటి వరకూ ఈ జోనర్‌లో వచ్చిన సినిమాలకు సరికొత్త నిర్వచనం చెప్పేలా ఉంటుంది అని అన్నారు. సూర్య మనోజ్ వంగాలా గ్రిప్పింగ్‌గా రాసి, అద్భుతంగా డైరెక్ట్ చేసిన సిరీస్ బృంద. టాలెంటెడ్ సౌత్ క్వీన్ త్రిష కృష్ణన్ ఈ సిరీస్‌తోనే ఒటిటి ఎంట్రీ ఇస్తున్నారు. దినేష్ కె బాబు సినిమాటోగ్రఫీ ఈ సిరీస్‌కి హైలైట్ కానుంది అన్నారు. ఇంద్రజిత్ సుకుమారన్, జయప్రకాష్, ఆమని, రవీంద్ర విజయ్, ఆనంద్ సామి, రాకేందు మౌళితో పాటు పలువురు ప్రముఖ నటీనటులు ఈ సిరీస్‌లో కీలక పాత్ర్లో నటించారు. డ్రామా, క్రైమ్, మిస్టరీ అంశాలతో చూసినంత సేపూ ఒళ్లు గగుర్పొడిచేలా సాగుతుంది బృంద సిరీస్.



## విఎన్ ఆదిత్య రూపకల్పనలో 'డల్లాస్'

విఎన్ ఆదిత్య తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని దర్శకుడు. మనసంతా నువ్వే, శ్రీరామ్, నేనున్నాను వంటి సూపర్ హిట్ చిత్రాలతో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆయన డైరెక్షన్‌లో సినిమా వస్తుందంటే, మంచి ఫీల్ గుడ్ లవ్ స్టోరీ, లేదంటే కమర్షియల్ హంగులతో ఉన్న సందేశాత్మక చిత్రం అని ప్రేక్షకులు భావిస్తూ ఉంటారు. ఈ క్రమంలో విఎన్ ఆదిత్య సినిమాలకు సంబంధించి మరో కొత్త అప్‌డేట్ వచ్చేసింది. త్వరలోనే విఎన్ ఆదిత్య దర్శకత్వంలో మరో కొత్త సినిమా రాబోతుంది. ఒఎంజి ప్రొడక్షన్ హౌస్ అనే కొత్త నిర్మాణ సంస్థలో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మాతగా విఎన్ ఆదిత్య డైరెక్షన్‌లో కొత్త సినిమా రాబోతు న్నట్లు చిత్ర బృందం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయులు మాత్రమే కాకుండా, విదేశీయులు అనగా అమెరికన్స్, స్పానిషన పీపుల్, ఆఫ్రికన్స్, యూరోపియన్స్, ఏషియన్స్, ఇండియన్స్ మరీ ముఖ్యంగా తమిళ్, కన్నడ, తెలుగు వారు భారీ సంఖ్యలో ఈ సినిమాలో నటించేం దుకు ఆసక్తి చూపుతూ అడిషన్స్‌లో పాల్గొన్నారు. దీనిపై దర్శకుడు విఎన్ ఆదిత్య తన హర్షం వ్యక్తం చేశారు. ఇక విఎన్ ఆదిత్య దర్శకత్వంలో మరో కొత్త సినిమా రాబోతుందని తెలియడంతో ఆయన అభిమానులు మాత్రమే కాకుండా మూవీ లవర్స్ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫీల్ గుడ్ మూవీస్‌కు కెరాఫ్ అడ్రెస్ అయిన విఎన్ ఆదిత్య డైరెక్షన్‌లో సినిమా అంటే కచ్చితంగా సున్నితమైన భావోద్వేగాలకు పెద్దపీట వేస్తారని ప్రేక్షకులు నమ్ముతున్నారు. దేశం కాని దేశంలో ఓ తెలుగు సినిమా ఆడిషన్‌కి ఇంతటి రెస్పాండ్ రావడానికి కూడా ఇదేకారణం. ఈ కార్యక్రమం ఇంత విజయవంతంగా జరగడానికి సహకరించిన డల్లాస్ మూవీ బఫ్స్ వాట్సప్ గ్రూప్‌కి, డాలస్ ప్రొడ్యూసర్స్ వాట్సప్ గ్రూప్‌కి, ఫేస్‌బుక్ పేజెస్ ఎడ్మిన్స్‌కి, శ్రీమరి సజిత నాయుడు తిరుమల శెట్టికి, రష్మికి, వరుణ్‌కి, జీషన్‌కి, శ్యామ్ కట్రు, కమల్ నందికొండ, వరుణ్, కార్తీక్ అనిపిండి, డా.ఇస్మైల్‌కి, శ్రీనివాస్ కల్లూరి, గోవర్ధన్, కిషన్‌కి, లాకింటా హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ స్టాఫ్‌కి, మీడియా ఇన్‌ఛార్జ్ మమతా కాసంకి, తన వ్యాఖ్యానంతో అందరినీ అలరించిన కుమారి సంహిత అనిపిండికి, నిర్మాతలు, డా.మీనాక్షి అనిపిండి, శ్రీ శాస్త్రి అనిపిండి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.




## ఈ నెల 19న 'పేక మేడలు' ట్రైలర్ లాంచ్

పేక మేడలు మూవీతో తొలిసారిగా తెలుగులో హీరోగా పరిచయమవుతున్న వినోద్ కిషన్ గతంలో నా పేరు శివ, అంధగారం, గ్యాంగ్స్ ఆఫన గోదావరి సినిమాల్లో నటించారు. అనూష కృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఎవరికి చెప్పొద్దు సినిమాతో క్రేజీ యాంట్‌నస ప్రొడక్షన్స్ సంస్థను స్థాపించి విజయాన్ని అందుకొని ఇప్పుడు పేక మేడలు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. గతంలో ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ఫస్ట్ సాంగ్, సెకండ్ సాంగ్‌కు అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా డైరెక్టర్ నీలగిరి మాట్లాడుతూ, మీడియా ప్రముఖుల ద్వారా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ అవడం చాలా ఆనందంగా ఉంది. ప్రతి ఒక్కరి జీవితంలో జరిగే సంఘటనలకి దగ్గరగా ఈ సినిమాను చూపిస్తున్నాం. ఫ్యామిలీలో ఉండే ఎమోషన్స్‌తో పాటు ఎంటర్‌టైన్‌మెంట్‌ని కూడా ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు. ఈ నెల 19న ఈ సినిమా రిలీజ్ చేస్తున్నాం. మీడియా, ప్రేక్షకుల సపోర్ట్ మా సినిమాపై ఉండాలని, సినిమా మంచి సక్సెక్స్ అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాత రాకేష్ వర్రే మాట్లాడుతూ, నా సినిమా ప్రమోషన్స్ స్టార్ట్ చేసినప్పటి నుంచి సపోర్ట్ ఇస్తున్న మీడియా వారికి కృతజ్ఞతలు. వినూత్న రీతిలో క్యూఆర్ స్కాన్‌తో ప్రమోషన్ స్టార్ట్ చేసాం అది పెద్ద సక్సెస్ అయింది. ఇంకా సినిమా రిలీజ్ వరకు ఇలా వినూత్నంగా ప్రమోషన్స్ చేస్తూనే ఉంటాం. ఇది ఒక కామెడీ సినిమా మాత్రమే కాదు ఇందులో ఆడవారు మగవారికి ఇసునతన్న సపోర్ట్ గురించి ఒక కోర్ పాయింట్‌తో మంచి కాన్సెప్ట్ సినిమాని తీశాం. ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఎమోషనల్‌గా కూడా ఉంటుంది. ఈ సినిమా 19న విడుదల చేస్తున్నామన్నారు. హీరోయిన్ అనుష కృష్ణ మాట్లాడుతూ, మల్లి సపోర్ట్ చేయడానికి వచ్చిన మీడియా వారికి కృతజ్ఞతలు. మీ చేతుల మీదుగా ఈ ట్రైలర్ లాంచ్ అవడం చాలా ఆనందంగా ఉంది. ప్రేక్షకులు మా సినిమాని ఆదరించి మంచి సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు. మీరో వినోద్ కిషన్ మాట్లాడుతూ, తెలుగులో మీరోగా ఇది నా మొదటి సినిమా. నన్ను సెలెక్ట్ చేసుకున్న నా డైరెక్టర్ నీలగిరికి, ప్రొడ్యూసర్ రాకేష్ వర్రేకి కృతజ్ఞతలు అన్నారు. నటీనటులు: వినోద్ కిషన్, అనూషకృష్ణ, రితిక శ్రీనివాస్, జగన్ యోగి రాజ్, అనూష నూతల, గణేషన తిప్పరాజు, నరేన్ యాదవ్. టెక్నీషియన్స్: నిర్మాణం: క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్.నిర్మాత: రాకేష్ వర్రే, రచయిత, దర్శకుడు: నీలగిరి మామిళ్ల, డిఒపి: హరిచరణ్ కె.




## 'మట్కా' హ్యూజ్ ఫైట్ సీక్వెన్స్ షూటింగ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన అప్ కమింగ్ పాన్-ఇండియన్ మూవీ 'మట్కా'తో దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నారు. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ విజయేందర్ రెడ్డి తీగల, ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ రజనీ తాళ్లూరితో కలిసి నిర్మిస్తున్నారు. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. సినిమా కోసం నిర్మించిన మ్యాసీవ్ సెట్‌లో ప్రస్తుతం ఓ భారీ ఫైట్ సీక్వెన్స్‌ని షూట్ చేస్తున్నారు. వెర్సటైల్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకునే వరుణ్ తేజ్ 'మట్కా'లో మునుపెన్నడూ చేయని డిఫరెంట్ క్యారెక్టర్ చేస్తున్నారు. దేశాన్ని కదిలించిన యధార్థ సంఘటనల ఆధారంగా దర్శకుడు కరుణ కుమార్ మ్యాసీవ్ స్క్రిప్ట్‌ను రూపొందించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటి నోరా ఫతేహి కీలక పాత్రలో కనిపించనుంది. మట్కాకి సినిమాటోగ్రఫీ ఎ.కిషోర్ కుమార్ అందిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తున్నారు. ఎడిటింగ్‌ను కార్తీక శ్రీనివాస్ ఆర్ హ్యాండిల్ చేస్తున్నారు. టాప్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూస్, వింటేజ్ వైజాగ్ రిక్రియేషన్ హైలైట్‌లుగా ఉంటూ వరుణ్ తేజ్ కెరీర్‌లో మట్కా ఒక స్టోన్ మూవీ కాబోతోంది. విభిన్నమైన చిత్రాలూ చూస్తూ తన కంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న డైరెక్టర్ కరుణ కుమార్ ఈ సినిమాని చాలా అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తూ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో మట్కా ఓ మెమరబుల్ మూవీగా ఉండబోతోంది. నటీనటులు: వరుణ్ తేజ్, నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి.రవి శంకర్ తదితరులు.



## జులై 26న 'కేస్ నం.15'

అజయ్, రవిప్రకాశ్, హర్షిణి, మాండవియా సెజల్, చమ్మక్ చంద్ర, చిత్రం శ్రీను ముఖ్య తారలుగా రూపొందిన చిత్రం 'కేస్ నం. 15'. బీజీ వెంచర్స్ పతాకంపై స్వీయ దర్శకత్వంలో తడకల వంకర్ రాజేశ్ రూపొందించిన ఈ చిత్రం ఈ నెల 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా తడకల వంకర్ రాజేశ్ మాట్లాడుతూ సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందించిన చిత్రం ఇది. బలమైన కథాంశంతో తెరకెక్కించిన ఈ చిత్రంలోని సన్నివేశాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురి చేస్తాయి. అజయ్‌కి మంచి పేరు వస్తుంది. రవి ప్రకాశ్ ఓ డిఫరెంట్ పోలీస్ ఆఫీసర్ పాత్ర చేశారు. ఈ చిత్రానికి జాన్ మంచి సంగీతం ఇచ్చారు. సినిమాలో ఉన్న ఒకే ఒక్క పాటకు మంచి స్పందన లభించింది. ఆనం వెంకట్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ ఇచ్చారు. ఎక్కడా రాజీపడకుండా నిర్మించిన ఈ చిత్రం ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇచ్చే విధంగా ఉంటుంది. నా అభివృద్ధికి అండగా నిలబడిన సి.కల్యాణ్ గారికి ధన్యవాదాలు అన్నారు. ఈ చిత్రానికి రచన-దర్శకత్వం: రాజేశ్ తడకల, సంగీతం: జాన్, పాటలు: బాలకృష్ణ, కెమెరా: ఆనం వెంకట్, ఎడిటింగ్: ఆర్‌కె స్వామి, ఆర్ట్:మధు రెబ్బా.



# 'స్పెషాలిటీ కాఫీ'ల తయారీలో క్యూ గ్రేడర్‌గా..



చాందిని

**'స్పెషాలిటీ కాఫీ'ల తయారీలో క్యూ గ్రేడర్‌గా**

**కాఫీ పరిమళం.. ఆ ఘుమఘుమల గురించి తెలిసిందే! ఇంకా కొత్తగా ఏం తెలుసుకుంటాం అంటారా? కాఫీ అనే సబ్జెక్ట్ సముద్రమంత! దాని గురించి ఎంత తెలుసుకున్నా తక్కువే అంటారు 'స్పెషాలిటీ కాఫీ'ల తయారీలో క్యూ గ్రేడర్‌గా రాణిస్తున్న శ్రీరాజాకలిదిండి చాందిని. ఆ కాఫీ గూర్చి తెలుసుకుందాం..**

నా స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లాలోని మొగల్తూరు. నాన్న చంద్రశేఖర్‌రాజు, వ్యవసాయం చేసేవారు. వ్యాపారవేత్త కూడా. అమ్మ లత గృహిణి. చిన్నప్పట్నుంచీ ఏదైనా కొత్తగా ప్రయత్నించు అనేవారు అమ్మానాన్నలు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో ఇంజినీరింగ్ చేశాక పుణెలో రెండేళ్లు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశా. పెళ్లైన తర్వాత ఎంబిఎ చేయడం కోసం యుకె వెళ్లాను. యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్ నుంచి న్యూవెంచర్ క్రియేషన్‌లో ఎంబిఎ చేశా. కొన్ని క్లాసులు సుదీర్ఘంగా సాగేవి. అలాంటప్పుడు బోర్ కొట్టకుండా మా కాలేజీ ముందుండే ఓ కేఫేకి వెళ్లేదాన్ని. అక్కడ కాఫీ రుచి చాలా ప్రత్యేకంగా ఉండేది. ఆరాతీస్తే అవి స్పెషాలిటీ కాఫీలన్నారు. అంతవరకూ నేను తాగిన ఆర్టిఫిషియల్ ఫ్లేవర్డ్ రుచులకూ, వీటికీ చాలా తేడా ఉంది. ఇవి ఎందుకింత ప్రత్యేకం అని రిసెర్చ్ మొదలుపెట్టా. ది బెస్ట్ కాఫీని నిర్ణయించడంలో 100 పాయింట్లు ఉన్నాయనుకుంటే.. ఈ స్పెషాలిటీ వాటికి 80 కంటే ఎక్కువ పాయింట్లు ఇస్తారు క్యూగ్రేడర్లు. కాఫీ పరిమళం, రుచిని నిర్ణయించే నిపుణులచే క్యూగ్రేడర్లు అంటారు. వైన్, టి రుచులని నిర్ణయించేందుకు సమోలియర్స్ అని ఎలా ఉంటారో, అలా ఈ కాఫీ రుచి కోసం క్యూ గ్రేడర్స్ ఉంటారు. ఇందుకు ప్రత్యేకంగా లైసెన్స్ కూడా ఉంటుంది. ఈ స్పెషాలిటీ వాటిల్లో ఎక్కడా కృత్రిమ రుచులు, చికోరి వంటి వాటిని కలపరు. కాఫీ గింజల ఎంపిక, వివిధ ప్రక్రియల్లో రోస్ట్ చేయడంలోనే ఆ రుచంతా దాగి ఉంటుంది. ముఖ్యంగా ఎత్తైన ప్రదేశాల్లో పండించిన గింజలని మాత్రమే ఇందుకు వాడతారు. మనదేశంలో చిక్‌మగళూరు, కూర్గ్, తమిళనాడు వంటి ప్రాంతాల్లో పండించిన అరాబికా గింజలని ఇందుకు ఎంచుకుంటారు.

బ్రెజిల్, ఇటలీ, లండన్ వంటిచోట్ల తిరిగి నిపుణులని కలిసి ఈ కాఫీల తయారీలో మెలకువలు నేర్చుకున్నా. కొవిడ్ సమయంలో ఇండియాలోనే ఉన్నా. అప్పుడేం చేయాలో తోచేది కాదు. ఆ సమయంలో ఒక కేజీ సామర్థ్యం ఉండేరోస్టింగ్ మెషీన్ కొనుక్కొని సొంతంగా ప్రయోగాలు చేశా. కొంతమంది ఎస్టేట్ యజమానులని కలిసి వాళ్ల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తరవాత.. చుట్టుపక్కల కెఫేలకు వాళ్లు కోరిన రుచుల్లో కాఫీ పొడిని సరఫరా చేయడం మొదలుపెట్టాను. సాధారణంగా నాలా ఇండిపెండెంట్ రోస్టర్‌లు చాలా తక్కువగా ఉంటారు. పెద్ద పెద్ద రెస్టరంట్లూ, సంస్థల్లో అక్కడే మెషీన్లు పెట్టి రోస్ట్ చేస్తూ ఉంటారు. నాకు మాత్రం సొంతంగా పెట్టుకుని రాణించాలనిపించింది. అలా 'ఫస్ట్ క్రాక్ స్పెషాలిటీ రోస్టర్స్' సంస్థను స్థాపించా. కాస్త అనుభవం వచ్చాక.. ఇటలీలోని ఫ్లోరెన్స్‌కి వెళ్లి అక్కడి కాఫీ కోర్సులు నేర్పించే ఎస్‌ప్రెసో అకాడమీ నుంచి ప్రొఫెషనల్ రోస్టర్‌గా సర్టిఫికెట్ అందుకున్నా. ఆ సమయంలో మా పాప చిన్నది. తనని మా అమ్మ దగ్గర వదిలి ఈ పరీక్షలకు హాజరయ్యా. ఆ తరవాత కాఫీ గింజల ఎంపిక కోసం ఎవరిపై ఆధారపడకుండా సొంతంగా గ్రేడింగ్ చేసుకొనేందుకు వీలుగా క్యూ గ్రేడర్‌గా మారాలనుకున్నా. ఇందుకూ శిక్షణ తీసుకున్నా. పరిమళం, రుచి, ఆకారం ఆధారంగా కాఫీ గింజలని ఎంచుకోవడం నేర్పిస్తారు. ఇక కాఫీ రుచి నిర్ణయించడానికి కప్పింగ్ చేయడం అంటారు. ప్రపంచ వ్యాప్తంగా దొరికే కాఫీ పొడులని



సబ్‌స్క్రైబ్ చేసుకుని వాటి రుచి చూసేదాన్ని. ఆ సమయంలో గీషా వంటి ఎన్నో ఖరీదైన కాఫీల గురించి తెలిసింది. కాఫీల్లో వాడే నాణ్యమైన గింజల కోసం దేశమంతా తిరిగాను. ఇప్పుడు కాఫీల గురించి తెలిసింది. కాఫీల్లో వాడే నాణ్యమైన గింజల కోసం దేశమంతా తిరిగాను. ఇప్పుడు చిక్‌మగళూరు రైతులతో కలిసి ఈ గింజల్ని సేకరిస్తున్నా. దేశవ్యాప్తంగా 60 మంది క్యూ గ్రేడర్స్ ఉంటే అందులో నేనొక్కదాన్ని. ప్రస్తుతం ఐదుకేజీల ప్రొబాట్ రోస్టర్‌తో.. ఎస్‌ప్రెసో, సింగిల్ ఎస్టేట్ పోరోవర్స్, కోల్డ్ బ్రూ బ్లెండ్స్ కాఫీలకు అవసరం అయిన కాఫీ పొడులని కెఫేలు, రెస్టరంట్లకు అందిస్తున్నా. స్పెషాలిటీ కాఫీ రంగంలో మాదైన ముద్ర ఉంది. త్వరలో ఈకామర్స్‌లోకి వచ్చి రిటైలర్స్‌కి చేరువ్వాలనేది నా లక్ష్యం.

# పెద్దమ్మాయికి బాధ్యత ఎక్కువ..



**చిన్నదానికి దెబ్బ తగిలింది, కూడా ఉన్నావుగా.. చూసుకోలేదా.. అంటూ ఇంట్లో పెద్ద పిల్లలను అజమాయిషీ చేస్తారంతా. తీరా చెల్లెలికన్నా పెద్దమ్మాయిది రెండేళ్లు ఎక్కువ ఉంటుంది. అయినా చిన్నవాళ్ల బాధ్యత పెద్దవాళ్లదే అంటారంతా. దీంతోపాటు పుట్టిన క్రమం పిల్లల వ్యక్తిత్వాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుందంటున్నాయి పలు పరిశోధనలు.**

సంతానంలో పిల్లలు పుట్టే క్రమం వారి స్వభావం, ప్రవర్తనను ప్రభావితం చేస్తాయంటున్నాయి అధ్యయనాలు. అందరికన్నా పెద్దవాళ్లు కుటుంబంలో బాధ్యతగా, నాయకత్వ స్థానంలో ఉంటాయి. తల్లి దండ్రుల ఏకాగ్రత, అడిగిందల్లా పొందడం వంటివన్నీ ముందుగా వీరికే దక్కుతాయి. దీంతో అందరి ప్రేమ దక్కి తాము కూడా స్నేహభావంతో ఉంటారు. తన తర్వాత పుట్టిన పిల్లల బాధ్యత రావడంతో బాధ్యతాయుతంగా మారతారు. తమ్ముడు అల్లరి చేస్తే తప్పు అని చెప్పాలి కదా అనే తల్లిదండ్రుల మాటలతో తనకన్నా చిన్న వారికి తాను రోల్‌మోడల్‌గా ఉండాలనే వ్యక్తిత్వం వస్తుంది.

**మధ్యవాళ్లు..**

తనకన్నా పెద్దవాళ్లు, చిన్నవాళ్లకు మధ్య సతమతుల్యంగా ఉంటారు. తమకంటూఐ గుర్తింపు పొందడానికి కృషి చేస్తూ, నైపుణ్యాలను పెంచుకుంటారు. తమకన్నా పెద్దవారికి, చిన్నవారికి సహకారానినన అందిస్తూ, వాళ్ల మధ్య వచ్చే విభేదాలకు మధ్యవర్తిత్వం వహిస్తారు. ఇక, చివరి పిల్లలు పుట్టే సమయానికి తల్లిదండ్రులకు పెంపకంలో అనుభవం వస్తుంది. ఒత్తిడికి గురికాకుండా పెంచడంవల్ల ఈ పిల్లల్లో ఆందోళన ఉండదట. అందరి ప్రేమ పొంది గారంగా పెరుగుతారు. నిర్లక్ష్యం వైఖరి వస్తుంది. నియమాలు, నిబంధనలు సడలి సాహసోపేతంగా ఉంటారు.

**ఒకే ఒక్కరైతే...** తల్లిదండ్రుల నుంచి ఎక్కువ ప్రేమ దొరుకుతుంది. పోటీ లేకుండా పెరుగుతారు. మనసుకు నచ్చింది చేస్తారు. అమ్మానాన్నతో ఎక్కువ గడుపుతారు. అయితే అనుకున్నది అందకపోతే తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. ఉన్నతవిద్యను అభ్యసించడంలో, సామాజిక నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో ముందుంటారట. పిల్లల వరుసక్రమం ప్రకారం కాకుండా, ప్రతి సంతానం వ్యక్తిగత జలాలను పెంపొందించేలా తల్లిదండ్రులు మద్దతు అందించగలిగితే వాళ్ల వ్యక్తిత్వాన్ని సరైన రీతిలో మలచొచ్చు అంటున్నారు నిపుణులు.

# చిన్నారుల మ్యాచింగ్ రెయిన్‌కోట్స్











'వానావానా వల్లప్పా. వాటిట తిరుగు చెల్లప్పా' అంటూ చినుకుల్లో తడుస్తూ.. చిన్నారుల తెగ సంబరపడిపోయే వర్షాకాలం. ఈ సందడితోపాటు పిల్లల్లో ఉత్సాహం నింపడం కోసం రకరకాలుగా వస్తున్న రెయిన్‌కోట్స్ ఇవి. అవేంటో తెలుగుసుకుందాం.

ఒంటినంతా కప్పే మోడల్ మానరతమే కాకుండా రెయిన్‌కోట్ ఇప్పుడు డైనోసార్, ఫైర్‌ఫైటర్ డిజైన్లలో సూట్, గౌను, బ్లేజర్, కాలర్ షర్ట్, పోంఛో, హుడెడ్ జాకెట్ అంటూ, సరికొత్త డిజైన్లలో చిన్నారులను ఆకర్షిసునతన్నాయి. సాధారణ దుస్తుల్లాగే అనిపిస్తూ, పిల్లలను వర్షను చినుకుల్లో తడవకుండా రక్షిస్తాయి. లోపలి దుస్తలను పొడిగానూ ఎంచుతాయి. .జత కడుతున్నాయి... చెక్స్ పూల డిజైన్లు పరచుకున్న రెయిన్‌కోట్‌కు మ్యాచింగ్‌గా గొడుగు, బూట్లు కూడా వస్తున్నా



చిన్నారుల మనసుకు నచ్చే కార్టూన్లు, జంతువుల బొమ్మల ప్రింట్స్‌తో రెయిన్‌కోట్, గొడుగు మరింత ఆకర్షణీయంగా ఉంటున్నాయి. అలాగే సాధారణ వర్షాకాలం బూట్లులాంటివి మాత్రమే కాకుండా, నచ్చిన బూట్లకు కవర్స్‌లా తొడుక్కునేలా సౌకరనయంగా జిప్స్‌తో ఉండే కవర్లూ.. వస్తున్నాయి. దీంతో ఖరీదైన బూట్లు పాడవకుండా ఉంటాయి. అంతేకాదు మోకాళ్లపై వరకు వచ్చే ప్లాస్టిక్ సాకునసలాంటివి మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. పలు డిజైన్ల పింట్‌తో వస్తున్న ఇవి ప్యాంటును తడవనివ్వకుండా ఉంచగలవు. ఈ సౌకర్యాలన్నీపిల్లలను వర్షాకాలంలోనూ సరదాగా గడిపేలా చేస్తాయి.













# పదార్థాలు పాడవకుండా..

తీరిక లేని జీవితంలో ఏరోజు కారోజు వెళ్లి.. తాజా కూరగాయలు కొనుక్కోవడం కొంచెం కష్టమైన సంగతి. అందుకు బదులుగా కవర్లలో పెట్టి ఫ్రిజ్‌లో భద్రం చేయడం మామూలే. మరి అవి వారం పదిరోజుల వరకూ తాజాగానే ఉండాలంటే. సిలికాన్ వెజిటబుల్ ఫుడ్ స్టోరేజ్ బ్యాగ్స్ వాడితే సరి.



ఈ జిప్ లాక్ కవర్లు గాలి చొరబడనివ్వవు, మందంగా ఉంటాయి. సీల్ వేసినట్లుగా ఉండి. కాయలు, పండ్లను మరింత తాజాగా ఉంచుతాయి. నాణ్యమైన మెటీరియల్‌తో చేయడం వల్ల మళ్లీ మళ్లీ వాడుకోవచ్చు. ఒకదాని మీద ఒకటి కాకుండా పక్కపక్కన నిలబెట్టొచ్చు. ఈ స్టోరేజ్ కంటెయినర్ ఫ్రీజర్ సంచుల్లో లంచ్‌తో సహా చిరుతిళ్లు, పానీయాలను కూడా భద్రం చేసేయొచ్చు. వీటిల్లో ఉంచిన పదార్థాల్ని మరో పాత్రలోకి తీయకుండా.. తిన్నగా కవర్‌తోనే అవెన్‌లో వేడిచేయొచ్చు. ఫ్రిజ్‌లో ఎక్కువ స్థలం ఆక్రమించదు, డిష్‌వాషర్‌తో శుభ్రం చేయడమూ తేలికే. నాణ్యమైన సిలికాన్ కనుక పదార్థాల రుచి తగ్గదు, విషతుల్యం కాదు.

## చెలి చిట్కా

.జీలకర్రను దోరగా వేయించి మెత్తగా చూర్ణంచేసి 2 గ్రాముల మోతాదుతో కొద్దిగా నెయ్యికలిపి రోజూ రెండుసార్లు సేవిస్తే బాలింతలకు పాలు వృద్ధి చెందుతాయి.

# విడాకులు తీసుకుంటే తప్పు లేదు..



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న: యూనివర్సిటీలో గోల్డ్‌మెడల్ సాధించిన మా అమ్మాయి పెళ్లి విషయంలో ఫెయిల్ అయ్యింది. చిన్నప్పటి నుంచి చాలా చురుగ్గా ఉండేది. ఇప్పుడు బతుకుమీద విరక్తితో జీవశ్చవంలా ఉంది. ఎంఎస్సీ కెమిస్ట్రీలో యూనివర్సిటీలో టాపర్‌గా నిలిచింది. పిహెచ్‌డి చేయాలనుకుంటున్న దశలో ఒక పెద్ద కంపెనీలో ఉద్యోగం వచ్చింది. ఇంతలో మా దూరపు బంధువుల అబ్బాయి వివరాలు తెలిసాయి. అతను కూడ చదువులో మంచి ర్యాంకులు సాధించారు. ఎంటెక్ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా ఉన్నారు. అబ్బాయి చాలా సౌమ్యుడు, ఎవరితోను ఎక్కువ మాట్లాడరు అని చెప్పారు. తన పనిఏదో తాను చేసుకుని పోతాడు తప్ప ఇతరుల విషయాలలో జోక్యం చేసుకోరు అని అన్నారు. పైగా అమ్మాయి నచ్చినందున కట్నం కూడ అవసరం లేదన్నారు. పెళ్లి కూడా తామే చేసుకుంటామని అన్నారు. అన్ని విధాలా బాగున్నందున పెళ్లి చేశాము. ఇద్దరు బెంగుళూరులోనే కాపురం పెట్టారు. ఏడాదికంతా ఒక పాపకూడ పుట్టింది. అయితే ప్రసవించిన తరువాత నుంచి ఇద్దరి మధ్య గొడవలు ప్రారంభం అయ్యాయి. మా అల్లుడి ప్రవర్తనలో చాల మార్పు కనిపిస్తోంది. భార్యపై లేని పోని అనుమానాలు వ్యక్తం చేయడం ప్రారంభించాడు. ఎప్పుడూ తన గదికే పరిమితం అయ్యారు. తాను చేస్తున్న ఉద్యోగం కూడ మానేశారు. దీంతో మా అమ్మాయికి అనుమానం వచ్చి ఆరాతీస్తే అతను దాదాపు పదేళ్ల నుంచి స్కిజోఫ్రెనియా అనే మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని తెలిసింది. సమస్య ఒక మోస్తరుగా ఉన్నందున మందులు వాడుతూ నియంత్రణలో ఉంచుకున్నారు. పెళ్లయిన తరువాత మందులు వాడితే విషయం బయట పడుతుందన్న భావంతో మానేశారు. అప్పుడప్పుడు అతని ప్రవర్తనలో తేడా కనిపించినప్పటికి వ్యక్తిత్వం, పని ఒత్తిడి అని భావించి సరి పెట్టుకున్నది. ఏడాది పాటు మందులు వాడక పోవడం వల్ల రుగ్మత తీవ్రరూపం దాల్చింది. ఈ దశలో మా అమ్మాయి అత్త,మామలను నిలదీసింది. వారు అడ్డదిడ్డంగా వాదించి మా అమ్మాయి వల్లనే అతనికి రుగ్మత ముదిరిందని నిందలు మోపారు. పోతే పోనీయని మా అమ్మాయి సర్దుకుని డాక్టరు (సైకియాట్రిస్టు) వద్దకు వెళదామంటే నిరాకరిస్తున్నారు. గత ఆరుమాసాలుగా వారితో గొడవ పడి, మార్చలేక ఉద్యోగం మానేసి మా ఇంటికి వచ్చేసింది. స్కిజోఫ్రెనియా జీవితకాలం ఉంటుందని, అతనితో కలిసి ఉండటం కష్టమని భావిస్తోంది. స్నేహితులు, సన్నిహితుల సలహా ప్రకారం విడాకులు తీసుకోవాలనుకుంటున్నది. దీనిపై మీ అభిప్రాయం చెప్పండి.

- ఒక సోదరి, చిత్తూరు.



జవాబు : అమ్మా మీ అమ్మాయి సమస్య అర్థం అయ్యింది. మీ అల్లుడు స్కిజోఫ్రెనియాతో బాధపడుతున్నారని చెప్పారు. అందులో అనుమానించడం ఒక లక్షణం అయితే పూర్తిగా పరీక్షలు చేయకుండా అతని రుగ్మత తీవ్రతను నిర్ధారించలేము. కాబట్టి మొదట అతన్ని చికిత్సకు ఒప్పించే ప్రయత్నం చేయండి. మీ మాట వినకపోతే మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి. వారు నిపుణుల ద్వారా కౌన్సెలింగ్ చేయించే ప్రయత్నం చేస్తారు. వినకపోతే కేసుపెట్టి కోర్టుకు పంపుతారు. తీవ్రమైన స్కిజోఫ్రెనియా జీవిత కాలం ఉంటుంది. మందులు క్రమం తప్పకుండా వాడుతుంటే కొంత నియంత్రణలో ఉంటుంది. అయినా భార్యగా అతనితో కలిసి ఉండటం కొంత కష్టమే. మన ధర్మం, చట్టాలు ఎలాగైనా కలిసి జీవించాలని చెపుతాయి. అయితే తీవ్రమైన మానసిక రుగ్మతలతో బాధపడేవారినుంచి విడాకులు పొందిన వారు ఉన్నారు. అబ్బాయి తల్లిదండ్రులు, రహస్యం దాచి పెట్టి పెళ్లి చేయడం తప్పు. మీ అమ్మాయి విడాకులు తీసుకుంటే తప్పులేదు. న్యాయ నిపుణులను సంప్రదించి నిర్ణయం తీసుకోండి.

వ్యథ

# పావ్‌భాజీ మసాలా


వీధుల్లో దొరికే తినుబండారాల్లో చిన్నా పెద్దా అందరికీ నచ్చేస్తుంది పావ్ భాజీ. ఇది ఇంట్లోనే చేసుకోవచ్చు. ఆ మసాలా పొడి గనుక సిద్ధంగా ఉంటే.. ఈ వర్షాకాలం ఎప్పుడంటే అప్పుడు వేడివేడిగా పావ్‌భాజీ తిని ఆనందించవచ్చు. పావ్‌భాజీ మసాలా కోసం.. ధనియాలు-4 టేబుల్ స్పూన్లు, జీలకర్ర- 2 టేబుల్ స్పూన్లు, ఆమ్‌చూర్ పౌడర్, మిరియాలు-టేబుల్ స్పూన్ చొప్పున, సోంపు-ముప్పావు టేబుట్ స్పూన్, కశ్మీరీ ఎండుమిర్చి-8, లవంగాలు-10, యాలకులు-2, ఒక బిర్యానీ ఆకు, రెండు అంగుళాల దాల్చినచెక్క, చెంచా పసుపు సిద్ధంగా ఉంచుకోవాలి. కడాయిలో ధనియాలు, జీలకర్రలను మంచి వాసన వచ్చేదాకా వేయించాలి. వాటిని పళ్లెంలోకి తీసి.. బిర్యానీ ఆకు, దాల్చినచెక్క, మిరియాలు, యాలకులు, లవంగాలు, సోంపులను వేయించాలి. చివర్లో కశ్మీరీ ఎండుమిర్చిని కూడా వేయించాలి. అన్నిటినీ చల్లారనిచ్చి.. ఆమ్‌చూర్ పౌడర్, పసుపు చేర్చి మెత్తడి పొడి చేయాలి. ఇక తినాలనిపించినప్పుడు ఉల్లి, టొమాటో, క్యాప్సికం, బంగాళదుపం, బఠాణీలతో చేసే భాజీలో-పావ్‌భాజీ మసాలా జోడించాలి. పావ్‌లను వెన్నతో వేయించి.. భాజీతో తింటే మస్త్ మజానే కదా!





# 'శివమ్మతాయి'

**దక్షిణ భారతదేశం** నుండి మహా సమాధి పూర్వం సాయిబాబాను దర్శించిన వారే తక్కువ. అందులో మహిళలు మరీ తక్కువ. 1889 మే 29న మధ్యాహ్నం ఒంటి గంట సమయాన తమిళ దేశంలో కోయంబత్తూరులోని వెల్లకినారు అనే ఊరిలో రాజమ్మ జన్మించింది. ఈమె పెద్దనాన్న ఈ తంగవేలు గౌండర్ సన్యాసం స్వీకరించి, షిరిడీలోని సాయిబాబాను దర్శించారు. సాయిబాబాను తన గ్రామమునకు కూడా తీసుకొని వచ్చారని, రాజమ్మను శ్రీ సాయి దీవించారని చెబుతారు. ఈమెకు వివాహమైంది. కుమారుడు జన్మించాడు. ఆమెకు సాయి బాబాను దర్శించాలనే కోరిక కల్గింది. దానికి భర్త తన అసమతిని తెలియచేయలేదు. కాని, ఒక షరతు పెట్టినాడు. ఇటువంటి షరతులు పెట్టిన మరియొక భక్తుడు లక్ష్మణ్ కృష్ణాజీ నూల్కర్. ఒకటి నబ్రాహ్మణ వంటమనిషి దొరకవలయునని, రెండు చక్కని నాగపూర్ కమలాఫలములు లభించాలని, సాయి సంకల్పించుకున్నాచో కొదవేమున్నది? ఆ రెండు షరతులు వెంటనే నెరవేరినవి. నూల్కర్ సాయిని దర్శించాడు. రాజమ్మ భర్త సుబ్రహ్మణ్యం గౌండర్ 'మన ఇంటిలోని ఏడు పళ్ళు కలిగిన ఆవు ఏడు దినములలో అమ్ముడుపోయినచో, షిరిడీకి వెళదాము అన్నాడు. సాయి కృపవలన అది 4 రోజులలోనే అమ్ముడుపోయినది. ధర కూడ రూ.55 పలికినది. ఈ సాయి లీలా అనుభూతి ఫలితముగా 1908లో 17 సంవత్సరములు రాజమ్మ, భర్త సుబ్రహ్మణ్యం గౌండర్, పసిబిడ్డతో షిరిడీ వెళ్లి సాయిని దర్శించారు. 'అల్లా అచ్చా కరేగా' అనిదీవించి సాయి రాజమ్మను 'నల్లఇరు' (చల్లంగుండు) అని దీవించారు. సాయి వీరితో తమిళములోనే సంభాషించే వారు ఈమె సాయినాథుని అనేక లీలలను కనులారా గాంచినదని తెలియవస్తోంది. సాయిబాబా 6 అడుగులు ఎత్తు, పొడవైన ఏతులు (మోకాళ్ళు దాటినవి) కొనతేలిన ముక్కు కంటిపాపలు నీలముగా మిలమిల మెరయుచుతీక్షణమైన చూపుతో సాయి ఉండెడివారని ఈమె వర్ణించినది. సాయియే ఆమె నామమును శివమ్మతాయి అని మార్చినాడు. పెక్కుమారులు సాయి దర్శనము చేసిన ఈమె అనేక సాయి మందిరములకు ప్రతిష్ఠ చేసినది. స్వయముగా సాయి మందిరమును ఏర్పరుచుకున్న ధన్యజీవి. కర్నాటక, తమిళ రాష్ట్రాల్లో ఎందరికో సాయిని గూర్చి తెలిపిన భక్తురాలు.





ఆధ్యాత్మికం

- యం.పి.సాయినాథ్

## మంథాన, బుమ్రాలకు
# ఐసిసి అవార్డులు

**ఢిల్లీ:** టీమిండియా మహిళా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, భారత్ పురుషుల జట్టు స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రమాలకుఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అవార్డులు లభించాయి. ప్లేయర్ ఆఫ్ దిమంత్ పురస్కారాలను ఈఇద్దరూ దక్కించు



కున్నారు. దక్షిణాఫ్రికాతో జరిగిన మహి ళల వన్డే సిరీస్‌లో 343 పరుగులు చేయడం మంధానకు కలిసొచ్చింది.ఇందులో 2సెంచరీలు ఉన్నాయి. దీంతో ప్లేయర్‌ఆఫ్ ది మంత్ పురష్కారాన్ని ప్రకటించింది. ఇక టీ20 వరల్డ్ కప్‌లో విశేషంగా రాణించిన బుమ్రమా 15 వికెట్లతో టాప్‌లో నిలిచాడు. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ, ఆఫ్ఘనిస్థాన్ ప్లేయర్ రెహమానుల్లా గుర్బాజ్ నుండి పోటీ ఎదురైనా బుమ్రాను ఈ అవార్డు వరించింది.

# రచిన్‌కు బంపరాఫర్
## కివీస్ బోర్డు సెంట్రల్ కాంట్రాక్ట్‌లో చోటు

**ఢిల్లీ:** న్యూజిలాండ్ యంగ్ క్రికెటర్ రచిన్ రవీంద్రకు బంపర్ ఆఫర్ దక్కింది. కివీస్ బోర్డు సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్టులో తొలిసారి అతడు చోటు దక్కించుకున్నాడు. గత ఏడాది కాలంగా న్యూజిలాండ్ తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్న రచిన్‌కు బోర్డు ఈ మేరకు సముచిత స్థానం కల్పించింది. 2024-25 ఏడాదికి గాను సెంట్రల్ కాంట్రాక్ట్ ప్రతిపాదిత జాబితాలోని 20 మంది ఆటగాళ్లలో 24 ఏళ్ల రచిన్‌కు చోటు ఇచ్చింది. భారత్‌లోని బెంగుళూరు



మూలాలు ఉన్న రచిన రవీంద్ర స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్. గత ఏడాది కివీస్ తరపున అతడు 578 పరుగులు సాధించాడు. వన్డే వరల్డ్ కప్-2023లో అద్భుత ఆట తీరుతో ఐసీసీ ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచాడు. అంతేకాకుండా ఈ ఏడాది మార్చిలో ప్రతిష్టాత్మక సర్ రిచర్డ్ హాడ్లీ మెడల్ అందుకున్నాడు. తద్వారా ఈ మెడల్‌ను గెలిచిన అత్యంత పిన్న వయస్కుడిగా చరిత్రకెక్కాడు. మూడు ఫార్మాట్లలోనూ నిలకడగా ఆడుతూ తాజాగా సెంట్రల్ కాంట్రాక్టు దక్కించుకున్నాడు.




# విశ్వక్రీడలకు కౌంట్‌డౌన్
## కొవిడ్ తర్వాత ఇదే తొలిసారి
## 32 క్రీడలు, 184 దేశాలు, 10,500 అథ్లెట్లు
## 26 నుండి అగస్టు 11తో ముగింపు
## ప్రపంచాన్ని చుట్టేస్తున్న క్రీడా మేనియా
## పారిస్ ఒలింపిక్స్‌కు ఎదురు చూపులు

**ఢిల్లీ:** పారిస్‌లో జరగనున్న విశ్వ క్రీడలకు కౌండౌన్ ప్రారంభమైంది. ఒలిపింక్స్ సమీపిస్తున్న కొద్దీ ప్రపంచం మొత్తాన్ని క్రీడా మేనియా చుట్టేస్తోంది. కోవిడ్ తర్వాత తొలిసారిగా పారిస్ ఒలిపింక్స్ జరుగుతుండటంతో వీటికి ప్రాధాన్యతన ఏర్పడింది. కరోనా మహమ్మారి కారణంగా 2020లో టోక్యో ఒలింపిక్స్‌ను ప్రేక్షకులు లేకుండా నిర్వహించారు. అయితే ఈసారి లక్షలాది మంది క్రీడాభిమానుల మధ్య ఈ విశ్వ క్రీడలను నిర్వహిస్తున్నారు. మరో రెండు వారాల్లో మొదలు కానున్న ఒలింపిక్స్ కోసం ప్రపంచ దేశాలు ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయి. పసిడి పతకాల వేటకై సమర్థులైన అథ్లెట్లను బరిలోకి వదులు తున్నాయి. దీనికి తగినట్లుగా పోడియంపై తమ దేశాల క్రీడాకారులను చూసేందుకు ఆయా దేశాల క్రీడాభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పారిస్ ఒలింపిక్స్-2024 ఈ నెల 26 శుక్రవారం నాడు ఆరంభ వేడుకలతో ఘనంగా ప్రారంభమై, అగస్టు 11వ తేదీతో ముగియనున్నాయి. అయితే అంతకు రెండు రోజుల ముందే అంటే జూలై 24వ తేదీ నుండి సాకర్, రగ్బీ సెవెన్స్, ఆర్చరీ, హ్యాండ్ బాల్ పోటీలు మొదలుకానున్నాయి. ఈ ప్రారంభ వేడుకలు పారిస్‌లోని డి అస్టర్‌లిట్జ్, పాంట్ డి ఐనాలోన జరుగుతాయి. అయితే ఈసారి ఒలింపిక్స్ చరిత్రలో మొదటిసారిగా ప్రారంభ వేడుకలు స్టేడియంలో నిర్వహించకపోవడం విశేషం. ఈ విశ్వ వ్యాప్త పోటీలకు 32 క్రీడలకు సంబంధించి 45 విభాగాల్లో 329 ఈ వెంట్లను నిర్వహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 184 దేశాల నుండి 10,000 మంది అథ్లెట్లు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారు. ఈ 184 దేశాల నుండే కాకుండా రష్యా, వెలారస్ నుండి 45 మంది అథ్లెట్లు పోటీపడుతున్నారు. ఈ రెండు దేశాలను అంతర్జాయతీ ఒలిపింక్ కమిటీ సస్పెండ్ చేయడంతో వారు తటస్థ అథ్లెట్లుగా పోటీ పడతారు. ఈ ఒలింపిక్స్‌లో మొత్తం 329 బంగారు పతకాల కోసం అథ్లెట్లు తమ శక్తి, యుక్తులను ధారపోస్తున్నారు. ఈ క్రీలకు అత్యధికంగా అమెరికా ఈ ఒలింపిక్స్‌కు 588 మంది అథ్లెట్లను పంపుతోంది. భారత్ 15 విభాగాల్లో పాల్గొంటుండగా, దేశం నుండి దాదాపు 100 మంది అథ్లెట్లు పతకాల కోసం ప్రపంచ దేశాల అథ్లెట్లతో తలపడనున్నారు. అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పారిస్ ఒలింపిక్స్ కోసం 28 మంది సభ్యులతో కూడిన భారతీయ ట్రాక్ అండ్ ఫీల్డ్ బృందాన్ని ఇప్పటికే ఎంపిక చేసింది. భారత్ బృందానికి జూవెలిన్ త్రోయర్, టోక్యో ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా నాయకత్వం వహించనున్నాడు. ఇక ఈసారి ఒలింపిక్స్‌లో బ్రేక్ డ్యాన్స్‌ను మొదటిసారిగా ప్రవేశపెట్టడం విశేషం. స్కేట్‌బోర్డింగ్, స్పోర్ట్ క్లైంబింగ్, సర్ఫింగ్ రెండోసారి కూడా ఒలింపిక్స్‌లో భాగమయ్యాయి. పారిస్ ఒలింపిక్స్‌కు మొత్తం 35 వేదికలను ఉపయోగించనున్నారు. ఇవన్నీ చాలా వరకూ పారిస్ పరిసరాల్లోనే ఉన్నాయి.

# జింబాబ్వేపై టీమిండియా విజయం
## 23 పరుగుల తేడాతో అతిథ్య దేశం ఓటమి
## టి 20లో 2-1తో ముందంజలో భారత్

**ఢిల్లీ:** స్వంత గడ్డ మీద టీమిండియా చేతిలో జింబాబ్వేకు రెండో ఘోర పరాభం ఎదురైంది. జింబాబ్వే పర్యటనలో ఉన్న టీమిండియా ఈ సిరీస్‌లో 2-1తో ముందంజలో ఉంది. టీ 20 మూడో మ్యాచ్‌లో పర్యాటక జట్టును నిర్ణీత 20 ఓవర్లలో 23 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 183 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జింబాబ్వే 9 వికెట్ల నష్టానికి 159 పరుగుల వద్దే బ్రేక్ పడింది. ఈ భారీ ఛేదనలో జింబాబ్వేకు రెండో ఓవర్లలోనే షాక్ తగిలింది. అవేశ్ ఖాన్ వేసిన అ ఓవర్లో



ఓపెనర్ వెస్లీ మద్వెరె ఒక పరుగుకే అభిషేక్ శర్మకు క్యాచ్ ఇచ్చాడు. మరువని 13 పరుగులతో ఉండగా, ఖలీల్ అహమద్ 3వ ఓవర్లో పెవిలియన్‌కు పంపాడు. ప్రమాదకర బ్రియాస్ బెన్నెట్ 4 పరుగులు చేసేటప్పటికే అవేశ్ ఖాన్ ఔట్ చేయగా, కెప్టెన్ సికిందర్ రజా 15 పరుగులతో మరోసారి విఫలమయ్యాడు. జోనాథన్ క్యాంప్‌బెల్ కూడా ఒక పరుగతో విఫలం చెందాడు. ఈ రెండు వికెట్లూ సుందర్ ఖాతాలోకే వెళ్లాయి. భారత్ బౌలర్ల ధాటికి జింబాబ్వే 7 ఓవర్లలకే 5 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. 39 పరుగులకే 5 వికెట్లు నష్టపోయిన జింబాబ్వేను మైయర్స్, క్లైవ్ అదుకున్నారు. ఈ ఇద్దరూ భారత్ బౌలర్లను సమర్థవంతంగా అడ్డుకున్నారు. వేగంగా అడక పోయినా వికెట్లను కాపాడుకున్నారు. ఐదో వికెట్‌కు 77 పరుగులు జోడించి ఈ జోడీని ఎట్టకేలకు సుందర్ విడదీశాడు. దీంతో డియోన్ మైయర్స్ 49 బంతుల్లో 65 పరుగులు, 7 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గాను, క్లైవ్ మదండె 26 బంతుల్లో 37 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సర్లు చేయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. ఇక జింబాబ్వేతో జరుగుతున్న మూడో టీ 20 టోర్నీలో భారత్ భారీ స్కోరు చేసింది. రుతురాజ్ గైక్వాడ్ వీవిహారం చేయగా, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అర్థ సెంచరీతో పర్యాటక జట్టు ముందు టీమిండియా భారీ స్కోరు చేసింది. హరారే వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకునన గిల్ సేన తుది జట్టులో నాలుగు మార్పులతో బరిలోకి దిగింది. వరల్డ్ కప్ గెలిచిన జట్టులో ఉన్న జైస్వాల్, శాంసన్, దూబె జింబాబ్వేతో తలపడే టీమిండియా జట్టులో తాజాగా జాయిన్ అయ్యారు. ఫేస్ బౌలర్లల ముకేశ్‌కు రెస్ట్ ఇచ్చిన టీమ్ మేనేజ్‌మెంట్ ఖలీల్ అహ్మద్‌ను ఫైనల్ లెవన్‌కు తీసుకుంది. ధ్రువ్ జూరెల్ స్థానంలో శాంసన్‌కు వికెట్ కీపింగ్ బాధ్యతలను అప్పగించింది. గిల్‌తో ఓపెనరల్‌గా వచ్చిన జైస్వాల్ తొలి ఓవర్లోనే రెండు ఫోర్లు, సిక్సర్‌తో తన ఉద్దేశాన్ని చాటాడు. రెండో ఓవర్లో గిల్ సైతం 4, 6, 4 తో భారత్ స్కోరు రాకెట్ వేగాన్ని తలపించింది. ఈ ఇద్దరూ దూకుడుగా అడటంతో 8 ఓవర్లు ముగిసే సరికి భారత్ వికెట్ నష్టపోకుండా 67 పరుగులు చేసింది. తొమ్మిదో ఓవర్లో రజా వేసిన బంతిని స్వీప్ చేయబోయిన జైస్వాల్, బెన్నెట్‌కుక్యాచ్ ఇచ్చివెనుదిరగడంతో భారత్ తొలి వికెట్ కోల్పోయింది. వన్‌డౌన్‌లో వచ్చిన అభిషేక్ ఈ మ్యాచ్‌లో తేలిపోయాడు. కానీ రుతురాజ్ అండతో గిల్ రెచ్చిపోయాడు. శుభ్‌మన్ గిల్ 49 బంతుల్లో 66 పరుగులు, 7 ఫోర్లు, 3 సిక్సులు, రుతురాజ్ గైక్వాడ్ 28 బతుల్లో 49 పరుగులు, 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో రాణించారు. యశస్వీ జైస్వాల్ 27 బంతుల్లో 36 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్సలతో అకట్టుకున్నాడు. గత మ్యాచ్‌లో సెంచరీ చేసిన అభిషేక్ శర్మ ఈ మ్యాచ్‌లో 10 పరుగులతో సరిపెట్టాడు. సంజు శాంసన్ 7 బంతుల్లో 12 పరుగులు, రింకూ సింగ్ ఒక పరుగుతో నాటౌట్‌గా నిలిచారు. దీంతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది.

# పాక్ క్రికెట్ బోర్డు ప్రక్షాళన
## చీఫ్ సెలక్టర్, సెలక్టర్, కెప్టెన్‌పై వేటు

**ఢిల్లీ:** టీ20 వరల్డ్ కప్-2024, షెడ్యూల్ 9 టోర్నీలో ఘోరంగా వైఫ ల్యం చెందడంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీవ్రంగా పరిగణిస్తోంది. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ప్రక్షాళన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా తొలుత చీఫ్ సెలక్టర్ వహాబ్ రియాజ్‌పై వేటు వేసింది. అదే విధంగా సెలక్టర్ పదవి నుండి కూడా అబ్దుల్ రజాక్‌ను తప్పించింది. ఇక పాక్ క్రికెట్ జట్టు కెప్టెన్ బాబర్ అజంను కూడా సారథ్య బాధ్యతల నుండి తప్పిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ విషయంలో పాక్ టీం హెడ్ కోచ్ గ్యారీ కిర్‌స్టన్ నిర్ణయానికే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పెద్ద పీట వేసినట్లు తెలుస్తోంది. అయితే సెలక్షన్ కమిటీ విషయంలో మాత్రం ఈ మేరకు తామే నిర్ణయం తీసుకున్నట్లు చెబుతోంది.వహాబ్ రియాజ్, అబ్దుల్ రజాక్‌లను తప్పించాలని పాక్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఆదేశించడం విశేషం. వీరిద్దరినీ మినహాయిస్తే సెలక్షన్ కమిటీలో ఇంకో ఐదుగురు మిగులుతారు. హెడ్ కోచ్, కెప్టెన్ (సంబంధిత ఫార్మాట్), మహ్మద్ యాసఫ్, అసద్ షఫిక్, బిలాల్ అఫ్జల్, డేటా అనలిస్టు ఉంటారు. ఇక రియాస్, రజాక్ స్థానాలను ఇప్పట్లో భర్తీ చేసేందుకు పాక్ క్రికెట్ బోర్డు సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. అంతేకాకుండా రజాక్‌కు డబుల్ షాకి చ్చింది. మహిళా సెలక్షన్ కమిటీ విధుల నుండి కూడా అతడిని తప్పించింది. ఇక పరిమిత ఓవర్ల క్రికెట్ ప్రక్షాళనలో భాగంగా వన్డే, టీ 20 జట్ల కెప్టెన్‌గా వ్యవహరించిన బాబర్ అజంపై వేటు వేసేందుకు సిద్ధమవుతోంది. సారథి అతడిని తప్పించేందుకు బోర్డు మొగ్గు చూపుతోంది. వన్డే వరల్డ్ కప్-2023లో పాకిస్థాన్ కనీసం సెమీస్‌కు కూడా చేకుండా నిష్క్రమించిన నేపథ్యంలో బాబర్ అజం మూడు ఫార్మాట్ల కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పాడు. ఈ క్రమంలో టెస్టు పగ్గాలను షాన్ మసూద్‌కు, టీ 20కి షాహీన్ అఫ్రిదిని నియమించింది. అయితే షాహీన్ కెప్టెన్‌గా విఫలం కావడంతో టీ 20 ప్రపంచ కప్-2024 ఆంభానికి ముందే బాబర్ అజంకు మళ్లీ కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించింది.

# వాణిజ్యం

# రూ.7 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

ఎన్‌టిపిసి, అదానీ పోర్ట్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాల్లో ముగి

**ముంబై, జులై 10:** వరుస లాభాలతో దూసుకెళుతున్న దేశీయ స్టాక్ మార్కెట్లు బుధ వారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఏ రోజుకారోజు సరికొత్త గరిష్టాలు నెలకొల్పుతున్న సూచీలకు గట్టి షాక్ తగిలింది. బుధ వారం ఉదయం కూడా ఎప్పటిలానే రికార్డు స్థాయిల వద్ద ఆరంభమైన సూచీలు, ఒక్కసారిగా యూటర్న్ తీసుకునానయి. సెన్సెక్స్ ఓ దశలో 900 పాయింట్లు మేర నష్టపోయింది. నిఫ్టీ కూడా దాదాపు 300 పాయింట్లు నష్టాన్ని చవిచూసింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణకు దిగడం ఇందుకు కారణం. ముఖ్యంగా మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటి స్టాక్స్‌లో అమ్మకాలు సూచీల పతనాన్ని శాసించాయి. సెన్సెక్స్ ఉదయం 80,481.36 పాయింట్ల రికార్డు గరిష్టాల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. దీంతో ఇన్వెస్టర్ల సంపద రూ.7 లక్షల కోట్లు హరించుకుపోయింది. ఇంట్రాడేలో 915.88 పాయింట్లు నష్టంతో 79,435.76 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది.తర్వాత కోలుకుంది. చివరికి 426.87 పాయింట్లు నష్టపోయి 79,924.77పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 116.20 పాయింట్లు నష్టపోయి 24,317 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.56గా ఉంది. మహీంద్రాఅండ్ మహీంద్రా అత్యధికంగా 6.69 శాతం మేర నష్టపోయింది. ఎక్స్‌యువి 700 వేరియంట్‌పై రూ.2 లక్షల వరకు డిస్కౌంట్ ప్రకటించడం ఇందుకుకారణం. టాటా మోటార్స్ షేర్లపైనా ప్రతికూల ప్రభావం పడింది. సెన్సెక్స్ 30లోమహీంద్రాతో పాటు టాటా స్టీల్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్, ఎస్‌బిఐ వంటి షేర్లు నష్టపోయాయి. ఏసియన్ పెయింట్స్,పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, అదానీ పోర్ట్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 84.83డాలర్లు, బంగారం ఔన్సు ధర 2379 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.



# ఎస్‌యువిలపై టాటా, మహీంద్రా డిస్కౌంట్!

**న్యూఢిల్లీ, జులై 10:** దేశీయ ఆటో మొబైల్ కంపెనీలు తమ ఎస్‌యువిల ధరలను తగ్గిస్తున్నాయి. ప్రముఖ కంపెనీలైన టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా ఇప్పటికే వివిధ మోడళ్లపై డిస్కౌంట్ ప్రకటించాయి. డిమాండ్‌ను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్రా తన ఎక్స్‌యువి 700ను తీసుకొచ్చి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఏ7 శ్రేణి వాహన ధరలను రూ.2 లక్షల వరకు తగ్గించింది. ఈ మోడల్ ధరలు ఇకపై రూ.19.49 లక్షల నుంచి ప్రారంభం కానున్నాయి. నాలుగు నెలల పాటు తగ్గించిన ధరలు అందుబాటులో ఉంటాయని మహీంద్రా వెల్లడించింది. మార్కెట్లో ఈ మోడల్ ఇప్పటికే విక్రయాల పరంగా 2 లక్షల మైలురాయిని అందుకుంది. మరో ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటా మోటార్స్ కూడా తన ఫ్లాగ్‌షిప్ ఎంపిక చేసిన మోడళ్లపై రూ.70వేల వరకు తగ్గింపును అందిస్తోంది. దీంతో పాటు రూ.1.4 లక్షల విలువైన ప్రయోజనాలనూ అందిస్తోంది.



# షెల్‌తో జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్స్ జత

**ముంబై, జులై 10:** దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరుగుతుంది. ఈ నేపథ్యంలో దానికి అనుగుణంగా చార్జింగ్ సదుపాయాలను అందించడంపై కంపెనీలు ప్రముఖంగా దృష్టిసారించాయి. ఇప్పుడు ఇదే బాటలో జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్స్ ఇండియా విభాగం దేశవ్యాప్తంగా ఈవీల కోసం పబ్లిక్ చార్జింగ్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి షెల్ ఇండియాతో జత కట్టింది. ఈ విషయాన్ని అధికారులు బుధవారం తెలిపారు. రెండు సంస్థల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం, జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్స్ ఇండియా కస్టమర్లు తమ వాహానాలను ఛార్జింగ్ చేసుకోవడానికి ఇకపై షెల్ కంపెనీకి చెందిన ఛార్జింగ్ స్టేషన్ నెట్‌వర్క్‌లను ఉపయోగించుకోవచ్చు. షెల్ ఇండియా భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో 50కెడబ్ల్యూ, 60కెడబ్ల్యూ సిడి ఫాస్ట్ ఛార్జర్లను అందిస్తుంది. ఒప్పందం ప్రకారం, ఈ సదుపాయాలను జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ వినియోగదారులు వాడుకోవచ్చు. జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా ఒక ప్రకటనలో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఈవీ స్వీకరణను వేగవంతం చేయడంలో ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుంది. మౌలిక సదుపాయాల విస్తరణ ఈవీ




ఫాస్ట్ ఛార్జింగ్‌ను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తెస్తుంది. ఈవీ కస్టమర్లు అవాంతరాలు లేని సుదూర ప్రయాణాలను ప్లాన్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. షెల్ ఇండియా మార్కెట్స్ డైరెక్టర్ సంజయ్ వర్కీ మాట్లాడుతూ, దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను విస్తృతం చేయడమే ఈ భాగస్వామ్య లక్ష్యం అని తెలిపారు.

# అసౌకర్యంగా ఉండేందుకు లగ్జరీ కార్లు కొనరు: సుప్రీం

**న్యూఢిల్లీ, జులై 10:** వినియోగదారులు తమ అసౌకర్యం కోసం విలాసవంతమైన కార్లను కొనుగోలు చేయరని సుప్రీంకోర్టు పేర్కొంది. ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్ బెంజ్ ఉత్పత్తుల్లో తలెత్తిన సమస్యల పరిష్కారంపై దాఖలైన పిటిషన్‌ను కోర్టు సమర్థించింది. జస్టిస్ బేలా ఎమ్ త్రివేది, జస్టిస్ పంకజ్ మిథాల్‌లతో కూడిన ధర్మాసనం రెండు వేర్వేరు కేసుల అప్పీళ్లను పరిష్కరించింది. సంస్థ డైరెక్టర్ల కోసం కొనుగోలు చేసిన బెంజ్ కార్ల విషయంలో సమస్యలను ఎదుర్కొన్న రెండు కంపెనీలు వేర్వేరుగా జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌ను (ఎన్‌సిడిఆర్‌సి)ను ఆశ్రయించాయి. మొదటి కేసులో కంట్రోల్స్ అండ్ స్విచ్ గేర్ కంపెనీ లిమిటెడ్ దాని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల కోసం రెండు మెర్సిడెస్ కార్లను కొనుగోలు చేసింది. బెంజ్ అనేకసార్లు మరమ్మతులు చేసినప్పటికీ కార్లలోని హీటింగ్ సమస్యను తగ్గించలేకపోయింది. దాంతో కంపెనీ ఎన్‌సిడిఆర్‌సిని సంప్రదించింది. వినియోగదారులకు అనుకూలంగా తీర్పు రావడంతో దాన్ని సవాలు చేస్తూ బెంజ్ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కారును వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించినట్లు కోర్టులో వాదించింది. కానీ అందుకు సరైన ఆధారాలు సమర్పించలేకపోయింది. దాంతో పూర్తి వివరాలు పరిశీలించిన కోర్టు ఎన్‌సిడిఆర్‌సి తీర్పును సమర్థించింది. కస్టమర్ మెర్సిడెస్ కారుకు బదులుగా వేరే కొత్త కారు ఇవ్వాలని లేదా బెంజ్ కారు కొనుగోలుకు అయిన రూ.1.15 కోట్లలో సగం తిరిగి చెల్లించాలని ఆదేశించింది. రెండో కేసులో సిజి పవర్ అండ్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ లిమిటెడ్ సంస్థ తన మేనేజింగ్ డైరెక్టర్ కోసం మెర్సిడెస్ ఈ-క్లాస్ కారును 2006లో కొనుగోలు చేసింది. ప్రమాదవశాత్తు ఈ కారు వేరే వాహనంతో ఢీకొట్టింది. అయితే సరైన రీతిలో ఎయిర్‌బ్యాగ్‌లు అమర్చకపోవడం వల్ల డైరెక్టర్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయంపై బెంజ్ కంపెనీను సంప్రదిస్తే డ్రైవర్ స్థానంలో ఉన్న వారికి సీట్ బెల్ట్ ఉండడంతో ప్రమాద తీవ్రత అంతగా ఉండదని చెప్పింది. ఈ ప్రమాదంలో ఎయిర్‌బ్యాగ్‌ని అమర్చడం అవసరం లేదని బెంజ్ వాదించింది. ఎయిర్‌బ్యాగ్‌లను అమర్చకపోవడం వల్ల సర్వీస్‌లో లోపం ఉన్నందుకు ఎన్‌సిడిఆర్‌సి రూ.10 లక్షలు పరిహారం ఇవ్వాలని బెంజ్‌ను ఆదేశించింది. దీన్ని సవాలు చేస్తూ మెర్సిడెస్ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. ఈ కేసులోనూ వినియోగదారుకు అనుకూలంగా ఎన్‌సిడిఆర్‌సి ఇచ్చిన తీర్పును కోర్టు సమర్థించింది. ఈ కేసులు విచారించిన ధర్మాసనం తీర్పు వెలువరిస్తూ 'ఏదైనా ఉత్పత్తులు కొనేప్పుడు వినియోగదారులు కంపెనీలు ప్రచురించిన బ్రోచర్లు చూసి ఆకర్షితులవుతారు. సంస్థలు వాటిపై ఉన్న ప్రతి సౌకర్యాలను వినియోగదారులకు అందించాల్సిందే. దానిపై నమ్మకంతోనే కంపెనీ వస్తువులను కొనుగోలు చేస్తారు అని స్పష్టం చేసింది.



# బన్సల్ వైర్ లిస్టింగ్ భేష్

**ముంబై, జులై 10:** దేశీయ స్టాక్ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చిన బన్సల్ వైర్ కంపెనీ ఐపిఒ 39.06శాతం ప్రీమియంతో ఒక్కో షేరు మార్కెట్లో రూ.356 రేటుకు ఎన్‌ఎస్‌ఇలో లిస్టింగ్ అయ్యాయి. దీంతో స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లలో సందడి నెలకొంది. ఇదే క్రమంలో కంపెనీ షేర్లు బిఎస్‌ఇలో ఒక్కోటి రూ.352.05 రేటుకు జాబితా అయ్యాయి. వాస్తవానికి ఐపిఒ ఇష్యూ సమయంలో కంపెనీ ఒక్కో షేరును రూ.256 గరిష్ట ధరకు విక్రయించిన విషయం విదితమే. అంటే లిస్టింగ్ సమయంలో ఒక్కో షేరుపై ఇన్వెస్టర్లు ఏకంగా రూ.100 చొప్పున లాభాన్ని ఆర్జించారు. అయితే మార్కెట్లు ప్రతికూలంగా ఉండడంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. ఎందుకంటే ప్రీమియం లిస్టింగ్ తర్వాత కొద్ది సేపటికే ధర పడిపోయింది. దీంతో ఎన్‌ఎస్‌ఇలో షేర్లు 4 శాతానికిపైగా క్షీణతకు గురై రూ.340.20కి చేరుకున్నాయి. అలాగే బిఎస్‌ఇలో బన్సల్ వైర్ షేర్లు 3.41శాతం క్షీణతతో రూ.340.05 వద్ద ట్రేడయ్యాయి. వాస్తవానికి రిటైల్ ఇన్వెస్టర్ల కోసం జులై 3 నుంచి జులై 5 వరకు తెరిచి ఉంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ ఏకంగా రూ.745 కోట్లను విజయవంతంగా సమీకరించింది. బన్సల్ వైర్ ఐపిఒ మొత్తం 62.76 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 14.37 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 54.21 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల విభాగం 153.86 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఈ క్రమంలో లాట్ పరిమాణాన్ని కంపెనీ 58 షేర్లుగా నిర్ణయించింది. దీంతో రిటైల్ ఇన్వెస్టర్లు పెట్టుబడి పెట్టడానికి కనీసం రూ.14,848 వెచ్చించాల్సి వచ్చింది. బన్సల్ వైర్




ఇండస్ట్రీస్ 1985లో స్థాపించబడింది. కంపెనీ స్టెయిన్‌లెస్ స్టీల్ వైర్ తయారీ వ్యాపారంలో ఉంది. కంపెనీ ప్రస్తుతం హై కార్బన్ స్టీల్ వైర్‌లో, లో కార్బన్ స్టీల్ వైర్, స్టెయిన్‌లెస్ స్టీల్ వైర్ అనే మూడు ప్రధాన విభాగాల్లో పనిచేస్తోంది. కంపెనీ ప్రస్తుతం మొత్తంగా 3వేల కంటే ఎక్కువ వివిధ రకాల స్టీల్ వైర్ ఉత్పత్తులను తయారు చేస్తోంది.

# జియోకు బిఎస్‌ఎన్‌ఎల్ గట్టి పోటీ!

**ముంబై, జులై 10:** ఇటీవల భారతీయ టెలికంరంగంలో దిగ్గజంగా కొనసాగుతున్న రిలయన్స్‌జియో తన టారిఫ్ రేట్ల పెంపును ప్రకటించింది. దీని తర్వాత ఇతర సంస్థలైన ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు ఇదే దారిలో పెంపులు ప్రకటించిన విషయం విదితమే. దీంతో సెల్‌ఫోన్ వినియోగదారులపై భారం అధికమైంది. ఈ పెంపులకు నిరసనగా అనేక మంది వినియోగదారులు తమ ఆగ్రహాన్ని సోషల్ మీడియా వేదికగా బయట పెట్టారు. రేట్లను అకస్మాత్తుగా పెంచడంపై జియో యూజర్లు అసహనం వ్యక్తం చేశారు. దీంతో వారు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేసేందుకు జియోబైకాట్ అంటూ 40వేల మంది ట్విట్టర్లో పోస్టులు చేశారు. దీంతో బాయ్‌కాట్ జియో అనేక ట్యాగ్ ట్రెండ్ అయింది. ఈ క్రమంలో దేశంలోని మూడు అతిపెద్ద ప్రైవేట్ టెలికం కంపెనీలు తమ టారిఫ్ రేట్లను పెంచడంతో చాలా మంది ప్రభుత్వ యాజమాన్యంలోని బిఎస్‌ఎన్‌ఎల్‌కు పోర్ట్ అవ్వాలని చూస్తున్నారు. వాస్తవానికి బిఎస్‌ఎన్‌ఎల్ మార్కెట్లోని ఇతర టెలికం కంపెనీల కంటే తక్కువధరలకే మెరుగైన రీఛార్జ్ ప్లాన్లను అందిస్తుందని వినియోగదారులు చెబుతున్నారు. ఈరేట్ల పెంపు క్రమంలో రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ సంస్థలు ప్రస్తుతం తక్కువ ధర ప్లాన్లపై అందిస్తున్న అన్‌లిమిటెడ్ 5జి సదుపాయాన్ని వినియోగదారులకు దూరం చేశాయి. వినియోగదారులకు కొంత ఉపశమనం అందించేందుకు జియో కొత్త 5జి బూస్టర్ ప్లాన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. మరోపక్క ఇదేక్రమంలో నెటిజన్లు 'బిఎస్‌ఎన్‌ఎల్‌కి ఘర్ వాపస్' అనే హ్యాట్ ట్యాగ్ ట్రెండ్‌చేశారు. దీనిని ఉపయోగించి దాదాపు 45వేలపోస్టులు సామాజిక మాధ్యమంలో ట్రెండ్‌అయ్యాయి. చాలామంది మధ్యతర గతి భారతీయులు టెలికం కంపెనీలు పెంచిన టారిఫ్ భారాన్ని మోయలేమంటూ తిరిగి బిఎస్‌ఎన్‌ఎల్‌కి మారాలని సోషల్ మీడియాలో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.